# జ్ఞానకిరణాలు

## Jnana Kiranalu

శ్రీశ్రీశ్రీ మాతాజీ జ్ఞానేశ్వరీజన్మామృతోత్సవసంచిక

(6-10-2005 నుండి 13-10-2005 వరకు)




శ్రీశాంతిఆశ్రమము

తోటపల్లికొండలు, వయా శంఖవరము.

తూర్పుగోదావరి జిల్లా - 533 446.

ఫోన్ : 08868 - 244266.

# సంపాదకవర్గము

"ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న, కాళిదాసయజ్వ"
బ్రహ్మశ్రీ జి.వి.యస్. సుబ్రహ్మణ్యశర్మ, ఎం.ఏ., విశాఖపట్టణము.

స్వామిని వినమ్రానందసరస్వతి,
ఉత్తరాధికారిణి, శ్రీశాంతిఆశ్రమము

శ్రీ జె.ఎ. శాస్త్రి,
హైదరాబాదు

శిష్టా శాంతా సుబ్బారావు,
హైదరాబాదు

సోదరి కార్బెన్ ఎలోయిస్ (దివ్యప్రకాశ్),
కెనడా

శ్రీ ఆర్.నరసింహరాజు,
ట్రస్టుబోర్డు మెంబర్, శ్రీశాంతిఆశ్రమము

శ్రీ ఎస్.గణపతిరావు,
జనరల్ సెక్రటరీ, శ్రీశాంతిఆశ్రమము

శ్రీమతి పి.లక్ష్మి,
శ్రీశాంతిఆశ్రమము

జ్ఞానమే మూర్తీభవించిన శ్రీ జ్ఞానేశ్వరీమాతకు అమృతోత్సవము - శ్రీమతా సుజ్ఞానానంద గిరివారు 62
పూజ్యశ్రీ మాతాజీ సేవాతత్పరత - యక్కల నిర్మలజ్యోతి 64
అమ్మదీవెన గీతం - శ్రీ యాసరపు సత్యన్నారాయణ 65
మాతాజీతో నా పరిచయం - యం.వి.ఎస్.ఎన్. మూర్తి 66
జీవితమే - ఒక అన్వేషణ - ఒక సత్యాన్వేషి, ఆశ్రమశ్రేయోభిలాషి 67
శాంత్యాశ్రమంతో నా అనుబంధం - పి. వెంకటేశ్వర్లు 70
దీ. 13.10.2005న శ్రీ జ్ఞానేశ్వరీమాతాజీ జన్మదిన సందర్భముగా
సమర్పించిన పంచరత్నములు - టి.చినభూలోకం 71
పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీవారి 75వ జన్మదినము - గవరసాన సత్యనారాయణ, గవరసాన సుభద్ర 72
మహిళా అభ్యుదయశక్తి శ్రీ మాతృదేవి జ్ఞానేశ్వరిగారు - మాతా రమణానందగిరి 72
మనసులోని మాట - పి. మాలతీదేవి 73
ఓం సచ్చిదానంద పరబ్రహ్మణే నమః - మాతా చిదానందగిరి 74
శాంతిదాయిని శ్రీశాంత్యాశ్రమం - కె. బంగార్రాజు, కె. సత్యవతి 75
మాతాజీయొక్క మంగళహారతి - శాంతిఆశ్రమభక్తులు 75
అభినందనము - కంచి సంధ్య 76
నా కోరిక - మెర్ల అచ్చాన్నమ్మ 77
గురుసేవాభాగ్యం - జె.విమల్ 77
పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీమాతాజీతో పరిచయం - ఒక దివ్యానుభవం - శివప్రియ 79
'నే నెరిగిన అమ్మ' గారు - దొమ్మలపూడి సత్యనారాయణ 81
ప్రేమస్వరూపిణి 'మాతాజీ' - గొర్రెపాటి మహాలక్ష్మమ్మ 83

## (బి) విషయప్రధాన వ్యాసములు

ధ్యానము - నిదిధ్యాసనము - స్వామిని వేదాత్మానంద సరస్వతి 84
మౌనము - ధ్యానము - స్వామి హరగోపాలానంద 89
ధ్యానము - శ్రీ విశ్వంభరానంద స్వామి 90
ధ్యానం - సి.లలిత 94
ధ్యానం - యం. మల్లికాంబ 96
మౌనం శరణం గచ్ఛామి - వింజమూరి రాధాకృష్ణ 98
మౌనం - రంగారావు 100
భక్తి-స్వరూపము - ఎ.వి.ఆర్.జె. సత్యనారాయణ 101
మౌనము - మాటూరి జగన్మోహనరావు 104
మౌనము - హుస్సేన్‌షా 105
మౌనం - శ్రీపురాణపండ "శ్రీచిత్ర" సాహిత్యభారతి 107
పవిత్రసాధనము - శ్రీ స్వామి శంకరానందగిరి 108
"విశ్వశాంతికి వ్యక్తి శాంతియే అవసరం" - బ్రహ్మచారి భాసచైతన్య 111
సేవ - బ్రహ్మచారి వంశీచైతన్య 113

# ఎందరో మహానుభావులు - అందరికి వందనములు

జీవు లందరు దుఃఖితులే - ఆ దుఃఖమును తొలగించుకొనవలెనని ఎంతగనో వారు ఆరాటపడు చుందురు. ఆ దుఃఖమును తొలగించి, శాంతిని పొందుటకు సాధనమును ఉపదేశించువారే మహాత్ములు. శాంతిని పొందుటకై వారందరికి వందనశతములను సమర్పించుచున్నాము.

ఇది శాంతిఆశ్రమము. పూజ్యశ్రీ ఓంకారస్వామి విశాలహృదయులై, విశ్వశాంతి నందించుటకు మౌనమును, ధ్యానమును, సత్సంగమును సాధనములుగ ఉపదేశించినారు. ఆ మహాత్మునకు కృతజ్ఞతా పూర్వకమైన వందనములు.

ప్రస్తుత ఆశ్రమాధిపురాలుగా ఉన్న పూజ్యశ్రీ మాతాజీ జ్ఞానేశ్వరిగారికి ఈ 2005వ సంవత్సరం అక్టోబరు నెలలో జన్మదినపు అమృతోత్సవము జరుగుచున్నది. విద్యాసేవ, వైద్యసేవ, ఆధ్యాత్మికసేవలను అందించుచున్న మహాత్మురాలైన మాతాజీ జ్ఞానేశ్వరిగారికి శుభాకాంక్షలతో కూడిన వందనసహస్రములను సమర్పించుచున్నాము.

అమృతోత్సవ నిర్వహణములో భాగముగా ఆశీస్సులను, ఉపన్యాసములను ఈయవలసినదిగా ఎందరో సాధు, సంత్, స్వామీజీలు మొదలగువారిని ఆహ్వానించితిమి. అందుల కంగీకరించి, విచ్చేసిన ఆ మహానుభావు లందరికి కృతజ్ఞతాపూర్వక వందనములు.

అభినందనసంచికలో ప్రచురణార్థమై వ్యాసములను, గేయములను, పంచరత్నములను, సందేశములను అందించిన ఎందరో మహానుభావులు ఉన్నారు. వారందరికి మా వందనములు.

కార్యక్రమ నిర్వహణమునకు ముఖ్యమైనది ఆర్థికవిషయము. ఈ విషయములో ఉదారముగా విరాళములనిచ్చి మమ్ము ప్రోత్సహించిన వారెందరో మహానుభావులున్నారు. ఈసంచికకు కావలసిన పేపరును సమర్పించినవారు శ్రీ ప్రవీన్ కపూర్ గారు. ముద్రణకు కావలసిన ఆర్థిక సహాయమును అందించిన వారు శ్రీ ఆర్. నరసింహరాజు గారు. వారందరికి మా హార్దిక వందనములు.

కార్యక్రమ నిర్వహణములలోను, అన్నదానసేవలోను, శారీరకశ్రమవిషయములోను, క్రమశిక్షణ విషయములోను, ఏర్పాట్లలోను తోడ్పడిన వారెందరో మహానుభావులు ఉన్నారు. వారందరికి మా ప్రేమ పూర్వక వందనములు.

అజ్ఞాతముగను, జ్ఞాతముగను మాకు సర్వవిధముల సాయ మందించిన పైన పేర్కొనబడని వారెందరో మహానుభావు లున్నారు. వారందరికి కూడా మా మనఃపూర్వక కృతజ్ఞతాభివందనముల నర్పించుచున్నాము.



# A Facsimile of
# H.H. Swami Chidanandaji Maharaj

ॐ

24.1.2000.

Pujya Mataji Jnaneshwari Devi.

Hari ॐ

Blessed Divinity! ॐ ॐ ॐ.

Jai Jai Ramakrishna Hari!

OM Sri Ram Jai Ram Jai Jai Ram!

OM Shanti!

Jai Omkar Maharaj. Chidananda

ॐ

2.11.P.M.

# ఆధ్యాత్మికామృతమును అందరికీ అందించుచున్న అమ్మ

- స్వామి హంసానంద,
దివ్యజీవనసంఘము, శివానందనగర్.

*(తేది : 21-7-2005 శ్రీగురుపూర్ణిమ)*

పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారిని ప్రప్రథమంగా నేను 1960లో పరమపూజ్యశ్రీ ఓంకారస్వామి వారి బృందంతో కలిసి వచ్చినప్పుడు శ్రీ వ్యాసాశ్రమమునందు దర్శించియుంటిని. రెండవ పర్యాయము టెహ్రీలో శ్రీరామతీర్థ కీర్తి స్తంభమును ప్రతిష్ఠించుటకై శ్రీ శివానందాశ్రమమునకు పరమపూజ్యశ్రీ ఓంకారస్వామి వారితో కలిసి వచ్చిన సందర్భమునందు దర్శించియుంటిని. మూడవ పర్యాయము శ్రీ శాంతిఆశ్రమములో జరుపనున్న తమ జన్మదిన వేడుకలనుండి తప్పించుకొని, శ్రీ శివానందాశ్రమమునకు వచ్చి, తర్వాత "కౌడియాలా" అను ప్రదేశమునకు వెళ్ళి తపస్సు చేసిన సందర్భమునందు దర్శించియుంటిని. తదనంతరము కూడా అనేక పర్యాయములు వారు శ్రీ శివానందాశ్రమమునకు వచ్చి, పరమపూజ్యశ్రీ చిదానందస్వాములవారిని దర్శించి, ఆనందోత్సాహానుభూతులనొందుచుండిరి. కానీ అన్ని వేళలలోను అమ్మవారిని దర్శించిన వారందఱి హృదయములయందును వారు ఆధ్యాత్మికామృతమును నింపుచుందురు. పూజ్యశ్రీ ఓంకారగురుదేవులు 10వ జూన్ 1981లో మహాసమాధి నొందినప్పటినుండియు అమ్మగారు పరమపూజ్యశ్రీ చిదానందస్వాముల వారిని తమ గురుతుల్యులుగా భావించుచుందురు.

అమ్మగారు మిక్కిలి సరళస్వభావులు, సౌమ్యమూర్తులు, సాధుశీలురు. వారిని దర్శించినవా రెవ్వరైనను తమ హృదయక్షేత్రములలో శాంతి స్పందనముల అనుభూతి నొందుచుందురు. అమ్మగా రెల్లప్పుడు భక్తిభావప్రపూర్ణులై, బ్రహ్మజ్ఞాన ప్రదీప్తురాలై భాసించుచుందురు. ఒక నూతనవ్యక్తికి అమ్మగా రొక సాధారణ మహిళవలె గోచరింపవచ్చును. కాని అమ్మగారి సాన్నిధ్యమునందు కొంతకాలము గడిపినవారి హృదయములలో బ్రహ్మగ్రంథి, విష్ణుగ్రంథి, రుద్రగ్రంథులు క్రమక్రమముగా విడివడుచుండును. ఈ కారణముచే వారి జీవితసమస్యలు కూడా తీరిపోవుచుండును. అమ్మగారు తమ గురువుగారైన పూజ్యశ్రీ ఓంకారస్వాములవారి జీవితపంథాను అక్షరశః పాటించుచుందురు. అందువల్ల ఎల్లప్పుడు అచంచల చిత్తలై, అప్రమత్తలై, అఖండ దివ్యదృష్టి సముపేతలై వెలుగొందుచుందురు. లోకశాంతిప్రార్థనను ఎల్లప్పుడు తాము చేయుచు ఇతరులచే చేయించుచుందురు.

పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీవారు తమ గురుదేవులైన పరమపూజ్య శ్రీ ఓంకార స్వాములవారి ద్వారా తమ బాల్యకాలమునందు ఆంగ్లభాషను నేర్చుకొన్న విధానము అత్యద్భుతము, అనన్యసాధ్యము, అసామాన్యమైయున్నది. సామాన్యంగా ఆంగ్లభాషను నేర్చుకొనువారు A B C D లతో ప్రారంభింతురు. కాని అమ్మగారి విషయములో అట్లు జరుగలేదు. వారు Peace, Love, Tolerance, Simplicity వంటి ఆధ్యాత్మిక పాఠముల ద్వారా ఆంగ్లభాషను నేర్చుకొనిరి. నిజమునకు ఆధ్యాత్మిక సాధకు లందరి కిది అనుకరణీయము. ఇచ్చట భాషకు ప్రాధాన్యత ఇవ్వబడలేదు. కాని బ్రహ్మభావనకు మాత్రమే ప్రాధాన్యము ఇవ్వబడింది. ఒక పసిబిడ్డ "లీల్లు-లీల్లు" అంటుంటే త్రాగుటకు నీరు కావలెనను విషయమును గ్రహించి, తల్లి బిడ్డకు నీటి నొసంగును. అదే విధముగా ఆధ్యాత్మికదాహమును కలిగియున్న అమ్మగారికి పూజ్యశ్రీ ఓంకార స్వాములవారు ఆధ్యాత్మికజ్ఞానామృతమును పానము చేయించి, పవిత్రీకరించి, జ్ఞానేశ్వరిగా రూపొందించిరి.

# జ్ఞానస్వరూపిణి

- స్వామిని వినమ్రానంద సరస్వతి, శాంతిఆశ్రమం తోటపల్లి

యా దేవీ సర్వభూతేషు జ్ఞానరూపేణ సంస్థితా నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః

పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీవారు 10 సంవత్సరాల వయసునుండి స్వామి ఓంకారుల వారికి సేవచేసి, వారి అడుగు జాడల్లో నడుస్తూ, వారి జీవితం ద్వారా ఉత్తేజాన్ని పొంది, మహాజ్ఞానిగా మన ముందు ఆదర్శప్రాయులై వెలుగుచున్నారు. ఓంకార స్వాములవారు 'మాతాజీవారిని' 'జడ భరతుడు - మాజ్ఞానేశ్వరి' అని వ్రాశారు. అంటే అందులో చాలా విశేష అర్థము ఉన్నది. సాక్షాత్ గురువు శిష్యురాలిని ఆ విధంగా పేర్కొన్నారు అంటే గురుసేవాభక్తికి మాతాజీవారు తార్కాణము. జ్ఞానిని జ్ఞానియే గుర్తించగలరు. వేరొకరికి సాధ్యము కాదు. మాతాజీ వారిని చూసినట్లయితే ఏమి తెలియనట్లు కనిపిస్తారు. కాని జడభరతునివలె ఆమె మహాజ్ఞాని.

మాతాజీవారు ఎల్లప్పుడు జ్ఞానేశ్వరీభగవద్గీతను అధ్యయనముచేస్తూ ఉంటారు. గురుసేవ, ఆత్మనిగ్రహము, క్షమ, నిరాడంబరత, సహనము శాంతి మొదలగునవి జ్ఞాని లక్షణములని జ్ఞానేశ్వరీ భగవద్గీతలో చెప్పబడినది. ఆ గుణము లన్నియు మాతాజీవారిలో ఉండబట్టి పూజ్య ఓంకారస్వామివారు 'అమ్మాజీవారికి - జ్ఞానేశ్వరి' అను సార్థకనామధేయమునొసంగిరి. అంతటి జ్ఞానము ఎలా ప్రాప్తించింది అంటే ప్రేమ ఉంటేనే జ్ఞానము లభిస్తుంది. మాతృప్రేమను గురించి వ్రాయాలన్నా, చెప్పాలన్నా, మాటలకు, భావనలకు అందరానిది. అమ్మప్రేమను వర్ణించాలి అంటే అనంతమైన సముద్రపు అగాధమును కొలుచుటకు సాహసించినట్లే, అమ్మ ప్రేమను అనుభవించాలి అంటే పంచదార బొమ్మయై, ప్రేమ ప్రవాహములో కరిగి పోవలసినదే! కాని మనస్సు ఊరుకోదుకదా! ప్రతివారు అమ్మను గురించి ఏమనుకుంటారు అంటే 'అమ్మకు అందరికన్న నే నంటేనే ఎంతో ప్రేమ' అని. అది మన అమాయకత్వం. కాని అమ్మకు అందరూ సమానముగా ప్రియులే. అందరూ ఎందుకు ప్రియమంటే అమ్మ దివ్యమైన అనంతమైన ప్రేమమూర్తి - 'వాసుదేవ స్సర్వమితి స మహాత్మా సుదుర్లభః' అని గీతాచార్యు లన్నట్లు అమ్మ అందరిలోను, ప్రతిజీవరాశి యందును పరమాత్మకలదు అనే ఆత్మదృష్టి కలిగి ఉండుటచే అందరికి దివ్యమైన ప్రేమను అందిస్తారు. ప్రేమ యనునది హృదయాంతరాళము లోపలనుండి ప్రవహించిన అమోఘమైన దివ్యశక్తి. ప్రతీజీవి ఆనందము పొందుటకు దోహద పరుస్తుంది. ప్రేమ మూడు విధాలుగా ఉంటుందని మహాత్ములు చెప్తారు.

ప్రేమ ప్రశ్నింపదు. ప్రేమ భిక్ష మెత్తునది కాదు, భిక్షగాని ప్రేమ ప్రేమయే కాదు. ప్రేమ ఏమియు అడుగక సర్వమును అర్పించును.

ప్రేమ భయ మెరుగదు, "నన్ను తునకలుగా ఖండించుడు కాని నేను మిమ్ములను ప్రేమించెదను." అంటుంది అమ్మ.

# ఏమి యోగం!

- శ్రీశ్రీశ్రీ మాతాశివచైతన్యానంద.
శ్రీ చైతన్య తపోవన్, తాడేపల్లి.

ప్రియదివ్యాత్మ స్వరూపులారా! పూజ్య మాతాజీ జ్ఞానేశ్వరి వారి 75వ జన్మదిన - అమృతోత్సవంలో వినమ్రతతో ప్రణామములు.

నిరంతర నిరాడంబరత, శ్వేతవస్త్రధారణతో సౌశీల్యత; సాకారమైన సాత్వికత, నిరాశలేని నిర్లిప్తత; కుడికంట కాఠిన్యత, ఎడమకంట కారుణ్యత; ఏవైనా ఎన్నైనా ఎన్నున్నా తననేమీ కాదనే జ్ఞానంగల అమ్మ శ్రీజ్ఞానేశ్వరీమాత. అంతపెద్ద ఆశ్రమమున్నా ఓంకారుని ఆశయాలే గాని, వాసనాభరిత ఆశలేమీ లేని అమ్మ అన్ని బ్రాంచిలున్నా భ్రాంతులేవీ లేని అమ్మ అందుకే -

*నహి జ్ఞానేశ్వరీ సదృశీ మాతా।*
*ఓంకారేణ ప్రతిష్ఠితా భవతి ॥*

పూజ్యశ్రీ ఓంకారస్వామివారిచే మలచబడి నిలుపబడిన ఈ జ్ఞానేశ్వరి వంటి మాత మరొకరు ఉండరు అని మా అభిప్రాయము. అందుకే ఆ అమ్మకు అమృతోత్సవయోగం. మరిక మన యోగం? చూద్దామా? ...

'యోగః కర్మసు కౌశలమ్' - కర్మలయందు కుశలత్వం నేర్పరితనమే యోగమని శ్రీకృష్ణ పరమాత్మ చెప్పారు.

'యోగః చిత్తవృత్తి నిరోధః' - చిత్తవృత్తులను నిలిపి ఉంచటమే యోగమని శ్రీపతంజలి మహర్షి అంటారు.

'సమత్వం యోగ ఉచ్యతే' - అన్నింటినీ సమంగా స్వీకరించటమే యోగమని మరోచోట పార్థసారథి చెప్పారు. ఒకే స్థితిని మూడురకాలుగా చెప్పారే కాని వేరుకాదు. కాస్త సూక్ష్మంగా విచారిస్తే అర్థమవుతుంది.

కలయికే యోగం. దేనితో కలిసుంటే హాయిగా నిద్రలోలా ఉంటుందో అదే యోగం. అసలు దశ బాగుండేదే యోగం. "వాడి దశ మారిపోయిందండీ, యోగం పట్టిందండీ, అందుకే పట్టిందల్లా బంగార మౌతోంది" అనేది సమాజంలో వింటుంటాము. అయితే ఈ యోగపు దశ మారేది కాదు. ఎందుకంటే దశ దిశలనూ తనయందు కలిగి, ఆయా దశ-దిశలుగా భాసించే దైవతత్త్వంలో, నేను కలిసే ఉన్నాననే జ్ఞానమే నిజయోగము. అదే సహజయోగ మంటారు - శ్రీ శంకరాచార్య స్వామివారు.

అయ్యో! నా మనసు కేమీ అర్థమై చావలేదండీ అంటారా! ఆ మనః అనేదాన్ని తిరగవేసి "నమః"గా మార్చి "బుద్ధౌ శరణ మన్విచ్ఛ" "ఆత్మదేవుని శరణుకోరు" అంటారు శ్రీకృష్ణభగవానుడు. ఎలా అంటారా?

ఒక కళాశాలలో లెక్చరర్ space అంతరిక్షం గురించి వివరిస్తూ, "అన్నింటికీ అవకాశమిచ్చేదే అంతరిక్షం అని చెప్పి, మీరెవరైనా ఆ అంతరిక్షంతో Shake hand (కరచాలనం) చేయగలరా? అని విద్యార్థులను ప్రశ్నించారు. కొందరు తలలు అడ్డంగా ఊపారు చెయ్యలేమంటూ, కొందరు పైకి మేడమీదికి పరుగెత్తారు. ఒకే ఒక్కడు మిగిలాడు. 'సర్, మన మున్నదే అంతరిక్షంలో, అదెప్పుడూ మనలను స్పృశిస్తూనే యుంది. కాని

# జ్ఞానేశ్వరీమాతాజీ, త్రివిధతపస్సులు

- ప్రవచనప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న, కాళిదాసయజ్వ - జి.వి.యస్. సుబ్రహ్మణ్య శర్మ, యం.ఎ.

పూజ్య మాతాజీ జ్ఞానేశ్వరిగారి 75వ జన్మదినోత్సవ సందర్భంగా మాతాజీ జీవితం మనకి ఎట్టి ఉపదేశాన్ని అందించిందో అందరికీ తెలియజేయాలని నాకు అనిపించింది. అందుకే ఈ నా ప్రయత్నం.

సాధారణంగా, మహాత్ముల జయంతులను (పుట్టినరోజు), వర్ధంతులను (మరణించినరోజు) నిర్వహించేవారు. ఆయా మహాత్ములయొక్క గొప్పతనాన్ని ప్రశంశిస్తూ, వారు లోకానికి అందించిన అనుభవ పూర్వకములైన సందేశాలను గుర్తుచేసుకుంటూ ఉంటారు. మహాత్ముల సందేశాలు కేవలం మాటల మూటలుగా మాత్రమే ఉండవు. వారి వారి అనుభవాల పంటలై, తెలుసికొన్నవారికి సాధనమార్గాన్ని ఉపదేశించి, ఆనందాన్ని అందిస్తాయి. మన మాతాజీయొక్క ఉపదేశాలు కూడా అలాంటివే. ఆమె ఎప్పుడూ, తాము ఆచరించిన దానినే ఇతరలకు ఉపదేశంగా, సూచనగా అందజేసేవారు. ఆమె ఆచరించినదంతా శాస్త్ర సమ్మతమైన మార్గమే. మనకు ప్రామాణికమైన ముఖ్యశాస్త్రాలలో ఒకటి శ్రీమద్భగవద్గీత. అది, జీవుడు తన జీవితాన్ని సఫలం చేసుకోవాలంటే కాలవసిన లక్షణాలన్నింటినీ సందర్భానుసారంగా వివరించి చెబుతుంది. ఈ లక్షణాలు కలవారు ఎవరైనా ఉంటారా? అని అనుమానం వస్తే దానికి సమాధానమే మన మాతాజీ వంటి మహాత్ముల జీవితాలు లక్ష్యం అవుతాయి. లక్ష్యం అంటే ఉదాహరణలు అని అర్థం. అందుకే మన పెద్దలంతా "My Life is My Message", "నా జీవితమే నా సందేశం" అంటూ ఉంటారు. సందేశాన్ని అందించేవారు తాము ముందుగా ఆచరించి చూపాలి - అనే కర్మయోగరహస్యం ఈ వాక్యంలో ఇమిడి ఉంది. మాతాజీ తమ అనుభవపూర్వకమైన సందేశాన్ని ఎలా అందించారో ఇక గమనిద్దాం. ఇక్కడ, భగవద్గీత లక్షణగ్రంథం అయితే, మాతాజీ జీవితమే దానికి లక్ష్యం.

భగవద్గీతలోని 17వ అధ్యాయం పేరు శ్రద్ధాత్రయ విభాగయోగం. ఇందులో (1) సత్త్వము, (2) రజస్సు, (3) తమస్సు అను మూడు గుణములను బట్టి మూడు రకముల యజ్ఞములు దానములు, పూజలు, ఆహారములు అట్లే (1) కాయిక (శరీరమునకు సంబంధించినవి); (2) వాచిక (మాటకు సంబంధించినవి); (3) మానసిక (మనస్సుకు సంబంధించినవి) అను మూడు విధములైన తపస్సులు వివరించబడ్డాయి. ప్రస్తుతము కాయిక, వాచిక, మానసిక తపస్సుల లక్షణములను భగవద్గీత, ఎట్లు వివరించినదో గ్రహించి, ఆ లక్షణములు మాతాజీ జ్ఞానేశ్వరిగారియందు ఎట్లు గూడుకట్టుకొని ఉన్నవో తెలిసికొందాము.

*శ్లో॥ దేవ, ద్విజ, గురు, ప్రాజ్ఞపూజనం శౌచ మార్జవమ్ ।*
*బ్రహ్మచర్య మహింసా చ శారీరం తప ఉచ్యతే. ॥ (భ.గీ.17-14)*

ఈ శ్లోకము శరీరమునకు సంబంధించిన తపస్సుయొక్క లక్షణములను పేర్కొనుచున్నది. సాధారణంగా లోకములో తపస్సు అనగా ఎవ్వరులేని ఏకాంత ప్రదేశమున కూర్చొని, చేయు ఆధ్యాత్మిక సాధనము అను ఒక భావన ప్రబలి ఉన్నది. కాని ఉపనిషత్తులు సత్యము - తపస్సు, దానము - తపస్సు, యజ్ఞము - తపస్సు అని ఎన్నియో విధముల తపస్సులను గూర్చి వివరించినవి. అట్టి తపస్సులలో ఒకటి శరీరముతో

3) ప్రియమైన మాటనే మాట్లాడుట (ప్రియము అనగా అప్పటికప్పుడు తన పనిని గడుపుకొనుటకు ఎదుటవానికి ఇష్టమగు మాటను మాట్లాడుట అని అర్థము) 4) హితమైన మాటనే మాట్లాడుట (హితమనగ సర్వకాల సర్వావస్థలయందును సర్వులకు సర్వవిధములైన శ్రేయస్సులను సమకూర్చుమాట అని అర్థము). 5) తన వర్ణ, ఆశ్రమ వయోధర్మములకు తగిన, శాస్త్రము నిర్దేశించిన గ్రంథములను చదువుట ఈ అయిదు లక్షణములను ఆచరణలో పెట్టినవానిని వాఙ్మయ తపస్సాధకుడు అందురు. ఈ లక్షణములన్నియు మన పూజ్యమాతాజీ జ్ఞానేశ్వరిగారిలో పుష్కలముగ కనిపించుచున్నవి. ఆమె మాటను విన్న ఎవరును బాధపడరు. విసుగు చెందరు. అసహ్యించుకొనరు. చెప్పిన మాటలన్నియు సత్యములేకాని అబద్ధము చెప్పవలసిన అవసరము ఆమె కేమియు లేదు. ఇక కొన్ని సమయ సందర్భములలో ఆమె సమయానికి తగు మాటలాడుచు ప్రియముగా పలుకుదురు. తమ ఆధ్యాత్మిక ఉపదేశములకు అనుభవమును జోడించి, హితముగను పలుకుదురు. ఆమె చేయు "స్వాధ్యాయము వారి గురుదేవులు రచించిన మౌనపు ఘడియలు, ఆధ్యాత్మిక మెఱుపులు" మొదలగు వానిని పఠించుటే. ఈ విధముగ మన మాతాజీ భగవద్గీతలో చెప్పబడిన వాచిక తపస్సును నిరంతరము సాధించుచు దానినే మనకు బోధించుచున్నారు. కనుక ఆమె వాఙ్మయ తపస్వినియే! భగవద్గీత బోధించిన మూడవ తపస్సు మానసిక తపస్సు దాని వివరములు ఇవి.

శ్లో॥ *మనః ప్రసాదః సౌమ్యత్వం మౌన మాత్మ వినిగ్రహః ।*
*భావసంశుద్ధి రిత్యేతత్ తపో మానస ముచ్యతే ॥* (భ.గీ.17-16)

మనస్సుకు సంబంధించిన సల్లక్షణములను సాధించుటయే మానసిక తపస్సు అందురు. ఆ లక్షణములు ఇవి 1) మనస్సును నిర్మలముగ ఉంచుకొనుట. మనస్సులలో వివిధములైన దుష్టపు ఆలోచనలు వచ్చుట కెంతయో అవకాశ మున్నది. ఆ దుష్టగుణములను తొలగించుకొని, మనస్సు నిర్మలముగ ఉంచుకొను సాధనను చేయవలెను. ఇది ఎట్లు సాధ్య మగును? అను ప్రశ్నకు వ్యాఖ్యాకారులు ఒక చక్కని దృష్టాంతమును చూపినారు. కొన్ని గ్రామములలోను, కొన్ని కాలములలోను (వర్షాకాలం మొదలగునవి) త్రాగునీరు బురదతో కూడిఉండును. ఆ బురదనీటిని త్రాగుటకు ఇష్టపడని ప్రజలు బురదను విరిచి, మంచినీటిని తయారుచేసుకొను ఉపాయము ప్రజలకు బాగుగు తెలియును. చిల్లపగింజ లేక ఇందుపగింజ అను ఒకరకమైన గింజను తెచ్చి దానిని అరగదీసి ఆ గంధమును బురదనీటిలో కలిపినచో, కొద్దిసేపటికి యీ గంధముయొక్క ప్రభావమువలన నీటిలో కలిసిఉన్న బురద అంతయు విరిగిపోయి, ఆ పాత్ర అడుగునకు చేరును. స్వచ్ఛమైన నీరు ఆ పాత్రలో పైన కనబడును. ఇట్లే మనస్సు అను పాత్రలో ఉన్న దుష్టభావములు అను మురికినీటిని శుద్ధి చేయుటకు భక్తి, జ్ఞాన వైరాగ్యములు అను వాటిని సాధించినచో, మనస్సు నిర్మలమై ప్రసన్నమగును. ఇది మహాత్ములు సాధించు ఉత్తమగుణములలో 1) ఎప్పుడును ప్రసన్నముగా ఉండుట, 2) మనోవికారములు లేక ముఖము సౌమ్యత్వముగా ఉండుట. 3) మౌనమును పాటించుట, 4) ఇంద్రియములను జయించుట, 5) పరిశుద్ధములైన భావములను గూర్చియే ఆలోచించుట అను ఈ అయిదు లక్షణములను సాధించినవాడు మానసికమైన తపస్సును చేసినవాడగును అని భగవద్గీత ఘోషించుచున్నది. మన మాతాజీయందు ఈ మానసిక ప్రసన్నగుణము తప్ప మరియొక గుణము ప్రవేశించుటకు ఆమె అవకాశము నీయరు. కావున ఆమె, ఎప్పుడు మంచిని విశ్వశాంతిని

మాతాజీ తాను త్రివిధ తపస్సులను ఆచరించి, శాశ్వతశాంతిని పొంది, మనకు కూడా దానిని అందుకొను ఉపాయమును సూచించి "My Life is My Message" 'నా జీవితమే నా సందేశం' అని మనకు ప్రబోధించుచున్నారు. ఇంతటి మహోపకారమును గావించిన మాతాజీ భావితరముల వారికి కూడా ఇట్టి ప్రబోధములను అందించుటకు కావలసిన ఆయురారోగ్య శక్తి యుక్తులను ఆ దేవదేవుడును, శ్రీ ఓంకార గురుదేవులును ఆమెకు అందింతురు గాక! అని మనసారా ప్రార్థించుచున్నాను.

*ఆదిత్యాది నవగ్రహాః శుభకారాః స్వస్వోచ్చపీఠస్థితాః*
*సేంద్రాః శ్రీగిరిజా త్రయంబక, రమామానాథ, వాణ్యాత్మభూ-*
*ముఖ్యా దేవపురోగమా శ్చ, ఋషయ స్తే సప్త పత్నీయుతాః*
*పాంతు త్వాం శతజీవితేన సతతం జ్ఞానేశ్వరీ మమృతామ్॥*



శ్రీశ్రీశ్రీ ఈశ్వరానందభారతీస్వామివారితో మాతాజీ జ్ఞానేశ్వరి

# మానవసేవ యొక్క విశిష్టత

- శ్రీ బ్రహ్మానందతీర్థస్వామి, శ్రీసత్యానందాశ్రమము, ఇనమడుగు.

ఆత్మీయ స్వామిని వినమ్రానంద సరస్వతిజీ! ఓం నమో నారాయణాయ

అమ్మా! ప్రస్తుత శ్రీశాంతిఆశ్రమాధిష్ఠాత్రి పరమపూజనీయ శ్రీజ్ఞానేశ్వరి మాతాజీ 75వ జన్మజయంత్యుత్సవము (అమృతోత్సవం)ను పురస్కరించుకొని ప్రత్యేక సంచికను వెల్వరచుచుండుట, దానికి రెండు మాటలు వ్రాయమని కోరుట చాలా సంతోషకరమైన విషయం. నేను శ్రీఓంకార్‌జీవారిని తోటపల్లి కొండలోని శాంత్యాశ్రమములోను, విశాఖలోని శాంతిఆశ్రమములోను దర్శించి శ్రీవారి దివ్యానుగ్రహమును, ప్రశాంతిని, పొందినవాడను. అనాదినుండి సేవాతత్త్వము శాంతికి చక్కని రాచబాటయై యొప్పుచున్నది. శ్రీ గురజాడ అప్పారావుగారు దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుజులోయ్, స్వంత సుఖమును కొంత వీడి పరుల సుఖమునకు పాటుపడవోయ్, అని యెలుగెత్తి చాటినారు గదా! ఆ అమృతసందేశమే భారతీయ సంస్కృతికి మూలకందము. అదియే వ్యష్టి సమష్టి శాంతులకు పరమసాధనము. పరమపూజ్య స్వామి ఓంకార్‌జీ, ఆ శాంతిని సర్వులు, సకల జీవులు ఇచ్చటనే, యీ భూలోకమునందే, యీ మానవ శరీరంతోడనే, ప్రతి ఉచ్ఛ్వాస నిశ్వాసలలో అనుభవింపవలెనను పరమాశయముతోడనే తోటపల్లికొండలలో శాంతిఆశ్రమమును స్థాపించినారు. ఆ మహాపురుషుడు అధికకాలము మౌనములోనే గడిపినారు. ఇంకను విశాఖపట్టణం, కాకినాడ, పిఠాపురం, కోటగిరి, మున్నగు స్థలములలో శాఖలు నెలకొల్పిరి. కాదు కాదు ప్రతి మానవుని హృదయంలోను శాంతి వెల్లివిరియవలెనని పరితపించి, తమ దివ్య జీవనం ద్వారా ప్రేమపూరిత సందేశములతో దేశవిదేశములలో అనంతప్రచారము గావించినారు. ఎందరో లెక్కకు మించి శిష్యులను, అనుయాయులను తయారొనర్చిరి. అందులో మణిపూసవలె, ఆణిముత్యమువలె జ్ఞానేశ్వరీమాత మనకు శాంతిఆశ్రమాధిష్ఠాత్రియై గురుదేవుని దివ్యాశయపరిపూర్తికై తోడి భక్తులతో, అభిమానులతో అనంతకృషి సల్పుచున్నారు.

మానవసేవయే మాధవుని సంతృప్తిపరచు దివ్యసాధనము. ఇది సనాతనమైన ప్రక్రియ. మానవులకు అతి ముఖ్యమైన సేవ. ఆరోగ్యవెలుగును అందించుట. రెండవది విద్య గఱపుట. అనంతరం పరమాత్మని స్మరణ చింతన ధ్యానము ఇంద్రియ నిగ్రహము, తుదకు పరమశాంతిని సదా అనుభవించుట. సాధనలలో దాసోఽహం, దాసదాసోఽహం అనుభవముతో గురువులసేవ, అనగా గుర్వాజ్ఞాపాలనం, మాతా పితరుల ఆజ్ఞాపాలనం, వారలకు అవసరములైన శారీరక, మానసిక సేవలను విసుగుకొనక అదియే భగవత్సేవయని పరిపూర్ణముగ విశ్వసించి సేవించుటయే భగవదనుగ్రహప్రాప్తికై పరమసాధనము. వేదము మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవో భవ, అతిథిదేవోభవ యని నిర్దేశించినది. అనంతరముగ జనతా జనార్దన సేవలు

# శాంతిసాధన - ఒక విచిత్రయోగము

- శ్రీపాద శ్రీధరదాసబ్రహ్మచారి
శ్రీకృష్ణచైతన్యగురుకులాశ్రమము - శ్రీరాధానగర్, లాసన్స్‌బే కాలనీ, విశాఖపట్టణము

భవబద్ధుడైన, అజ్ఞానమగ్నుడైన, అహంకారపూరితుడైన మానవుడు, దుఃఖముతో పుట్టి, దుఃఖముతోనే పెరిగి, ఆ దుఃఖముతోనే మరణించుచుండును. సహజమైన ఆ దుఃఖమును పోగొట్టుకొని, సుఖశాంతుల నందుకొనవలెనని తాపత్రయపడుటకూడా, మానవులకు సహజమే. ఆ సుఖశాంతుల నందుకొనుటకు శాస్త్రములును, అనుభవజ్ఞులైన గురువులును ఎన్నియో ఉపదేశములను మన కందించియున్నారు. భాగ్యవంతుల కట్టి ఉపదేశములు సులభముగను, అప్రయత్నముగను లభించు చుండును, దురదృష్టవంతుల కవి అందని ప్రూని పండ్లే యగును. లోకములో సహజముగా, చాలా మంది "వానికి యోగము పట్టినది" అనుచుందురు. ఇచ్చట యోగ మనగా "అదృష్టము"అని అర్థము. ఆ యోగములు జీవుని పూర్వపుణ్య విశేషములవలన చిత్రవిచిత్రముగా తటస్థపడుచుండును. శాంతిసాధన విషయమునందు అప్రయత్నముగా అట్టి విచిత్రయోగము తోటపల్లిలోని ప్రధానకేంద్రమైన శ్రీశాంతిఆశ్రమమునందు సన్నిహితమైనది. ఇచ్చటి యోగశబ్దమునలకు "కలయిక" అను అర్థమును చెప్పుకొనవలెను.

శ్రీశాంత్యాశ్రమపు ప్రస్తుత పీఠాధిష్ఠాత్రియగు, పరమపూజ్య జ్ఞానేశ్వరీ మాతగారి అమృతోత్సవ జన్మదినపు సందర్భముగా ఒక ప్రత్యేక అభినందన సంచికను వెలువరింప భక్తబృందము తలపెట్టుట ఎంతయో ముదావహమైన విషయము. శ్రీ శాంత్యాశ్రమమునందు ఒక విచిత్రయోగము నాకు కానవచ్చినది. ఆశ్రమముపేరే సార్థకమైన శ్రీ శాంత్యాశ్రమము! ఇచ్చటి వాతావరణము పరమప్రశాంతమైనదని ఎందరో మహాత్ములు వేనోళ్ల కొనియాడినారు. నేటికిని ప్రస్తుతించుచున్నారు. శాంతి అందఱికి అభిలషణీయమైనదే! శాంతిసాధనకు వేద, పురాణములు అంగీకరించిన, ఒక సాధనము "ప్రణవోపాసనము". అందువలననే కాబోలు క్రీ॥శ॥ 1917వ సంవత్సరంలో పరమపూజ్య శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామివారు విశ్వశాంతి నందించుటకై ఈ శాంత్యాశ్రమమును స్థాపించినారు. ఈ విధముగా ప్రణవ మిచ్చట సహజముగా, సాకారమై, వసింపసాగినది.

అమృతోత్సవజన్మదినము నిర్వహింపబడునది ప్రస్తుత పీఠాధిపురాలైన, పూజ్యశ్రీ మాతాజీ జ్ఞానేశ్వరిగారికి! జ్ఞానము లేక, శాంతి అబ్బదు. ఈ విషయమునే "శాంతోఽయ మాత్మా"అని ఆత్మజ్ఞానమును గూర్చి ఉపనిషత్తులు ఘోషించుచున్నవి. ఇంద్రియనిగ్రహమే శాంతిలబ్ధికి అధిష్ఠానసాధనము. "జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతి మచిరే ణాధిగచ్ఛతి" (గీత 4-39) అను గీతావాక్యము ఇందుకు పరమనిదర్శనము. యతవాగింద్రియక్రియ యగు జ్ఞానేశ్వరి కూడా ఇచ్చటనే నివసించుచుండుట మరొక విచిత్రయోగము.

"వినమ్రగుణము" శాంతిప్రాప్తికి మరొక సాధనము. ఆ వినమ్రగుణమే రూపుదాల్చి, ఈ శాంత్యాశ్రమపు ఉత్తరపీఠాధిష్ఠాత్రిగా, పూజ్యశ్రీ వినమ్రానంద సరస్వతిగా, కొలువుతీరి కూర్చొనినది. ఈ విధముగా ఈ ఆశ్రమమునకు 1.ఓంకారయోగము, 2.జ్ఞానేశ్వరీయోగము, 3.వినమ్రయోగము, విచిత్రముగా సిద్ధించి, ఇచ్చటికి వచ్చిన భక్తు లందఱకు వారు ఐహికాముష్మిక సుఖశాంతుల నందించుచున్నారు.

5. విషాదమును తొలగించుకొనుటే శాంతికి మార్గము. అర్జునుని విషాదయోగమును తన ఉపదేశపటిమచే తొలగించి, అతనికి అత్యంత సుఖశాంతులను ప్రసాదించుటే భగవద్గీతయొక్క పరమ ప్రయోజనము.

"అశోచ్యా నన్వశోచ స్త్వం" (గీత 2-11) అను శ్లోకముతో ప్రారంభించి, "సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ... మాశుచః" (గీత 18-66) అను శ్లోకముతో తన ఉపదేశమును ముగించి, శాంతి సాధనకును, దుఃఖనివృత్తికిని శ్రీకృష్ణుడు చక్కని రాచబాటను వేసినాడు.

6. రాగద్వేషములను విడుచుట, ఇంద్రియములను నిగ్రహించుట, అను సాధనములు శాంతిని సిద్ధింపజేయును. "రాగద్వేష వియుక్తై స్తు.... ప్రసాద మధిగచ్ఛతి" (గీత 2-64) అను శ్లోకము ఈ విషయమును తెలియజేయు చున్నది.

7. నిశ్చలమనస్కుడైన స్థితప్రజ్ఞుడే శాంతిని పొందగలడు. "కామా యం ప్రవిశంతి సర్వే స శాంతి... మాప్నోతి న కామకామీ" (గీత 2-70) అను శ్లోకము దీనిని నిరూపించుచున్నది. మనసులోనికి, అన్నిరకముల కోర్కెలు ప్రవేశించినను, ఏ స్థితప్రజ్ఞుని మనసు చలింపదో, అతడే శాంతిని పొందగలడు. కాని విషయలోలుడై, కోర్కెలను కోరుకొనువాడు శాంతిని, జ్ఞానమును పొందలేడని ఈ శ్లోకపు భావము.

*శ్లో॥ విహాయ కామాన్ యః సర్వాన్*
*పుమాం శ్చరతి నిఃస్పృహః ।*
*నిర్మమో నిరహంకారః*
*స శాంతి మధిగచ్ఛతి ॥* (గీత 2-71)

కోరికల నన్నింటిని వదలి, మమకారము లేక, అహంకారమును విడిచి, నిఃస్పృహుడై చరించు పురుషుడు శాంతిని పొందు నను శ్లోకము కూడ ఈ మార్గమునే సూచించుచున్నది.

8. దేవతలును మానవులును పరస్పరసహకారభావముతో ప్రవర్తించిననాడు శాంతి లభించును.

*శ్లో॥ దేవాన్ భావయతా నేన, తే దేవా భావయంతు వః ।*
*పరస్పరం భావయంతః, శ్రేయః పర మవాప్స్యథ ॥*

అను శ్లోక మిందుకు ఉదాహరణము. "ఓ మానవులారా! యజ్ఞముల ద్వారా మీరు దేవతలను తృప్తిపరచుడు, అప్పుడు దేవతలు మిమ్ము సంతోషపెట్టెదరు. పరస్పరప్రేమభావముచేతను, ఒకరికొకరు తోడ్పడు ఐకమత్యభావముచేతను మానవులు, దేవతలు అను ఇరు జాతులవారును శ్రేయస్సును (సుఖ శాంతులను) పొందుదురు గాక!" అని శ్రీకృష్ణుడు శాంతి సాధన కింకొక మార్గము నుపదేశించినాడు.

9. కామక్రోధముల వేగమును సహింపగలిగినవాడే శాంతి నందును.

*శ్లో॥ శక్నో తీహైవ య స్సోఢుం ప్రా క్ఛరీరవిమోక్షణాత్ ।*
*కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీనరః ॥* (గీత 5-23)

# శాంతిఆశ్రమజ్యోతి - మాతాజీ జ్ఞానేశ్వరి

- శ్రీమతి పంతుల సరోజాదేవి, శ్రీశాంతిఆశ్రమము, కాకినాడ బ్రాంచి.

పాండిచ్చేరి అరవిందాశ్రమానికి - మదర్, కన్‌హన్‌ఘాడ్ రామదాసుగారి అనందాశ్రమానికి - మాతాజీ కృష్ణాబాయి గారలు ఎటులనో, అటులనే శ్రీ ఓంకార స్వామివారి శాంతిఆశ్రమానికి - మాతాజీ జ్ఞానేశ్వరి అట్టి భగవానుడు ఇచ్చిన వరం.

పరమపూజ్య ఓంకారస్వామివారి సాన్నిధ్యంలో, సేవలో, ఆరాధనలో వికసించి, ప్రేమజ్ఞాన మూర్తిగా రూపొందిన ధన్యురాలు మాతాజీ జ్ఞానేశ్వరి. ఇది అందరికీ తేలికగా లభించే అదృష్టం, అవకాశం కాదు.

*శ్లో॥ దుర్లభం త్రయమే వైతత్ దైవానుగ్రహ హేతుకమ్ ।*
*మనుష్యత్వం, ముముక్షుత్వం, మహాపురుష సంశ్రయః ॥* (వివేకచూడామణి)

నరజన్మ లభించటం, మోక్షకాంక్ష ఉండడం, మహాత్ముల ఆశ్రయం లభించడం కేవలం దైవానుగ్రహం వల్లనే లభిస్తాయి. పరమశాంతమూర్తి, మౌనమూర్తి, అయిన పూజ్య ఓంకారస్వామివారి సాన్నిధ్యంలో చిన్నతనం నుంచి శాంతంగా మౌనంగా, చురుకుగా, ప్రసన్నంగా ఆశ్రమంలో ఎన్నెన్నో కార్యభారాలని నిర్వహించారు, యీ నాటికీ అదే చురుకు తనంతో నిర్వహిస్తున్నారు.

స్వామీజీ మాటలలో - "కుమారి జ్ఞానేశ్వరి చిన్న బాలికగా ఉన్నప్పుడే ఆశ్రమానికి వచ్చింది. ఆమె కుటుంబ సభ్యు లందరూ భగవంతునియందు భక్తి ప్రపత్తులుగలవారు. జ్ఞానేశ్వరి పూర్వజన్మ సుకృతమే ఆమెను పిన్న (10 సంవత్సరములు) వయసులో ఆశ్రమజీవితంలో ప్రవేశపెట్టింది.

చిన్నదైనా ఆమె ఆశ్రమకార్యకలాపాలన్నిటిలో ఉత్సాహంతో తన్మయతతో పాల్గొనుట ప్రారంభించింది. ఆమె మనస్సు నిండా ఒకే ఒక్క ఆలోచన, అది ఆశ్రమపురోభివృద్ధి గురించి, నా ఆరోగ్యం గురించి, బాధ్యతగల పెద్ద అక్కవలె అన్ని పనులు చూచుకొనుట ప్రారంభించె, నని స్వామి వివరించేవారు.

ఆశ్రమప్రాంగణంలోనే అక్షరాభ్యాసం, ఆశ్రమ పనులు విసుగు విరామం లేకుండా చూసుకుంటూనే బహుశ్రద్ధతో స్వయంకృషితో తెలుగు, ఇంగ్లీషు భాషలలో చదువుట, వ్రాయుట, చక్కగా మాట్లాడుటేగాక, ఉభయ భాషలలోను టైపింగ్, దేశీయులతో, విదేశీయులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించుట, రిపోర్టులు, వ్యాసాలు వ్రాయగల విద్యనార్జించినారు.

ఓంకారస్వామి మాటలలో - "కుమారి జ్ఞానేశ్వరి ఆశ్రమజీవితసరళికి ప్రతీక. ఆమె దానితో పెనవేసుకొనిన భాగంగా అయిపోయింది. ఆశ్రమధర్మసూత్రాలు ఆమెలో మూర్తీభవించాయి. ఆమె జీవితాన్ని ఆశ్రమానికి అంకితం చేసుకొన్నది. ఆమెది పసివారి అమాయకత్వం, మంచు బిందువు పరిశుభ్రత. ఆశ్రమవాసు లందరిని నిండు హృదయంతో ప్రేమించుట, శక్తి వంచనలేక సేవించుట ఆమె పరమధ్యేయాలు. ఇక్కడ-

# జ్ఞానస్వరూపిణి - జ్ఞానేశ్వరీదేవి

- మాతా నిర్విశేషానందగిరి (శ్రీపరిపూర్ణ), శ్రీసద్గురు సేవాశ్రమము, వంగలపూడి, తూ॥గో॥ జిల్లా॥

పవిత్ర చరిత్ర, పుణ్యశీలి, పరమపావని శ్రీమాతా జ్ఞానేశ్వరీదేవి 75వ జన్మదినోత్సవము సర్వులకు శుభదినము. అమ్మ అమృతోత్సవము అందరికి ఆనందదినోత్సవము, శాంతి ఆశ్రమమునకు సువర్ణోత్సవము.

*శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం, వినాశాయ చ దుష్కృతామ్ ।*
*ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥*

అన్నట్లుగా పరమపవిత్రమైన గోదావరిజల పుణ్యతీర్థమున జన్మించిన పరమతపోధనులు శ్రీ సద్గురు ఓంకారస్వామివారు. శ్రీరామ తీర్థస్వామివారి పవిత్ర ఆశయములు వారి భావమునందు ప్రేరేపింపగ తోటపల్లి కొండలలో ప్రశాంతమైన ప్రకృతిరమణీయతతో శాంతిరూపముగ అలరారుచున్న శ్రీ శాంతి ఆశ్రమమును స్థాపించి, ఎందరో జిజ్ఞాసువులను, శాంతి నభిలషించువారిని, పాశ్చాత్య దేశములనుండి వచ్చు సందర్శకులను తరింపజేయుచు, లోకశాంతి ప్రార్థనతో వారి జ్ఞానామృతమును యావత్ప్రపంచమునకు శ్రీఓంకారస్వామి పంచిపెట్టిరి.

భగవంతుడు భువిపై అవతరించినప్పుడు, దైవ పరివారము కూడా భువికి దిగివచ్చి, వారి వారి శక్తితో భగవంతునికి తగిన సేవలనందించుట పరిపాటి. శ్రీమద్భాగవతము దశమస్కంధములో ఇట్లు చెప్పబడియున్నది. పాపభారమును మోయలేక భూమాత దుఃఖించుచు బ్రహ్మనాశ్రయించగ బ్రహ్మాదిదేవతలు వైకుంఠమునకు వెళ్లి, శ్రీమహావిష్ణువును ప్రార్థించి, ధ్యానించగ సమాధిస్థితిలో ఉన్న బ్రహ్మదేవునకు భగవానుని దివ్యవాక్కు వినిపించెను.

*యాదవకులమున నమరులు! మేదినిపై పుట్ట జనుడు మీ యంశములన్ ।*
*శ్రీదయితుడు వసుదేవున కాదరమున బుట్టి భార మంతయు బాపున్ ॥*

*హరి పూజార్థము పుట్టుడు సురకన్యలు, భూమియందు సుందరతనులై ॥*

ఓ దేవతలారా! పరమాత్మ భూభారమును మాన్ప యాదవకులమున జన్మించును. మీరు మీ మీ యంశములతో భూలోకమున జన్మించుడు.

ఓ దేవతాస్త్రీలారా! సుందరమైన శరీరములను ధరించి, భగవంతుని పూజించి సేవించుటకు, భూమిపై జన్మించుడు.

అని ఈ విధమగు దైవవాక్కును బ్రహ్మదేవుడు సర్వదేవతలకు వినిపించెను. ఆ విధముగనే మహాత్ములు స్థాపించిన మహాసంస్థలలో బృహత్సేవ లందించుచున్న పవిత్రహృదయులు దైవాంశ పరివారములోనివారే. శ్రీ ఓంకారస్వామివారు తన చిన్న సోదరి, తనకు సేవలనందించుటకు జ్ఞానేశ్వరీ రూపములో జన్మించినదని తెలియజేసియున్నారు.

అభ్యాసము. సహజముకూడ. ఎవరైనా స్తుతించిన ఇష్టపడరు. సాధు సమ్మేళనములో సాధుసజ్జనులతో పాల్గోవడము మాతాజీకి అలవాటు లేదు. వారిస్థితిలో వారు ఉండడమే ముఖ్యముగా భావిస్తారు.

ఆశ్రమసేవలో అలసిన మాతాజీని సేదతీర్చుకొమ్మని శ్రీస్వామి ఓంకారగురుదేవులు తగిన శిష్యురాలిని వినమ్ర మతాజీని పంపించిరి. బాల్యమున, శ్రీ శాంతిఆశ్రమములో విద్య అభ్యసించి, చిన్మయా రణ్యములో శ్రీశారదామాత సన్నిధిలో ఆధ్యాత్మికవిద్యలో సుశిక్షణపొంది, పూజనీయులు శ్రీస్వామి చిదానంద మహరాజ్ వారి పవిత్ర హస్తములతో సన్యాసదీక్షను స్వీకరించి, స్వామిని శ్రీవినమ్రానంద సరస్వతిగ యోగపట్టా ధరించి శ్రీమాతాజీకి అనంగుబిడ్డగ శ్రీశాంతి ఆశ్రమ ఉత్తరాధికారిణిగ ఆశ్రమకార్యక్రమములు నిర్వహిస్తున్న వినమ్రానందమాత సర్వులకు వందనీయురాలు. ఇప్పుడు వారి నేతృత్వములో ఈ ఆనందమయ కార్యక్రమము జరుగబోవుట భక్తులకు మరింత ముదావహము.

ఆంధ్రదేశములో ముఖ్యమైన ఆధ్యాత్మికసంస్థలు శ్రీవ్యాసాశ్రమము. మరియు శ్రీశాంతి ఆశ్రమము. ఈ సంస్థల సంస్థాపకులైన సంత్‌మహాత్ము లిరువురు కలసిన శుభదినమున్నట్లు వారి చరిత్రలలో మనకు తెలియుచున్నది. శ్రీ సద్గురు మలయాళస్వాములవారి శిక్షణ పొందిన ఉత్తమ శిష్యులు శ్రీనిర్విషయానందగిరిస్వాములు వారు. శ్రీ ఓంకార గురుదేవులతో ఆధ్యాత్మిక సంబంధము నేర్పరచుకొని తరచు శ్రీశాంతి ఆశ్రమమువస్తూ, శ్రీఓంకారస్వామి వారి ఆశ్రమములతో తాదాత్మ్యముచెంది, శ్రీఓంకారస్వామి వారిపై కవిత్వము వ్రాస్తూ ఆనందించువారు. వారి శిష్యులుగా మేము 1982 నుండి దాదాపు 1985వరకు శ్రీశాంతిఆశ్రమనివాసము, మాతాజీలిరువురి సాంగత్యము. శ్రీగీతా పారాయణాది పూజాకార్యక్రమములు, సత్సంగము శ్రీభాగవతశ్రవణము, ఆధ్యాత్మికసాధనలు మొదలగు కార్యక్రమము లన్నియు శాంతిగ జరుపుకొన్నాము.

మాతాజీ ఆశయములు ఆదర్శములు వారి ప్రేమ సల్లక్షణములన్నియు ఆ ప్రశాంత వాతావరణములో మాకు తెలియకుండానే అలవడినవి. మాతాజీ నిరాడంబరము మాకు ఒక చిన్న అనుభవముతో ఆశ్చర్యము కలుగజేసినది.

ఒక జన్మదినము రోజు మాతాజీని దర్శించుకోవలెనని సంకల్పముతో మా సోదరీత్రయము (సుజ్ఞానానందగిరిమాత, పరిపూర్ణానందగిరి, పూర్ణానందగిరిమాత) మైత్రేయి ఆశ్రమానికి దగ్గరగా ఉన్న మాతాజీ ధ్యానకుటీరమునకు వెళ్లితిమి. ప్రశాంతవాతావరణములో కూర్చుని ఏకాగ్రతతో జపము చేసుకుంటున్నారు. ఆ రోజు అంతా మౌనముగా ఉండి ధ్యానము చేసుకొనుట మాతాజీ అలవాటు. శ్రీఓంకారగురుదేవుల, శ్రీరమణ భగవానుల చిన్న ఫోటోలు శ్రీరామచంద్రుని పటము, ఇవే ఆ ధ్యానకుటీరములో ఉన్నవి. ఆ దృశ్యము వివేకవంతులకు ఆశ్చర్యమనిపించదు. ఎందుకనగా? నిజమైన ముముక్షువులకు కావలసినది అదేకదా, జ్ఞానగురువు, ధ్యానగురువు ఎదురుగా ఉండి ఆశీస్సులనందిస్తున్నారు. నేడు ప్రపంచములో జన్మ దినసందర్భముగా ఎన్నో వేడుకలు ఆడంబరముగా జరుగుచున్నవి. శ్రీ ఓంకారస్వామివారు తెలిపినట్లుగా అసలు పుట్టినదెందుకో తెలిసికొని, ముక్తిని పొందుటే నిజమైన జన్మదినము. మాతాజీ ఆ పంథాలోనివారు. ధ్యానములో ఉన్న మాతాజీ

# పూజ్య శ్రీశ్రీశ్రీ చిదానంద స్వామిజీతో మాతాజీ











# జగజ్జనని ముద్దుబిడ్డ - మాతా జ్ఞానేశ్వరీదేవి

- పి. లక్ష్మయ్య, హైదరాబాద్

అక్టోబరు 13వ తేదీ మాతా జ్ఞానేశ్వరీదేవి గారి జన్మదినోత్సవము. ఈ సందర్భములో జరుగనున్న మాతాజీ జన్మదినోత్సవమునకు ఒక ప్రత్యేక ప్రాముఖ్యము కలదు. మాతాజీ డెబ్బది ఐదు సంవత్సరములు నింపుకుంటున్న ఈ సంవత్సరము (Platinum Jubilee Celebrations) ప్లాటినం జూబిలీ ఉత్సవములు జరుపవలెనని ఆశ్రమవాసులు నిర్ణయించుట సముచితము. సంతోషదాయకమైనది. చిరుత ప్రాయములోనే శ్రీశాంతి ఆశ్రమముచేరి శ్రీశ్రీశ్రీ ఓంకారేంద్రుల శిష్యరికములో సర్వవిద్యల నభ్యసించి, అలౌకిక, లౌకిక వ్యవహారములందు ఉత్పన్నమగు ఎట్టి సమస్యలనైనను అలవోకగా పరిష్కరించుచు సర్వుల మన్ననలకు పాత్రురాలైన మాతాజీ జీవితము అద్భుతమైనది. ఆదర్శప్రాయమైనది. మాననీయమైనది. అభినందనీయమైనది.

ఏ పాఠశాలలో, కళాశాలలో, సంగీతశిక్షణాలయములలో చదువు నభ్యసించలేదు. పది సంవత్సరముల వయస్సులో ఆశ్రమముచేరిన ఈ బాల శ్రీశ్రీశ్రీ ఓంకారేంద్రుల కృపతో తెలుగు, ఇంగ్లీషులలో చక్కగా ఉపన్యసించు శక్తిని పొందుటయే గాక భక్తి గీతముల మధురగానముచే సర్వులను మైమరపించు శక్తిని పొందుటయేగాక, విద్యలలోకెల్ల గొప్ప విద్యయైన బ్రహ్మవిద్యను అపారముగా గడించిన విదుషీమణి మాతాజీ. లోకులకు సామాన్యముగా కనబడుచున్న ఈమె నిగర్వి. నిరాడంబరత ఈమె సహజలక్షణము. గురుదేవుల వలె ఎవరు ఏ సమయములో వచ్చినను ఆమె వారలకు దర్శనమిచ్చుటయే గాక, వారలను సమాదరించి, వారల మనస్సులు శాంతితో ఉండునట్లు అనుగ్రహించి, ప్రశాంతత్త్వము పొందునట్లు చేయగల్గిన ధీశాలి. ఎట్టి భేషజములేకుండా తరతమ భేదము లేకుండా, పెద్దలకు, పిన్నలకు అనురాగ, ప్రేమను నిస్వార్థ సేవల నందించుచూ సర్వులను సంతోషపెట్టగల్గిన మాతృమూర్తి. దివ్య ప్రేమ తరువాత తల్లి ప్రేమ గొప్పది అంటారు. బ్రహ్మవిద్యయందు ఉన్నతత్త్వమును పొందిన ఈ మాతృమూర్తి, పై రెండు ప్రేమలను అనుసంధానముచేసి సర్వులకు సేదతీర్చుచున్నదనిన అతిశయోక్తికాదు.

చిన్ననాటినే సర్వసంగపరిత్యాగియై, నిరంతర సేవా, త్యాగ, ప్రేమలతో, సర్వులకు నిస్వార్థ సేవలందించెడి శిక్షణ, మహాపురుషులైన శ్రీశ్రీశ్రీ ఓంకారేంద్రుల వద్ద పొంది, తదేకదీక్షతో తాను అభ్యసించిన విద్యను ఆచరణయుక్తముగా వ్యవహరించుచూ అందరి మన్ననలకు పాత్రురాలైన మహామనీషి. ఆమె సేవలు నిరుపమానమైనవి. ఆమె జీవితములో ఎదుర్కొనిన కఠినపరీక్షలు అనేకము అయినను ఏ సమయములో కూడా అసంతృప్తినిగాని, ఆందోళనగాని, విచారముగాని వెలిబుచ్చక, ప్రతికార్యమును, సమస్యను దైవదత్తముగా భావించి, సమర్థవంతముగా నెరవేర్చుట ఆమె సహజలక్షణమనియే చెప్పవచ్చును.

ఉదాహరణకు - ఆమె గురుదేవులు, సుదీర్ఘమైన, ధ్యాన దీక్షలో ఉండగా ఆమె వారికి అందించిన సేవలు మరపురానివి. ఒక రోజుకాదు, ఒక మాసముకాదు, ఒక సంవత్సరముకాదు, ఆరు సంవత్సరములు ప్రతి దినము వాల్తేరు ఆశ్రమము నుంచి, కైలాస పర్వతము మీదకు శ్రీశ్రీశ్రీ ఓంకారేంద్రులకు భోజనాదులు

శ్రీశ్రీశ్రీ ఓంకారేంద్రులు, జ్ఞానేశ్వరీదేవిలు. ఈ గురుశిష్యబాంధవ్యము అమరమై, చిరస్మరణీయమై భాసిల్లుననుటలో ఎట్టి సందేహము లేదు.

శ్రీ వినమ్రానందస్వామిని వారు, మాతాజీని గూర్చి వ్యాసము వ్రాయుమనికోరారు. వెంటనే ఆ తల్లిని గూర్చి నాకేమీ తెలియదన్నాను. పరిహాసముగా మాట్లాడితిని అని వారు నా మాటయందు విశ్వాస ముంచలేదు. నన్నే తెలుసుకోలేని నేను ఇతరులను గూర్చి ఎలా చెప్పగల్గుతాను. నేను ఏమైనను మాతాజీని గూర్చి అభిప్రాయములు వెల్లడించిన అవి లౌకిక పరమైనవే. అయినను ఆమె సాన్నిధ్యములో నాకు లౌకిక విషయములు జ్ఞాపకమునకు రావు. ఆమె మాటలలో, చేతలలో ఒక విధమైన శాంతి, ఆనందోత్సాహములు పొందుతూ ఉంటాను. ఆమె దివ్య ప్రేమమయి. దయానిధి. కరుణాసముద్రురాలు. శాంతిమయి. సేవాధురీణురాలు అట్టి మాతృమూర్తిని గూర్చి వర్ణించాలన్న ఆమె ఎత్తుకు ఎదగాలి.

శ్రీ ఓంకార గురుదేవులే మాతాజీని గూర్చి దివ్యముగా వర్ణించారు. శ్రీ జ్ఞానేశ్వరీదేవి యొక్క నిస్వార్థత, సమతాదృక్పథము, సర్వప్రాణికోటుల ఎడల ప్రేమ, భూతదయ, పరహితాభిలాష, ఓర్పు, సహజము క్షమాదిగుణములను శ్రీ ఓంకారులు స్వయముగా గమనించి, ఆమె చేయుసేవలను పరికించి ఎంతో ముగ్ధులైనారు. ఆమె సహనశక్తిని, పరహితసేవను, ఆమె విధ్యుక్తధర్మమును ఎట్లు నిర్వహించెనో ఉదాహరణగా శ్రీశ్రీశ్రీ ఓంకారులు ఎట్లు వర్ణించారో చూడండి.

మౌన, ధ్యాన దీక్షలో యున్న డా॥ప్రసాదరావు గారికి రాత్రి భోజనము అందించుటకు, చీకటిలో, వర్షంలో వెళ్లుచుండగా శ్రీ జ్ఞానేశ్వరీదేవి గార్ని ఒక విషసర్పము కాటువేసినా, లెఖ్ఖచేయక, అతిథికి ఆహారము అందించి, ఆయన తినువరకు బాధతోనే ఉండి, ఆయన భుజించిన తర్వాత ఆ గిన్నెలు తీసుకొని వెళ్లి శుభ్రపరచి కాళ్లు కడుగుకొనుటకు గురుదేవులను నీరు అడుగుచూ తన బాధ చెప్పిరట. కొంచెము సేపటిలోనే స్పృహతప్పి పడిపోయారట. ఎన్నో ఉపచర్యలను చేసినను, శ్రీశ్రీశ్రీ ఓంకారులయొక్కయు, దైవకృపచేతను శ్రీ మాతాజీ స్వాస్థ్యతను పొంది నేడు మననుగ్రహించుచున్నారు. ఓంకారులు ఈ విషయమును విపులముగా వర్ణించుచూ, ఆమె నిస్వార్థత, విధ్యుక్తధర్మము, పరహితాభిలాషలను వివరించారు. మాతాజీ పొగడ్తలకు కూడా అతీతులని వ్రాశారు.

మాతాజీ పెక్కు మాటలు పల్కుట, ఉపన్యాసములిచ్చుట కంటే ఆచరణకే ప్రాధాన్యము ఇస్తారు. వారి మాటలలోనే వారు గురుదేవులనుండి పొందిన సద్గుణసంపత్తిని తెలుసుకుందాము.

1. దైవమే ప్రేమ - ప్రేమయే దైవము - ఎచట ప్రేమయున్నదో అచట దైవ మున్నాడు. ఆమె సాన్నిధ్యములో ఇలాంటి అనుభూతిని ఎందరో పొందారు. పొందుచున్నారు. పొందుతారు.

2. మతము, జీవనము వేరుకావు, రెండూ ఒక్కటే. దైవము అంతర్యములోను, బాహ్యములోను ఉన్నాడు. ఇట్టి భావనతోనే మాతాజీ, కన్నులు మూసికొని ధ్యానించుచున్నా, దృశ్యప్రపంచములో ఏకార్యము చేపట్టినా, దైవకార్యముగా భావించి నెరవేర్చుట ఆమె నిత్యకృత్యము.

13. స్వయంశక్తి మీద ఆధారపడవలెను. ఇతరుల మీద ఆధారపడుట తగదు. అంతర్జ్యోతి మీదనే ఆధారపడవలెను. ఇదియే గురుశిష్యులైన శ్రీశ్రీశ్రీ ఓంకారదేవులు, జ్ఞానేశ్వరీదేవీల జీవనశైలి.

14. కష్టములన్నియు భూమి మీద వర్షము లాంటివి. కష్టములను గూర్చి అవి మన దగ్గరకు వచ్చువరకు కష్టపడ నవసరము లేదు. మాతాజీ జీవన శైలియే దీనికి నిదర్శనము.

ఇట్టి సద్గుణ సంపత్తితో సర్వులను దైవముగానే భావించి అకుంఠిత దీక్షతో ఎట్టి ఆర్భాటములు లేకుండా, శాంతి, ప్రేమల నందించుచున్న మాతాజీ జ్ఞానేశ్వరీదేవి 75వ సంవత్సర ప్లాటినం జూబిలీ ఉత్సవములు అందరకు ఆనందదాయకముగా విజయవంతముగా జరుగవలెనని ప్రార్థించుచున్నాను. ఈ మహాతల్లికి నా నీరాజనాలు, హృదయపూర్వక ప్రణతులు అర్పించుకుంటూ ఈ తల్లి శతజయంత్యుత్సవములు గూడా జరుపుకొనుదాకా ఆయురారోగ్యశక్తులతో జీవించవలెనని ఆదైవమును, గురుదేవులను ప్రార్థిస్తున్నాను.

జై గురుదేవ్ - జై శ్రీ జ్ఞానేశ్వరీదేవీజీ



గురుశిష్యులు - శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి - మాతాజీలు

# శాంతిదూత - శ్రీ మాతాజీ

- స్వామి ముకుందానందసరస్వతి

శ్రీ శాంతిఆశ్రమము విశ్వశాంతిని నెలకొల్పు ధ్యేయముతో శ్రీఓంకారస్వామివారిచేత స్థాపించ బడినది. శాంతి మానవుని జీవితములో అతి ముఖ్యమైన ఆవశ్యక గుణము. ఎన్ని ఉన్నప్పటికి జీవితములో శాంతిలేని యెడల, జీవితమే నిష్ప్రయోజనకర మగును. ఏమియు లేనప్పటికి, జీవితములో శాంతి ఉన్న యెడల, అన్నియు ఉన్నట్లే యగును. శాంతగుణము గల్గిన వ్యక్తియే, శాంతిని జీవితములో అనుభవించగలడు. ఆ శాంతిని ప్రసాదించుటకే దేశములో ఇన్ని ఆశ్రమములు నెలకొల్పబడినవి. ఆ శాంతిని పొందుటకే అత్యున్నత పదవులను సహితము తృణప్రాయముగా త్యజించి, వ్యక్తులు ఆశ్రమజీవితములను గడుపుచున్నారు.

శాంతిని అపేక్షించు వ్యక్తి, శాంతచిత్తుడై యుండవలయును. శాంతచిత్తుడు సమస్తదుఃఖములను సహనముతో భరించి, స్థిరత్వమును పొందగలడని శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో బోధించియున్నాడు.

శ్లో॥ ప్రసాదే సర్వదుఃఖానాం హాని ర స్యోపజాయతే ।
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే ॥ (గీత 2-65)

'ప్రసన్నత్వము (శాంతము) వలన సమస్తదుఃఖములు నశించిపోవును. ప్రసన్నచిత్తుని (శాంతచిత్తుని) యొక్క బుద్ధికి సత్వరమే స్థిరత్వ మేర్పడును'.

జ్ఞానేశ్వరీమాతాజీ జ్ఞానఖని. శాంతమూర్తి, దయార్ద్రహృదయురాలు, త్యాగశీలి. శాంతము, దయ, త్యాగము - ఈ మూడును ప్రతి వ్యక్తికి అత్యంత వాంఛనీయములైన గుణములని సనాతనధర్మము ప్రబోధించుచున్నది.

శ్లో॥ శాంతి స్త్యాగో దయాచేతి మానవానాం త్రయ స్సదా ।
అతీవ ముఖ్యానియమాః భవేయు రితి నిశ్చయః ॥

శ్రీఓంకారస్వామివారు 1982, జూన్ 10న దేహత్యాగము చేసిన పిదప, శ్రీమాతాజీ శాంతిరథము యొక్క సారథ్యమును చేపట్టి, అతి చాకచక్యముతోను, స్థిరత్వముతోను, బుద్ధికుశలతతోను, ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా, శాంతియుతముగా, రథమును పురోభివృద్ధి యనెడి ధ్యేయమువైపు నడిపించు చున్నారు. ఏ ఆశ్రమముయొక్క చరిత్రను చూచినప్పటికన్నీ, ఒక సర్వసామాన్య విషయము గోచరించును. అది ఏమనగా - సంస్థాపకుని జీవితకాలములో ఆశ్రమము అతి బీదస్థితిలోను, దీనావస్థలోను నుండుట. శాంతిఆశ్రమము గూడ ఈ నియమమున కతీతమై యుండజాలదు. శ్రీ ఓంకార స్వామివారు సమాధిని పొందిన సమయమునకు శాంతిఆశ్రమము గూడ అదే స్థితిలో ఉండియున్నది. అట్టి స్థితి నుండి, శ్రీమాతాజీ ఆధ్వర్యములో శాంతిఆశ్రమము మరియు దానియొక్క శాఖలన్నియు దినదినాభివృద్ధిని సాధిస్తూ వచ్చుచున్నవి. తోటపల్లి కొండలలో నున్న ప్రధానఆశ్రమము మరియు విశాఖపట్టణము, కాకినాడ, కోటగిరి, పిఠాపురములలో నున్న అనుబంధశాఖలు గూడ చాలా పురోభివృద్ధిని సాధించినవి. అనేక క్రొత్త భవనముల నిర్మాణము జరిగినది. ఆహారములో గూడ అనేక మార్పులు తేబడినవి.

శ్రీమాతాజీ క్షమాశీలిగూడ. క్షమ యనగా 'ఓర్పు' లేక 'సహనము'. వారియొక్క స్వభావము గొల్లప్రోలు నాగేశ్వరరావుగారు విశదీకరించిన ఒక చిన్న సంఘటనద్వారా వెల్లడి యగుచున్నది. వారు, ఒకప్పుడు కోటగిరి

# ఆనందసౌరభం

'సకలచరాచరశ్రేయోభిలాషి' "రాజయోగి" శ్రీశ్రీశ్రీ సాయిసుధాకరపూర్ణానందస్వామి
"శ్రీ సాయిగోకులగురుదత్తవిహార్"
MIG AU : 56, Sector - 11, MVP Colony, Visakhapatnam - 530 017, Phone: 0891-2531825.

*అచ్చపుఁజీకటింబడి గృహవ్రతులై విషయప్రవిష్టులై*
*చచ్చుచుఁ బుట్టుచున్ మరలఁ జర్విత చర్వణులైనవారికిన్*
*జెచ్చెరఁ బుట్టునే? పరులు నెప్పిననైన నిజేచ్ఛనైన*
*నే మిచ్చిననైనఁ గానలకు నేగిననైన హరిప్రబోధముల్*

ప్రేమస్వరూపులైన దివ్యాత్మబంధువులు, భగవద్భక్తులు, భాగవతప్రియులు, ఆధ్యాత్మిక జిజ్ఞాసువులు అయిన మానవాళి కంతటికి నమస్సుమాంజలి.

భారతదేశం పరమపవిత్రమైన వేదభూమి. సర్వాంతర్యామి అయిన పరమాత్మ తన దివ్య సందేశమును సర్వతోముఖముగా ఖండఖండాంతరములయందు ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తేజములను వెదజల్లుతూ ఉన్నాడు. కర్మభూమి, యోగభూమి, తపోభూమి ఐన మన భారతావనిలో అనేక మంది భక్తులు, కర్మిష్ఠులు, జ్ఞానులు, యోగులు, ఉదాసీనులు, భాష్యకారులు, అవధూతలు, పరమహంస పరివ్రాజక సన్యాసులు, తర్కమీమాంసాసాహిత్యసంపన్నులు, పతివ్రతాశిరోమణులు, మరెందరో పావన మూర్తులు జన్మించి, అజ్ఞానాంధకారముచే, అరిషడ్వర్గముతో స్వస్వరూపజ్ఞానమును కోల్పోయి, విషయాసక్తులై, నిర్విషయానందస్థితిని పొందలేక కొట్టుమిట్టాడు మానవులను మేల్కొల్పి, భగవదున్ముఖులుగా చేయుట లోకవిదితమే కదా!

ఈ సంసారమునందు జీవు లెందరో పుట్టి చచ్చుచున్నారు. ఏ కొద్ది మందో కారణజన్ములై, సంసారవిషయములను త్యజించి, సమాజమునే పరమాత్మ స్వరూపముగ భావించి, "మానవసేవయే - మాధవసేవ"గా జీవిస్తున్నారు. అటువంటి పవిత్రమూర్తులే పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ.

భారతదేశములో 'భవరోగ వైద్యశాలలు' అనబడే ఆధ్యాత్మిక కేంద్రములు, పవిత్ర దేవాలయములు, పుణ్యాశ్రమములు, ఎన్నో కలవు. అందులో ఒకటి తూర్పుగోదావరి జిల్లాలో, తోటపల్లి కొండలలో పరమపవిత్రమైన పుణ్యాశ్రమము 'శ్రీ శాంతిఆశ్రమము'. శాంతి కాములును, జీవకారుణ్య మూర్తులును, పరమప్రేమమయులును, నిరాడంబర నిత్యసన్యాసులునైన శ్రీశ్రీశ్రీ ఓంకార స్వామీజీ మహరాజ్ సత్సంకల్పమే ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు, అనాథబాలలకు, సాధనసంపత్తి కల్గిన సాధనపరులకు, సత్యదీప్తియై వెలుగొందుతున్నది. 1981 నుండి 'శ్రీ శాంతి' ఆశ్రమముతో నాకు పరిచయమున్నది. మొట్టమొదటి సారిగా దివ్యజీవనసంఘ అధ్యక్షులు, పరమపూజ్య శ్రీశ్రీశ్రీ చిదానంద సరస్వతీ మహరాజ్ శ్రీ శివానందాశ్రమంవారు, హృషీకేశ్, 'శ్రీ శాంతిఆశ్రమము'నందు వేంచేసియున్నారు అన్నవార్త మిత్రుల ద్వారా తెలిసికొని, వారిని

# శ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ వారి 75వ జన్మదినోత్సవ శుభసందర్భమున నా సందేశము

- స్వామి ఓంకారానందగిరి

*యోఽ౦తః ప్రవిశ్య మమ వాచ మిమాం ప్రకృష్టాం*
*సంజీవయ త్యఖిలశక్తిధరః స్వధామ్నా ।*
*అన్యాంశ్చ హస్తచరణ శ్రవణత్వగాదీన్*
*ప్రాణాన్ నమో భగవతే పురుషాయ తుభ్యమ్ ॥*

"వాసుదేవోఽహం" వాసుదేవుడు నే ననునది జ్ఞానము.

"వాసుదేవ స్సర్వం" సమస్తము వాసుదేవు డనునది విజ్ఞానము.

"సకల మిద మహం చ వాసుదేవ" ఇది, అది, నీవు, నేను సమస్తము వాసుదేవ పరబ్రహ్మమే.

శ్రీశుకులవారు చెప్పుచున్నారు : నాయనా! భక్తి, ప్రేమప్రధానము. జ్ఞానము, త్యాగప్రధానము, జ్ఞానము నాచరణలో నుంచుట కష్టము. శరీరముకంటె ఆత్మ భిన్నమైనది. అని అందరికి తెలుసు కాని దానిని అనుభవములోనికి తెచ్చుకొనుట కష్టము. కాని భక్తి అత్యంత సులభము. "తీవ్రతరమైనట్టి, పరవశమైనట్టి భక్తి కలిగితే, జీవితము తరించి పోతుంది".

దయ, సత్యము, తపము, విద్య మొదలగునవి ఎన్ని యుండినను పావనుడైన "భగవంతుని యందు భక్తి" లేకపోతే మనుష్యుడు నిష్పాపుడు కాలేడు.

భగవంతుడు సర్వవ్యాపకు డని గాఢముగా తెలుసుకొనవలయును అయనపై నిండుభక్తి కలిగియుండాలి. భగవంతుడు లేని చోటులేదు. ఈ విషయమునే "నారాయణీయోపనిషత్తు" చెబుతుంది.

జన్మలలో ఉత్తమజన్మ మానవజన్మ. అందులోను భక్తిమార్గము గల కుటుంబములో జన్మించుట మరీ విశేషము. తల్లిదండ్రులు భక్తులైతే వారి సంతానము కూడా భక్తిమార్గములోనే పయనించును.

ఉత్తమ తల్లిదండ్రులకు పుట్టిన మన శ్రీ జ్ఞానేశ్వరీమాతవారు పిన్న వయస్సునుండి భక్తి మార్గమం దుండుటచే సద్గురుదేవులైన శ్రీ ఓంకారస్వాముల వారి దివ్యసన్నిధిని చేరి వారి కనుసన్నలలో మెలగుతూ, వారి ఆదేశానుసారము సేవాకార్యక్రమములు నిర్వర్తించుచూ, భక్తి జ్ఞాన మార్గములను తెలుసుకొని, నిత్య, నిరంతర సాధనవలన ఆధ్యాత్మికోన్నతిని సాధించారు.

అమ్మా! జ్ఞానేశ్వరీ మాతాజీ!

పరుసవేది సోకిన ఇనుము పసిడి అయినట్లు, గురుదేవుని పాదసేవచే మీ జన్మ పరమపావనమైనది.

# పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీమాతాజీవారితో నా అనుభవములు

- రాజరాజేశ్వరి

పూజ్య మాతాజీవారు ఏ కార్యక్రమమునైనా ఆరంభించేముందు సర్వసృష్టికి ఆధారము ఓంకారము ముందుగా ముమ్మారు ఆ ఓంకారాన్ని స్మరిద్దాము అంటారు. "ఓం ఓం ఓం" ఆ శబ్దతరంగములు స్పందించి నాకు చాలా ఆనందముగా ఉంటవి. మొట్టమొదట 1978వ సంవత్సరంలో మా కుటుంబ సభ్యులము శ్రీపూజ్య ఓంకారస్వామి జన్మదినమునకు, శాంతిఆశ్రమమునకు వెళ్ళినాము. శ్రీపూజ్య మాతాజీ దర్శనము జరిగింది. చాలా ఆదరించినారు.

1987వ సంవత్సరంలో చాలా ఆవేదనతో మాతాజీవారికి జాబు వ్రాసితిని. "ఆశ్రమము మీది! అని స్వామీజీ అనేవారు. మీరు వెంటనే వచ్చి శాంతి పొందవలసినది" అని జాబు వ్రాసినారు. నాకు చాలా సంతోషమైనది.

శ్రీ స్వామీజీ జన్మదినమునకు, శ్రీ పూజ్య చిదానంద స్వామీజీ వచ్చేవారు. నాకు ఎప్పుడూ ప్రత్యేక దర్శనమునకు ఏర్పాటు చేసేవారు. ఒకసారి స్వామీజీతో ఏదో మాట్లాడినాను. వారు కరుణతో ఆదేశములు చెప్పుచున్నారు. ఆ తరంగములకు స్పందనలకు తట్టుకొనలేక నిర్వాణమందిరంలో పడిపోతిని. నాకు మా అబ్బాయి శ్రీబాబుకి పెరుగు అన్నం పెట్టి తిన్నదాకా దగ్గరే ఉండి మాతాజీ వెన్నుతట్టి సేదదీర్చినారు.

విశాఖలో సుశీలామందిరము దగ్గర బెంచీమీద మాతాజీవారు, ఈ ఉపాధి కూర్చున్నాము. మనము బదరీ వెళదామా అన్నారు. వెంటనే నాకు చాలా సంతోషం కలిగినది. నేను బాంబే వచ్చేశాను. అడ్రసు జాబు వ్రాసితిని. వివేకానందమ్మగారు విరమించుకున్నారు. మనము మానేద్దాము అన్నారు. నేను నిరాశతో హైదరాబాద్ వెళ్ళి, మరల అడ్రస్సు వ్రాసితిని. వెళ్ళిన నాలుగోనాడే అక్టోబరు 2న మనం బదరీ వెళుతున్నాము. మనకు టిక్కెట్లు తీసికొన్నాము. ముందుగా ఆశ్రమమునకు రావలసినదని తెలియజేశారు. ఆశ్రమమునకు నేను శ్రీబాబు వెళ్ళినాము. వాడు నన్ను వదలివెళ్లలేక వెళుతుంటే "అమ్మని జాగ్రత్తగా చూచుకుంటాము. ఏమీ దిగులు వద్దని" వాడికి ధైర్యా న్నిచ్చినారు. బాబరీ మసీదు గొడవలని చాలామంది విరమించుకున్నారు. మనం మాత్రం రైలు ఎందాకావెళ్తే అందాకా వెళ్దాము అన్నారు. నాకు చాలా సంతోషం కలిగినది. అక్టోబరు 2 నాటికి కొంతమందితో కలసి హృషీకేశం వెళ్ళాము. శ్రీ శివానంద ఆశ్రమమునకు వెళ్ళినాము. ఆశ్రమములో మనకి వసతి చూచి రమ్మని పంపగా, అక్కడ పూజ్య గురుదేవుల తరంగములకు అయోమయంగా కూర్చుని కుటీరము చూడకుండా ఆలస్యంగా వెళ్లిన నన్ను ఎంతో వాత్సల్యముతో సేదదీర్చినారు.

మరునాడు గంగాస్నానం దగ్గర ఉండి జాగ్రత్తలు చెప్పినారు. ఆ స్నానం చేయగానే మాతాజీవారికి నమస్కరించినప్పుడు ఆ అనుభవము, చాలా స్పందనను కలిగించినది. హాయి కలిగినది. బదరీ ప్రయాణము రెండు కార్లలో వెళదా మనుకున్నాము. రాజమండ్రీ డివైన్‌లైఫ్‌సొసైటీ వారు మాతాజీ వారితోనే చార్‌ధామ్ వస్తామని అన్నారు. ఆమె ఏంచేద్దాము అన్నట్లుగా చూచినారు. కాకతాళీయంగా మనకి బాధ్యత ఉండదుకదా అన్నాను.

# అమ్మా(జీ) జ్ఞానేశ్వరీ!

- శ్రీ శాంతిఆశ్రమ పురోహితులు, సేవకులు, డి.సాంబమూర్తి

పూజ్యశ్రీ స్వామి ఓంకార్‌జీ అడుగుజాడలలో నడిచిన, శ్రీ స్వామీజీకి తను, మన, ధనములు వినయముగా ధారపోసిన, మన పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ వారు శ్రీ శాంతిఆశ్రమ పీఠాధిష్ఠాత్రి అనగా సామాన్య విషయముకాదు. మనం శాస్త్రాలలో చదివిన పంచశక్తి స్వరూపిణులు. అనగా... 1) పరాశక్తి, 2) ఆదిశక్తి, 3) జ్ఞానశక్తి, 4) ఇచ్ఛాశక్తి, 5) క్రియాశక్తులు. ఈ పంచశక్తులలో తృతీయ శక్తి శ్రీ మాతా జ్ఞానేశ్వరి. శ్రీ స్వామి ఓంకార్‌జీ వారికి శ్రీ మాతాజీ వారు పంచప్రాణములలో మొదటి ప్రాణము.

శ్రీ మాతాజీ వారు బయటకు కోపంగా కనిపిస్తారుగాని మనస్సు వెన్న. పాము, నారదముని గ్రామ ప్రజల ఇతిహాసమే ఇందుకు ఉదాహరణము.

ఆశ్రమంలో ఎంతటి తప్పుచేసినవారినైనా శిక్షించి ఎరుగరు. తప్పు చేసినవారిని ఆదరించి, ప్రసాదం పెట్టి, మంచి మాటలాడి పంపిస్తారు. ఇంక ఎటువంటి ధీరురాలంటే..? ఈమె లేకుంటే మనకి శ్రీ స్వామి ఓంకార్‌జీ ఆత్మకథ లభ్యముకాకపోయెడిది. ఎట్లనగా! శ్రీ స్వామీజీతో శ్రీ మాతాజీవారు ఎన్నోసార్లు "శ్రీస్వామీజీ మీ ఆత్మకథ వ్రాయండి, వ్రాయండి" అంటుంటే, శ్రీస్వామీజీవారు మౌనం వహించేవారట. శ్రీ మాతాజీ వారే ఒకరోజున కొన్ని తెల్లకాగితములు పెన్ను టేబులుపైన ఉంచి, స్వామీజీ మీ ఆత్మకథ వ్రాయండి అని పట్టుపట్టారు. శ్రీమాతాజీ పట్టుదలవలనే మనకు శ్రీస్వామీజీ ఆత్మకథ లభ్యమైనది. ఇటువంటి ధీరురాలు, పట్టుదల గలవారు గనుకనే శ్రీస్వామీజీవారు ఆమెకు ఆశ్రమపీఠాధిష్ఠాత్రిస్థానం ప్రసాదించారు.

శ్రీ స్వామీజీకి ఒక చెల్లెలు ఉండేవారు. ప్రమాదవశాత్తు ఆమె బ్రహ్మసాయుజ్యం పొందినది. "నా చెల్లెలినే చిరంజీవి జ్ఞానేశ్వరీ రూపంలో భగవంతుడు పంపించాడు" అని శ్రీస్వామీజీ వ్యాసంలో వ్రాశారు.

నేను శ్రీ శాంతిఆశ్రమానికి వచ్చి 12 సంవత్సరా లయినది. నా వయస్సు 76 సంవత్సరాలు. నా స్వానుభవము వ్రాస్తున్నాను.

శ్రీ మాతాజీవారు సామ, దాన, దండోపాయములయందు ధీరురాలు. ఎందరో మహాత్ములు వీరికి సాష్టాంగప్రణామములు చేయుట నేను ఎన్నోసార్లు చూచాను. "శ్రీ మాతాజీవారు నన్ను డి.ఎల్.ఎస్. అధ్యక్షులు పూజ్యశ్రీ స్వామి చిదానంద మహరాజ్‌వారి వద్దకు మీరు వెళ్ళి, శ్రీ స్వామి ఓంకారజీ వారి జన్మదినం కార్యక్రమము గూర్చి మాట్లాడి రండి" అంటే, నేను శ్రీ స్వామి చిదానందులవారి వద్దకు వెళ్లి మాట్లాడితే... మీరు శ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీని అడగండి, తరువాత నావద్దకు రండి అనేవారు.

నేను శ్రీ స్వామీ ఓంకార్‌జీ వారిని దర్శించలేపోయినా, నేను ప్రతి రోజూ శ్రీస్వామి ఓంకార్‌జీ వారి పాదుకా పూజచేస్తున్నప్పుడు శ్రీస్వామీజీ వారు నాకు దర్శన మిచ్చి నాతో మాట్లాడుచున్నట్లు భావన.

శ్రీ స్వామీజీ ఓంకార్‌జీ వారి శతజయంతి ఉత్సవములు 1994 జనవరి 21వ తేదీ నుండి 1995 జనవరి 21వ తేదీ వరకు జరుగగా అనేక గ్రామములకు వెళ్ళి సేవా కార్యక్రమములను భక్తులు నిర్వర్తించారు.



పూజ్య శ్రీ సచ్చిదానందస్వామీజీతో మాతాజీ



పూజ్య శ్రీ పాపా రామదాస్



జె.పి. వాస్వానీజీతో పూజ్య మాతాజీ



స్వామి ముక్తానంద గారితో మాతాజీ



స్వామి సహజానందగారితో మాతాజీ

# హృదయాంజలి

- స్వామీ కృష్ణానందపురీ

| శ్రీ సద్గురు సాయినాథ్ నిలయం<br>తాళ్ళపూడి | శ్రీ విశ్వనాథమఠం<br>చింతలపూడి | శ్రీకృష్ణ బ్రహ్మవిద్యాలయం<br>హైదరాబాద్ |
|---|---|---|

దైవాత్మీయ, జిజ్ఞాసువులు, వివేకవిజ్ఞాన స్వరూపులు అయిన మీ అందరికీ స్వామీ కృష్ణానందపురీ హృదయపూర్వక, భగవదాశ్శీసులు. సాధు సంతులకు ఓం నమోనారాయణపూర్వక ప్రణామములు.

మాతృమూర్తి శ్రీశ్రీశ్రీ జ్ఞానేశ్వరీమాతాజీగారి 75 సంవత్సరముల జన్మదినమహోత్సవముల సందర్భంగా, మాయొక్క హృదయాంజలి.

శ్రీశ్రీశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీవారు ప.పూ. శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామివార్కి ఆత్మీయ బిడ్డగా, శుద్ధ సాత్వికమూర్తిగా, పరిశుద్ధ సాధుమాతగా తీర్చిదిద్దబడ్డ, మూర్తీభవించిన మాతృమూర్తి, పేరుకు తగినట్లుగా పరిపూర్ణజ్ఞానేశ్వరీమాత ఆమె.

శ్రీ శాంతిఆశ్రమములో ఎందరెందరో జిజ్ఞాసువులు, ఈ పరమపద పరమార్థమార్గంలో శాంతి, విశ్రాంతి, ప్రశాంతిని పొంది తరించిరి. ఇక ముందు కూడా, ఎందరెందరికో ఇది శాంతిప్రదాయకం.

అసతో మా స ద్గమయ - తమసో మా జ్యోతి ర్గమయ

అజ్ఞానతిమిరాంధస్య - జ్ఞానాంజనశలాకయా

జ్ఞానభాస్కరుడిగా ఉంది - ఈ మన శ్రీశాంతిఆశ్రమము,

శ్రీ శాంతి ఆశ్రమముతో అనుబంధమును, సంబంధమును, అధ్యక్ష, స్వామీజీలు, స్వామిని, మాతాజీలు, జ్ఞానామృతాన్ని భక్తులకు, జిజ్ఞాసువులుకు, అహర్నిశములు, అందరికీ తల్లి పాలవలె అందించవలెనని, ఓంకార స్వరూపుడైన ఆ పరబ్రహ్మను ప్రార్థించుచున్నాను.

మనమందరము - విశ్వమంతయు
భగవంతుని నుండియే ఉద్భవించినది.

హృదయ పవిత్రత కల్గినవారు ధన్యులు

- శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి

# శాంతితీరం

- బ్రహ్మచారిణి కాంతిచైతన్య,
డోర్ నెం. 5-7-53, లష్కర్‌బజార్,
హనుమత్కేంద్ర, వరంగల్. ఫోన్: 0870-2540382

పరమపూజ్య శ్రీ శాంతిఆశ్రమమాతాజీ పాదపద్మములకు శతకోటి వందనములు. పూజ్యశ్రీ మాతాజీ వారి దర్శనం, వారితో భాషణంతో నా మనస్సుకు ఎంతో చెప్పలేనంత, తెలియజేయలేనంత, కొలతలకు అందలేనంత, నిర్వచించలేనంత, మీ అందరికి నేను Direct గా పంచలేనంత, Indirect గా చెప్పలేనంత, Subject గా వర్ణించలేనంత, Object గా నిల్పలేనంత, expect చేసి మీకు అందివ్వలేనంత, శాంతిని నా మనస్సులో పొందినానని నా మాటల ద్వారా మీకు తెల్పడానికి నాకు నిజంగా చాలా సంతోషమేకాక, పరమ శాంతిగా కూడా ఉన్నది శాంతిఆశ్రమము పేరు. శాంతిని పొందుతున్న జీవులవలన జడపదార్థమైన పంచభూతాలకు శాంతి ఆశ్రమము అనే పేరు సార్థకమైనది. నిజంగా అక్కడ ప్రతిచెట్టు, ప్రతికొమ్మ, రెమ్మ, పక్షులు, జంతువులు, క్రిములు, కీటకాలు ఆఖరికి దోమలు, కప్పలు, పాములు, కాకులు, కూడా 'ఓం'కారాన్ని జపిస్తాయి. అక్కడి మాహాత్మ్యం అది. కావాలంటే మీరు వెళ్ళి చూడండి. నా కళ్ళారా చూసినాను. చెవులారా విన్నాను. అది 'ఓం'కార నాదమే. ఓంకారంలో తన్మయమునొందితే పరమశాంతికాక ఇక ఏమిటిలభిస్తుంది? చెప్పండి. అలాంటి ఆశ్రమనివాసిని పరమపూజ్య మాతాజీవారియొక్క అమోఘమైన శాంతిసందేశం లోకానికి అందుతున్నది. ఆ శాంతిని అందుకున్న వారు ధన్యులు, వారియొక్క శాంతి ఆవల తీరం ఎంత దూరమో మనకు అంతు పొంతు దొరకదు. వారి వెంబడి ఉండి, వారిని సేవించి, వారి ఆశీర్వాదం పొందిన పుణ్యజీవులే మాతాజీ గురించి పూర్తిగా వ్రాయగలరు. నేను అసమర్థురాలను. అని తెలియజేయుటకు చింతిస్తూ... ఆ మాతాజీ కృపాకటాక్షం ఉంటే ఆ శాంతితీరాలను చేరి, శాంతిలో మునకలు వేయాలని, భక్తులందరు కూడా ఆ జగన్మాత కృపతో శాంతి తీరాలకు వెళ్ళి... శాంతిగా జీవించాలని కోరుకుంటూ...



విశాఖలోని కైలాసగిరిపై విశ్వశాంతిమందిరములో మాతాజీ

3 ఇతరుల దోషాలను చూచినట్లు తమ దోషాలను చూచుకోగలిగితే చెడు అనేది సమసిపోతుంది.

4. పగ తీరితే అప్పటికి మాత్రమే తృప్తిపడవచ్చును. కాని ఓర్పు అనేది ఎప్పటికి తృప్తిని ఇస్తుంది.

5. మనము పెద్ద వారము అయిన కొద్ది, మన తండ్రులు, తాతలు ఏమి తెలియని వారని అనుకుంటాము. కానీ మన కొడుకులు, మనవాళ్ళు కూడా మనలను గురించి అలాగే అనుకోవచ్చును అని గుర్తించాలి.

6. ఎదుటి వారు మనలను అర్థం చేసుకోలేకపోవడం మనకు అంతగా సంబంధం లేని విషయం. కాని మనం ఎదుటివారిని అర్థం చేసుకోలేకపోవటం పూర్తిగా మనకు సంబంధించిన విషయం.

7. బలహీనులకు తాత్కాలికంగా సహాయపడటమే కాకుండా వారు తమ కాళ్ళమీద తాము నిలబడగలిగేలా చూడాలి.

8. చిరుదీపిక వలే చిన్న సత్కార్యం కూడా వెలుగును ప్రసరింపజేస్తుంది.

పూజ్యమాతాజీ వారు ఇచ్చిన ఈ సందేశం అనేది నా జీవితంలో ఆధ్యాత్మికంగా ఇంకా బాగా ఎక్కువగా ఎదగడానికి ఒక వరప్రసాదంగా నాకు ఇచ్చారని నేను భావించుకుంటూ స్వీకరిస్తున్నాను. మన జీవితంలో పుట్టినరోజు అనేది ఉంటే చచ్చినరోజు అని కూడా తప్పనిసరిగా ఉండి తీరుతుంది. ప్రతి ఒక మనిషిలో పగ అనేది పొగతో కూడిన అగ్నిలాంటిది. ఈ పగ అనే అగ్గిఉంటే మనఃశాంతి అనేది ఉండదు. వజ్రాన్ని వజ్రంతో కోయాలి. అలాగే పగని పగతోనే జయించాలి. కాని దానివల్లన తాత్కాలికంగా మాత్రమే సుఖాన్ని అనుభవిస్తూ తృప్తిగా ఉంటాము. కాని నెమ్మది నెమ్మదిగా ఓర్పుతో ఆ పగని కాని సంతరించుకుంటూ ఆ ఓర్పుతోనే ఆ పగని జయిస్తే నిరంతరం జీవించి ఉన్నంత కాలము కూడా తృప్తిగా హాయిగా సుఖంగా జీవిస్తూ జీవితాన్ని గడపవచ్చును. మనము ఇతరుల గురించి ఏ విధంగా అనుకుంటున్నామో అదే విధంగా మనల్ని గురించి కూడా అనుకుంటున్నారని గుర్తించాలి. మన స్వార్థంకోసం మనము చూచుకోకూడదు. ఇతరుల బాగుకోసం మనము నిరంతరం చూడాలి. బలహీనులు అంటే పేదవా రని అర్థం. మనము పేదవారిని ఎంత మందిని ఆదరించామా అనేది ముఖ్యంకాదు. మనము ఆదరించిన పేదలలో ఎంతమంది, కనీసం ఒక్కరైన తన కాళ్ళమీద తాను నిలబడగలిగారా లేదా? అని చూచి, వాళ్ళ కాళ్ళమీద నిలబడేటట్లు మనము వాళ్ళని తయారుచేయాలి. ఎలాగైతే చిరుదీపిక సహాయం అలాగే మనము కూడా మనకు ఉన్నదానిలోనే ఉన్నంత వరకు మనః పూర్వకంగా, హృదయ పూర్వకంగా, నిఃస్వార్థంగా, భగవంతునికి మన శక్తిని అర్పిస్తూ ఏదో ఒక సత్కార్యం చేయాలి.''

ఈ విధంగా పూజ్యమాతాజీ ఇచ్చిన సందేశంలో ఎంతో ఆధ్యాత్మికతత్వం అనేది దాగి ఉన్నది. మహాత్ములకు సేవచేయడం అనేది ఎంతో దుర్లభమైనది.

మహాత్ములతో ఉన్న అనుభవాలను వ్రాయాలి అంటే అది మన మాటలవల్లనే అయ్యే పనికాదు. కనుక నాకు తెలిసిన దానిలో కొంతలోకొంత వ్రాశాను.

*చిక్కడు వ్రతముల, క్రతువుల,*

*చిక్కడు దానముల, శౌచ, శీల, తపములన్,*

*చిక్కడు యుక్తిని, భక్తిని*

*చిక్కిన క్రియ, నచ్యుతుండు సిద్ధము సుండీ!!* (భాగవతము 10స్కం)

వివిధ వ్రతములవలనగాని, యజ్ఞ యాగాదువలన గాని, దానధర్మాదులవలనగాని, జప తపాదులవలనగాని, వాదోపవాదాలవలనగాని పరమేశ్వరుడు లభించడు. పవిత్రమైన ప్రేమచేతనే భగవానుడు బంధింపబడునని భాగవతము తెలుపుచున్నది.

నిజమైన భక్తుల వందనం భగవంతునికి బంధనం. యశోదయొక్క అనన్యభక్తియే అందుకు నిదర్శనము. కృష్ణుడు మధుర వెళ్ళుచుండగా యశోదమ్మ "నాయనా! కృష్ణా నీవు మధుర వెళ్లుచున్నావు తిరిగివస్తావో రావో? రాజు వౌ తావో మహారాజు వౌతావో! నీ జాతకం ఎలావుందో ఏమో? నీవు చిన్నతనంలో మన్ను తిన్నావని వెన్న దొంగిలించినావని నిన్ను ఏమేమోఅన్నాను, తిట్టినాను, కొట్టినాను, రోటికి కట్టినాను. అవన్నీ మర్చిపో నాన్నా! ఎవరికీ చెప్పవద్దు. ఏది చెప్పినా పరవాలేదు కాని ఆరోటికి కట్టివేశానే అది మాత్రం ఎవరికీ చెప్పవద్దు అని అమ్మ అనగా, నేను అదే అందరికీ చెప్పివేస్తా నంటూ 'నేను నీ వాడి నైనందున కట్టివేశావు కాని అందరూ నన్ను కట్టివేయగలరా' అని భగవానుడు అన్నాడు. సాక్షాత్ భగవంతుని నోటినుండి వచ్చిన ఆ అమృతవాక్కులను విని ఉప్పొంగిన పుత్రవాత్సల్యంతో, పొంగి పొరలిన ప్రేమభావంతో యశోదమ్మ కళ్ళనిండా నీళ్లు పెట్టుకొంది. భగవానుడు వెళ్ళి ఆ తల్లి ఒళ్ళో కూర్చొన్నాడు. ఎవరైతే అనన్యభక్తితో భగవంతుని కొరకై కన్నీళ్లు పెట్టుకొంటారో వారి ఒడిలో భగవంతుడు కూర్చొంటాడు. బాహ్యమైన పన్నీరుకాదు, భక్తిభావభరితమైన కన్నీరు భగవంతునికి ప్రియం, ఏ చదువులు రాని యశోదమ్మకు అన్ని లోకాలను నోటిలో చూపించిన సాక్షాత్ భగవంతుని తన భక్తి అనే వందనంతో బంధనం చేసింది. దుర్యోధనుడు రారాజైయుండికూడా రాజసూయయాగంలో బాహ్యబలాల్తో భగవంతుని కట్టివేయలేకపోయాడు. అందువలన భావబలమే బలం, భక్తి బలమే బలం, భగవంతుడు మనం ఏమి యిస్తున్నామా అని చూడడు. ఏ భావంతో యిస్తున్నామా అని చూస్తాడు. 'పత్రం పుష్పం ఫలం తోయం' ఏదైనా సరే భక్తి శ్రద్ధలతో ఇచ్చింది పరమేశ్వరుడు ప్రీతితోస్వీకరిస్తాడు. శబరి అనన్యభక్తితో ఎంగిలిపండ్లు ఇస్తే, తిన్నాడు రాముడు. కుచేలుడు ముక్కిన అటుకులు ఇస్తే, మక్కువతో తిన్నాడు మాధవుడు. భావగ్రాహీ భగవానుడు, భావశుద్ధియే జ్ఞానసిద్ధి. అడ్రస్ సరిగా ఉంటే జాబు ఏడబ్బాలో వేసినా అసలువానికి చేరుతుంది. అలాగే భావం పవిత్రంగా ఉంటే భగవంతునికి చేరుతుంది. హృదయ పవిత్రత అన్నింటికంటె త్వరగా భగవంతునికి చేరుతుంది. అలాగే భావం పవిత్రంగా ఉంటే భగవంతునికి చేరుతుంది. హృదయ పవిత్రత అన్నింటికంటె ముఖ్యం. మనం డ్రస్ చూస్తాము కాని అడ్రస్ చూడము. అనన్యభక్తి లేకపోవుటే అన్ని అనర్థాలకు మూలకారణం.

సీ॥ ఏ నీ గుణంబులు కర్ణేంద్రియంబులు సోక
దేహ తాపంబులు దీరిపోవు
నే నీ శుభాకార మీక్షింప గన్నుల
కఖిలార్థలాంభంబు గలుగుచుండు
నే నీ లసన్నామ మే ప్రొద్దు భక్తితో
దడవిన బంధసంతతులు వాయు,

తే॥ నట్టి నీయందు నా చిత్త మనవరతము
నచ్చియున్నది నీ యాన నాన లేదు
కరుణ జూడుము కంసారి ఖలవిదారి!
శ్రీయుతాకార మాననీచిత్తచోర (భాగ. 10-170)

శ్రీశంకరులవారు తమ శివానందలహరిలో 'ఊడుగు గింజలు - తమ వృక్షమును, సూది - సూదంటురాతిని, పతివ్రత - తన భర్తను, తీగ - వృక్షమును, నది - సముద్రమును, పొందగోరినట్లు, నిర్మలమైన బుద్ధి - పశుపతియగు సదాశివునియందు ఆసక్తిగలదై యుండుటయే భక్తి యనబడును' అని నుడివి యున్నారు. అట్టి అనన్య భక్తియే, ముక్తికి మార్గము. పరమేశ్వరుడు మనందరికి అటువంటి అనన్యభక్తిని అకుంఠిత శక్తిని నిత్యనిరతిశయ స్వరూపానందాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

ఓమ్ తత్సత్ హరిః ఓమ్.

---

# శ్రీమాతాజీవారు ఓ మహాతపస్విని

- భీమశెట్టి కృష్ణారావు, విశాఖపట్నం

అప్యాయతతో, లోకకళ్యాణ దీక్షతో, మాతాజీ చేసే తపస్సు గణనీయము. వారి నోట పలికే ప్రతి వాక్యము ఓ మహత్తరమైన ఆశీర్వచనము. మాతాజీవారు నిండునూరేండ్లు జీవించి, ఇంకా ఎన్నో దివ్యకార్యములను సాధకులకు ప్రసాదిస్తారని ఆశిస్తూ, వారి 75వ జన్మదినం దివ్యంగా జరుగునట్లు చేయాలని ఆసర్వ దేవుళ్లను ప్రార్థిస్తున్నాను.

# అమృతమూర్తి - మాతాజీ

- రాగం రామపిచ్చయ్య
కార్యదర్శి,
శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘం,
గుంటూరు.

పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీ 75వ జన్మదినోత్సవ వేడుకలు 6-10-2005 నుండి 13-10-2005 వరకు జరుగనున్నవని తెలిసి బ్రహ్మానంద భరితుడనైతిని.

శ్రీశ్రీశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ బాల్యమునుండి శాంతిఆశ్రమములో పూజ్య శ్రీస్వామి ఓంకార్ గురుదేవుల దివ్యచరణసన్నిధిలో సేవలు గావించి, గురుదేవుల అనుగ్రహమునకు పాత్రురాలయిన మహనీయురాలు. అనేక శ్రమలకోర్చి శ్రీ శాంతిఆశ్రమనిర్మాణ, నిర్వహణ పురోభివృద్ధికి అహరహము కృషిచేసిన, చేయుచున్న పుణ్యమూర్తి, ఆశ్రమమునుండి వెలువడుచున్న మాసపత్రికలు 'శాంతి', 'పీస్'లను సమర్థవంతముగా నిర్వహించుచూ సమస్త జనులను ఆధ్యాత్మిక పథగాములుగా మలచుచున్న మహానుభావురాలు. అనాథ బాలబాలికలకు విద్యను ఉచితముగా బోధించుచు వారికి కావలసిన అన్ని వసతులను సమకూర్చుచున్న కరుణామూర్తి. వృద్ధులకు, సాధకులకు, ఆశ్రమములో వసతులు కల్పించి, వారిని ఆదరించుచున్న అమృతమూర్తి. అనేకమంది సాధుపుంగవులను, సంత్‌మహాత్ములను, ఆశ్రమమునకు ఆహ్వానించి, ఆశ్రమవాసులకే గాక భక్తకోటికి కూడ ఆ మహనీయుల దర్శన, ప్రవచనశ్రవణ భాగ్యమును కల్పించిన ధన్యాత్మురాలు. పూజ్య గురుదేవులతో శ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ శ్రీరామ నామ క్షేత్రమునకు పలుమారులు విచ్చేసి, తమసాన్నిధ్యముతో క్షేత్రమునకే పవిత్రతను కలుగజేసిన పావనమూర్తి. మా పితృదేవులు శ్రీరాగం ఆంజనేయులు గారితో భక్తితో మెలగి, వారి బిడ్డలమైన మా యెడల అపారమైన ప్రేమను వర్షింప జేయుచున్న వాత్సల్యమూర్తి. అట్టి త్యాగమయి, పూజ్య జ్ఞానేశ్వరీ మాతాజీ 75వ జన్మదినోత్సవ వేడుకలు శ్రీరామానుగ్రహమువలన పూజ్య శ్రీస్వామి ఓంకార్ మహారాజ్ గురుదేవుల దివ్యఆశీస్సులవలన అత్యంత వైభవముగా జరుగగలవనియు, శ్రీ మాతాజీవారికి శతాధికవత్సరములు ఆయుర్దాయము నొసంగి శాంతి సందేశమును విశ్వవ్యాప్తముగా ప్రసారముగావించి, సకల జనులు సుఖ శాంతులతో తులతూగునట్లు చేయవలయునని భగవానుని ప్రార్థించుచున్నాము.

ఈ ప్రపంచము నాగృహము. అందుండే ప్రజలందరూ నా సోదర సోదరీ స్వరూపులు. వారిని ప్రేమించి, సేవించి, వారికి సహాయము చేయుటయే నా మతము.

కాలమనెడి సర్పము మృత్యువనెడి నోటిని తెరచి
స్వార్థపరులను - సోమరులను మ్రింగుటకు వేచి యున్నది.

- శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి

శ్రీమాతా జ్ఞానేశ్వరి వారు ఆశ్రమానికి, గురువుకు, గురు రూపమైన ఇతర సాధువులకూ, భక్తులకూ చేసిన సేవలను భక్తలోకం గుర్తించి, ఆమె చూపిన మార్గంలో నడచి, ధన్యత పొందగలరు. ఆమె సేవలు ఆశ్రమవాసులకు గీటురాయి. సమస్తమైన ఆశ్రమవాసులు ఆమెయొక్క సేవాతత్పరతను గ్రహించెదరుగాక, "గురుసేవలో పరిపూర్ణతను సాధించిన శిష్యాగ్రణి శ్రీమాతాజ్ఞానేశ్వరి" అని మా విశ్వాసం.

అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడైన జగద్గురు శ్రీదత్తాత్రేయస్వామివారు కృపతో శ్రీమాతా జ్ఞానేశ్వరివారికి ఆయురారోగ్యములను అనుగ్రహించెదరుగాక.

సమస్తమైన ఆశ్రమవాసు లందరికీ ఆశీస్సులు.





సద్గురు శిష్యులు
శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి
జ్ఞానేశ్వరీమాతలు

# నే నెరిగిన మాతాజీ

- గొల్లపూడి నాగేశ్వరరావు, గొల్లప్రోలు

పూజ్యమాతాజీ చాలా గొప్పవారు, చాల సహనము, శాంతియు గలవారు. నిరాడంబరజీవి. ప్రాపంచికసుఖాలు, వస్తువులయందు అభిలాష, వాంఛ లేనివారు.

1982వ సంవత్సరములో భగవంతునిదయవలన, శ్రీ సి.హెచ్.యు.రాజు గారి ద్వారా ఆశ్రమం దర్శించుటజరిగినది. అప్పటి నుండి ఆశ్రమానికి వెళ్లివస్తూ ఉండేవాడిని. 1983వ సంవత్సరంలో ఓంకారమందిర నిర్మాణములో శ్రీరాజు గారు చెప్పిన పనులు చూచుటకు అచ్చట ఉండుటవలన పూజ్యమాతాజీవారి, పూజ్య శాంతమ్మగారి పరిచయభాగ్యం కలిగినది. అప్పటినుండి ఆ ఇద్దరి ఆదరణను పొందిన అదృష్టవంతుడను. 1986లో పూజ్య శాంతమ్మగారు దేహం చాలించినారు. పూజ్యమాతాజీవారు నన్ను ఎంతో అభిమానముతో వారి కూడా నన్ను తీసుకొనివెళ్లుట, అన్ని విషయములు నాతోచెప్పి నన్ను ఎంతో బాగా చూశారు. వారి గురించి వ్రాయవలెనంటే పెద్ద గ్రంథము తయారు అగును. కావున నాకు తెలిసిన విషయములలో కొన్ని విషయములను మాత్రమే వ్రాయుచున్నాను.

పూజ్యమాతాజీ ఎప్పుడును ఎవరిని గురించి ఇతరులతోచెప్పుట నేను చూడలేదు. అవసరమైన వారినే కబురుపెట్టి అడిగేవారు.

వారి సోదరి పూజ్య శాంతమ్మగారు దేహత్యాగముచేసినపుడు చలించలేదు. ఆశ్రమ భక్తురాలు ఫ్రాన్సుదేశస్థురాలు సోదరి సుశీల కాలం చేస్తే కంటతడిబెట్టినారు.

ఒక పర్యాయం కోటగిరి ఆశ్రమములో ఉన్నప్పుడు 30కిలో మీటర్లు దూరములో ఉన్న రంగనాథస్వామి మందిరం దర్శించుటకు వెళ్ళినాము. సుమారు ఉ.9-30ని.లకు వ్యాను దిగుతూ ఉండగా పూజ్యమాతాజీవారు కాలు జారి పడినారు. లేవలేకపోయి నారు. నేను, పూజ్య రంగరామానుజ జీయరుస్వామి వారు కలసి వ్యానులో పడుకోబెట్టినాము. అచ్చట నుంచి మెట్లు ఎక్కి గుడి దర్శించవలసియున్నది. భక్తులు అందరూ తిరిగి వెళ్ళిపోవుటకు నిశ్చయించుకున్నాము. కాని పూజ్యమాతాజీ ఒప్పుకొనలేదు. దర్శించి రమ్మనమని చెప్పినారు. నేను, డ్రయివరు, పూజ్యమాతాజీ మాత్రం వ్యానులో ఉన్నాము. అచ్చటనుండి మెట్లు ఎక్కి భక్తులు మందిరాన్ని దర్శించి సా.3.00గం.లకు తిరిగి వచ్చినారు. వారు వచ్చిన తర్వాత ఫలహారములుచేసి, బయలుదేరి, కోటగిరి హాస్పటలకు 5 గంటలకు చేరి, ఎక్స్రే తీయించగా కాలు విరిగినది అని చెప్పి కట్టువేసినారు. అంతవరకు సహనంగా అలాగునే ఉన్నారు గాని, పైకి ఏమీ వారి బాధను చెప్పలేదు. ఎంత సహనమో ఆలోచించవలెను. ఒక నెల రోజులు కోటగిరి హాస్పటలో ఉన్నాము.

ఒక పర్యాయం 3 రోజులు కరెంటు లేక వంటశాలలో చాలా ఇబ్బంది అయినది. జనరేటరు వేయించుటకు ఆర్థిక సమస్య అడ్డువచ్చినది. తరువాత ఒక పర్యాయము పూజ్యమాతాజీ వారితో హైదరాబాద్ వెళ్లగా, అచ్చట భక్తులు ఉదార స్వభావులు, లేటు రతన్‌లాల్‌గారి భార్య శ్రీమతి పుష్పవారు ఆశ్రమమునకు

తీసుకొని వచ్చి ఆశ్రమం గేటు వద్ద సత్రం వద్ద వదలివేసి వెళ్ళిపోయినారు. ఈ విషయము పూజ్యమాతాజీ వారికి తెలిసి, క్రిందకు వచ్చి, ఆవిడను ఒక గదిలో మంచంవేయించి పడుకోబెట్టి ఒక మనిషిని చూడమని అప్పజెప్పినారు. తర్వాత కొద్దిరోజులుండి ఆమె కాలంచేసినది. వారి అల్లునికి కబురు పంపగా రాలేదు. ఆశ్రమము వారే దహన క్రియలు జరిపించినారు.10వ రోజున గంగాభవానీ గారి ఆత్మశాంతి కోరుతూ, పూజ్యమాతాజీ గారే భోజనాలు పెట్టించినారు. 'మోసంచేసినా దస్తావేజులు తీసుకొన్నారు అనినా' ఆమె ఆత్మ శాంతికోరుతూ భోజనములు పెట్టించిన పూజ్యమాతాజీవారి హృదయం ఎటువంటిదో గ్రహించగలరు.

ఒక పర్యాయం బెంగుళూరు ఆశ్రమభక్తులు గృహమునకు వెళ్లినారు. వారు భగవాన్ సత్యసాయిభక్తులు. ఒక రోజు భగవాన్ దర్శనమునకు వెళ్లగా సత్యసాయిబాబా పూజ్యమాతాజీ వార్ని చూచి, ఇంటర్వ్యూ యిచ్చినారు. వారితో మేము గూడా వెళ్లినాము. సుమారు 1 గంటపాటు బాబా వారు చాలా బాగా మాట్లాడి, పూజ్యమాతాజీ వారికి బట్టలు, సొమ్ముతో ఒక కవరును ఇచ్చి, సత్కరించినారు.

పూజ్యమాతాజీ వారికి వారి పూర్వీకుల ద్వారా సంక్రమించిన, కొమరిగిరిలో నున్న భూమిని అమ్మివేయగా వచ్చిన సొమ్ములో 50 వేలు మాత్రం గొల్లప్రోలు పోష్టాఫీసులో నెల నెల వడ్డీ వచ్చే పద్ధతిని వేసి, ఆ డబ్బుతోవారి అవసరములను గడిపెదరు. ఆఫీసులో నుంచి తీసుకోరు. మిగిలిన సొమ్ము వారి పూర్వాశ్రమసోదరియొక్క పిల్లలకు ఇచ్చి వేసినారు.

1982 నుంచి శ్రీరాజు గారు నాకు అన్ని విషయములు చెప్పుటవలన, నేను ఎక్కువ ఆఫీసులో ఉండుటవలన, చాలా విషయములు తెలుసు. 1982 పూజ్య ఓంకార స్వామివారు సిద్ధి పొందుసరికి ఆశ్రమ ఆర్థికపరిస్థితి చాలా తక్కువగా ఉండేడిది. పూజ్యమాతాజీ పీఠాధిపతులు అయిన తర్వాతే దిన దినానికి ఆర్థిక పరిస్థితి ఎంతో వృద్ధి అయినది. ఇప్పుడు ఉన్న పెద్ద భవనము అన్నియు (ఒక రామతీర్థ కళాశాల తప్ప) పూజ్యమాతాజీవారి ఆధ్వర్యములో తయారుఅయినవే. అలాగునే విశాఖపట్నం బ్రాంచి, కోటగిరి బ్రాంచి 1982 తర్వాత ఎంతో వృద్ధి అయినవి. పూజ్యమాతాజీ వారికి అమృతోత్సవము జరుగుట ఆనందము. భగవంతుడు పూజ్యమాతాజీవారికి ఇంకా ఎక్కువ ఆయుస్సును ఇచ్చి ఆశ్రమము ఇంకా ఎక్కువ అభివృద్ధి కావలెనని, పూజ్యమాతాజీ వారి సమక్షములో శతజయంతిఉత్సవములు జరగవలెనని భగుంతునికోరి ప్రార్థించుతూ ఉన్నాను.

*హరిః ఓం*

> భగవత్సన్నిధి ననుభవించుటకు ఈ క్షణమే మనది.
>
> \- శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి

ఆడేవారు. మమ్ములను ఆడుకోమని, సుశీలగార్కి మెడిటేషన్ వివరాలు చెప్పుతూ ఇద్దరు ధ్యాననిమగ్నులై ఉండేవారు, అక్కడ ప్రదేశం చాలా బాగుంటుంది. పచ్చటి కొండలు అందమైన పూల తోటలు, పండ్లు ఉంటాయి. అక్కడ ప్రదేశం ప్రశాంతముగా చల్లగా చాలా అద్భుతముగా ఉంటుంది. 'అమ్మా! ఆ పూలు ఎంత బాగున్నాయో ఈ పండ్లు ఎంత రుచిగా ఉన్నాయో?' అంటే, అమ్మ అనేవారు 'ఇది అంతా ప్రకృతి సృష్టియే. దీనిని సృష్టించిన భగవంతుడు ఇంకెంత అందముగా ఉంటాడో?' అనేవారు అప్పుడు మాకు ఏమి అర్థమైయేదికాదు. అప్పటినుండి ఇప్పటి వరకు కూడా సృష్టిలో ఉన్న ప్రతి దాంట్లో భగవంతుడు ఉన్నాడని వ్యక్తము చేస్తూనే ఉన్నారు. అజ్ఞానములో కూరుకుపోయి ఉన్నాము కాబట్టి ఇప్పటికీ తెలుసుకోలేక పోతున్నాము.

మాతాజీకి నేను అంటే చాలా ఇష్టమని గర్వపడేదాన్ని కాని, అమ్మకు అందరూ సమానమే, అమ్మ దగ్గరకు వచ్చిన వారందర్ని సాదరంగా పలకరించడం, వారి కష్ట సుఖాలను ఓపిగ్గా వినడం. వారి సమస్యలను తన సమస్యలుగా భావించేవారు, వాటి పరిష్కారానికై ఇలా చేస్తే బాగుంటుంది, అలా చేస్తే బాగుంటుందని అన్ని కోణాలనుండి ఆలోచించి, చక్కటి సలహాలు ఇస్తూ ఉంటారు. ఎప్పుడైనా ఆశ్రమమునకు వచ్చిన భక్తులు ఒక నెల లేదా ఒక వారం ఉండాలనుకొని వచ్చినవారు (ఏ రోజైనా) ఏ కారణం చేతనైనా స్వామిజీ మందిరమునకు రాకపోయినట్లైతే, అమ్మయే స్వయంగా వెళ్ళి, వాళ్ళ యోగక్షేమాలు తెలుసుకొని వస్తారు. నేను ఒకసారి అమ్మతో అన్నాను 'అమ్మా మీరెందుకు వాళ్ళ రూమ్‌కి వెళ్ళి పలకరిస్తారు? మాకు చెప్పితే మేము వెళ్ళి తెలుసుకొంటాము కదా!' అంటే 'అందులో తప్పు ఏముంది? మనం చూడకపోతే ఎవరు చూస్తారు'? అనేవారు. శరణాగతి భావంతో భక్తుని పిలుపుకి భగవంతుడు దగ్గరకు వస్తాడు. ప్రహ్లాదుని చరిత్ర మనకు తెలిసినదే కదా! ఎన్ని కష్టములు వచ్చినా ప్రహ్లాదుడు ఆ భగవంతుణ్ణే శరణు వేడుకొన్నాడు కాబట్టి, రక్షించినాడు, అమ్మను నమ్ముకున్నవారిని గురించి అమ్మ ఎక్కువగా ఆలోచిస్తారు. ఎప్పుడైనా మే మందరము కాకినాడ వెళ్ళి సాయంత్రం తిరిగి వస్తామని చెప్పితే మేము వచ్చే వరకు మాకోసం ఎదురుచూస్తునే ఉండేవారు. మేము వచ్చి భోజనం పూర్తి అయిన తరువాత అమ్మ రూమ్‌కి వెళ్ళేవారు. ఇటువంటివి ఎన్నో నా అనుభవంలో జరుగుతూనే ఉన్నాయి. అమ్మ అలా ఎదురు చూడనవసరం లేదు. కాని అమ్మ ప్రేమ ఎంత అపారమైనదో? ఎప్పుడైనా ఉత్తరం వ్రాస్తే, దానికి వెంటనే రిప్లైయ్ ఇస్తారు. చివరకు చిన్న పిల్లలు వ్రాసినా! ఎంత తీరిక లేకపోయినా ఎన్ని కార్యక్రమాలలో ఉన్నా, వెంటనే రిప్లైయ్ ఇస్తారు. మాతాజీ ఒక్క నిముషము కూడా వృథా చేయరు. మాకు కూడా ఎప్పుడు చెప్పుతూ ఉండేవారు, కాలంపోతే తిరిగి రాదు. కాబట్టి దానిని సద్వినియోగము చేసుకోవాలి. ఓంకార స్వామిజీ చెప్పిన సందేశంలోని ఒక వాక్యం ఇది.

'ఆశ్రమాభివృద్ధికై చేయు ప్రయత్నాలలో, నాలో ఇంకను కొద్దిపాటి అహంకారం ఉంటుంది గాని, జ్ఞానేశ్వరి మాత్రము నిరంతరం, నిస్వార్థం, నిరహంకారంతో వర్తించుట న న్నాశ్చర్యచకితుణ్ణి చేసింద'ని స్వామిజీయే ఆమె జన్మదినోత్సవ సంధర్భములో వెల్లడించారట. ఒక మహాత్ముడిని మహాత్ముడు మాత్రమే అర్థం చేసుకోగలరని దీనినిబట్టి మనకు తెలుస్తుంది.

అమ్మలోని ప్రేమను, కరుణను ఏ విధంగా వర్ణించాలో నా మాటలలో చెప్పలేను. నిండు పౌర్ణమినాడు చంద్రుడుని చూసి ఆనందిస్తాము, అనుభవిస్తాము కాని, దానిని వర్ణించలేము, అలాగే అమ్మ సన్నిధిలో ఉండి, అనుభవించిన ప్రతివారికి అమ్మప్రేమ విదితమే.

# మాతాజీ జ్ఞానేశ్వరి - అత్యాశ్రమి

- శ్రీ విచారస్వరూపానంద స్వామిని, శాంతిఆశ్రమము, తోటపల్లి.

ఓం శ్రీ సద్గురు పరబ్రహ్మణే నమః

పూజ్య మాతాజీ జ్ఞానస్వరూపిణి, జ్ఞానేశ్వరి. జ్ఞానదాత్రి. సదా మౌనస్థితిలో ఉండు నియమశీలి. మౌనస్థితిలో శ్రీరమణమహర్షిని తలపించుచుందురు. ఆమె మహాయోగిని. ఎల్లప్పుడు ఆత్మనిష్ఠలోనే ఉందురు. అహంకారరహితురాలు. అంతర్ముఖ సాధకురాలు. గుణాతీతురాలు. హర్షామర్షములకు అతీతురాలు. స్థిత ప్రజ్ఞురాలు. ఈ స్థితి ఆమెయందు తైలధారవలె నిరంతరముగ ప్రకాశించుచుండును.

మాతాజీలో నేను తరచుగా పూజ్యశ్రీ ఓంకార స్వామివారిని దర్శిస్తూ ఉంటాను. ఓంకార భగవానులు అత్యాశ్రమి. 1) బ్రహ్మచర్యము, 2) గార్హస్థ్యము, 3) వానప్రస్థము, 4) సన్యాసము అను నాలుగు ఆశ్రమములలో ఒక్కొక్కదానికి కొన్నికొన్ని నియమములను శాస్త్రములు ఘోషించినవి. ఆయా ఆశ్రమములకు చెందినవారు ఆయా నియమములను తప్పక పాటింపవలసి ఉండును. సామాన్యులకు ఈ నియమము వర్తించును. సాధనదశలో అత్యున్నత స్థితికి (స్థితప్రజ్ఞస్థితికి) చేరిన మహాత్ములకు ఈ ఆశ్రమ నియమవ్యవస్థతో పనిలేదు. అట్టివారిని అత్యాశ్రములు అందురు. శ్రీ ఓంకార భగవానులును, మన మాతాజీ జ్ఞానేశ్వరియును ఇట్టి స్థితికి చేరిఉండుటవలన వీరిని అత్యాశ్రములు అనవలెను.

మాతాజీ గుణాతీతురాలు. కర్మకాండములకు దూరముగా ఉందురు. మాతాజీలో అహంకారమనేది ఏ కోశములోను కనబడదు. ఓంకారగురుదేవులు శ్రీ మేధాదక్షిణామూర్తి అవతారముగా నేను భావింతును. ఆ దక్షిణామూర్తియొక్క జ్ఞానశక్తినే నేను జ్ఞానేశ్వరీమాతగా భావిస్తాను.

ఆమె జీవిత విధానమే సాధకులమైన మన కందరికీ మార్గదర్శకము. ఆ జీవిత విధానమే ఆమె మన కందించు ఉపదేశము. కనుక ఆమె ఉపదేశములను విని, జీవితములో అమలుపరచి తరింతుముగాక! మనను, మన ఆత్మలనూ ఉద్ధరించు ఇతోధికమైన ఉపదేశములను మాతాజీ మనకు అందించుటకై కావలసిన శతాయుర్దాయమును, పూజ్య గురుదేవులును, పరిపూర్ణ పరబ్రహ్మమును ఆమెకు సదా అనుగ్రహింతురుగాక!

భగవంతుని నామమే సదా రక్షాకవచము - శక్తి కలిగినది.

భూమిమీద కష్టములు భగవంతుని యొక్క అనుగ్రహ వర్షబిందువులు.

వాటిని ఆనందముతో అనుభవించుము.

- శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి

శ్రీమాతా జ్ఞానేశ్వరీ అమృతోత్సవ సమయమున
పరమగురువుల్, పార్వతీ పరమేశ్వరుల్
దివ్యకృపా దృష్టితో, ఆయుః, ఆరోగ్యముల
నిచ్చి సదా రక్షింతురుగాక !

ఓంశాంతిః శాంతిః, శాంతిః



జ్ఞానమే మూర్తీభవించిన పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీమాత

# అమ్మదీవెన గీతం

- శ్రీ యాసరపు సత్యన్నారాయణ
శ్రీశాంతిఆశ్రమం

చ॥ అమ్మలకు అమ్మ శ్రీశాంతిఆశ్రమంలో
అందరిని బ్రోచుటకు వెలసిన తల్లి మా కల్పవల్లి ॥ అమ్మ ॥

చ॥ ఆశ్రయించువారల ఆదరించును అమ్మ
అందరి నొకరీతిగా ఆ తల్లిగాంచు
అమ్మవలె ఆయమ్మ మమకారమే జూపు
అమ్మకరుణే కరుణ ఆమె చల్లనినీడ ॥ అమ్మ ॥

చ॥ పున్నమి చంద్రుని కాంతి మాయమ్మ
వెన్నెలలె వెదజల్లు ఆ తల్లిమనసు
సాధు సజ్జనులంటే అమితానందం
సాధకులకు ఆ తల్లి సాయమై యుండు ॥ అమ్మ ॥

చ॥ నీడలేని వారికి నీడయై నిలచుచు
ఆర్తులైనవారి నెల్ల ఆదుకొను ఆ తల్లి
నింగినున్న దేవత నేల నుదయించె
అన్న రీతిగ నుండు ఆ తల్లి హృదయము ॥ అమ్మ ॥

దేవియై నిత్యము దర్శనమీయగా
ధన్యులై భక్తులు తరియించుచుంద్రు
అమ్మ దీవెనలే అందుకొనరారండి
అమ్మ ఆశీస్సులే అద్భుతములండి ॥ అమ్మ ॥

*ఓం ఓం ఓం*

శరీరాకృతి గల 'స్వామి' ఎన్నడును లేరు. 'ఓంకారము' మీలో ఎల్లప్పడూ ప్రకాశించు చున్నది.
భగవంతుడు సృష్టిలో అంతట ప్రకాశించుచుండగా ఆయనను లోపల వెదకనేల?
భగవత్సాక్షాత్కారమును ఇప్పడే - ఇచ్చటనే పొందుము.

- శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి

# జీవితమే - ఒక అన్వేషణ

- ఒక సత్యాన్వేషి, ఆశ్రమశ్రేయోభిలాషి.

సృష్టిచక్రములో దిగివచ్చిన ప్రతిజీవి, జీవపరిణామదశలలో, పరిణతి చెందుతూ, కాలచక్ర ప్రభావమునకు లోనయి, సహజంగానే తాను ఎవరు? ఎచ్చటినుండి దిగివచ్చినట్లు? తన కర్తవ్యం ఏమిటి? అనే జిజ్ఞాస కల్గి ఉండును.

ఈ తపన, లేక అన్వేషణ - బ్రహ్మాదిదేవతలు మొదలు, జన్మించిన ప్రతి జీవరాశియందు, యుగయుగాలుగా, జరుగుచూనే ఉన్నది. ఈ తపన లేక అన్వేషణ - తనను తెలుసుకొనుటకే యని తెలియవలెను. వేదమునందు దర్శించి, చెప్పబడినట్లుగా, తాను కూడా తమలో చైతన్యము లేక పరబ్రహ్మము యొక్క అంశ ఉన్నట్లుగా తెలుసుకొనును.

ఈ పరబ్రహ్మమునకు, పుట్టుక లేదుగాని, పుట్టవలెనని కోరికగల్గుట - ప్రకృతిగా చెప్పబడినది. ఇదియే ప్రకృతిపుట్టుక. ఇది వ్యక్తస్థితిలోనికి దిగివచ్చుటయే - ఋతము లేక సత్యము అని చెప్పబడినది (తత్-సత్) సమస్త సృష్టికి ఇదియే బీజము. దీనియందు, సృష్టి సమస్తమునకు కావలసిన 'తెలివి' యిమిడి యున్నది. ఈ వెలుగు (తెలివి) నుండి తపస్సు పుట్టినది. తపస్సు అనగా తీవ్రమైన కోరిక లేక తపన. దీని నుంచియే 'నేనున్నాను' అనే జిజ్ఞాస పుట్టినది.

ఈ అంతర్యామి ప్రజ్ఞ, త్రిగుణాత్మకమయిన భౌతిక శరీరమునందు, వ్యక్తరూపుడై దిగివచ్చుటచే, తనకు జన్మతః సంక్రమించిన తపన లేక అన్వేషణాజిజ్ఞాస, ప్రకృతిపరమైన పరిధిలో బంధింపబడినది. మరపునకు గురి అయినది. అంతేకాదు, జీవాత్మప్రజ్ఞ, పరమాత్మ చైతన్యమునకు దూరమయినది. తనయందలి అన్వేషణాజిజ్ఞాస, అంతర్ముఖమునకు బదులుగా, బహిర్ముఖమయినది. ప్రాపంచిక విషయములందు వర్తించుచూ సంసారచక్రమునందు బందీఅయినది.

ఇట్టి స్థితి, పరిస్థితి, అవస్థితిలో చిక్కుపడిన జీవాత్మకు మరల - తనను తాను తెలుసుకొనుటకు కావలసిన పవిత్ర ప్రదేశము, ప్రేరణ, స్ఫూర్తి, వాతావరణము అందించుటకు భారతీయ ఆధ్యాత్మిక జీవన విధానమునందు, అనేక మార్గములు మన ఋషిపరంపరచే సూచింపబడినవి.

అటువంటి మహత్తరమైన ఏర్పాటే, పరమగురువు, తపస్వి, జీవన్ముక్తుడు అయిన శ్రీశ్రీశ్రీ ఓంకార స్వామివారు ఆంధ్రరాష్ట్రమునందు శ్రీ శాంతి ఆశ్రమముద్వారా 88 (1917) సంవత్సరముల క్రితమే తెలుగుజాతికి కలుగజేసిరి. వారు కారణజన్ములు. భారతదేశమునందు 19వ శతాబ్దము ఆఖరిలో (1895) అవతరించిన మహాత్ములలో వీరు ప్రసిద్ధులు. ఆత్మవిశ్వాసంతో తనకు తానుగా దీక్షబూని జ్ఞానార్థియై, నిష్కామసేవ,ధ్యానము, మౌనములనే సాధనసంపత్తినిచేబట్టి, ఆత్మసాక్షాత్కారం పొందిన తపోనిధి. వీరిసాధన దత్తాత్రేయసాంప్రదాయ మార్గమున సాగినట్లుగా భావన. స్వయంబోధక శక్తితో ఆరుసంవత్సరములు మౌనవ్రతము ఆచరించి, జ్ఞానమును సిద్ధింపచేసికొనినతపస్వి. సర్వమానవ కళ్యాణము, సర్వమతసమన్వయము, ప్రపంచశాంతి, అనే మహోన్నత

పరహితములై పరస్పరసహకారంతో చేసుకొనుట యజ్ఞార్థకర్మయగును. ఈ నిష్కామకర్మ మానవుని గత జన్మల కర్మ ఫలితమును క్షాళన చేసి, పవిత్రీకరించి, త్రిగుణాత్మకమైన స్వభావమును అధిగమించుటకు సహకరించును. తన కర్మలకు తానే కర్తగానున్న మానవుడు, తన కర్మబంధమునుండి విముక్తి పొందుటకు కేవలం నిష్కామ కర్మమార్గ మొక్కటే పరిష్కారమని గ్రహించవలెను. జీవితాంతము ఆచరించవలెను.

ధ్యానం : అష్టాంగయోగ మార్గమునందు సాధకుడు తనను తాను తెలుసుకొనుటకు చేయు ప్రయత్నములో ధ్యానము విశిష్టమైన అంగము. ఇందు సాధకుడు శుచియైన ప్రదేశమున, స్థిరమైన ఆసనమున కూర్చొని, శరీరమందు బిగింపు లేకుండా చూసుకొనవలెను. నేత్రము లఘుమాత్రముగా మూసుకొని ఉచ్ఛ్వాస నిఃశ్వాసములను మనస్సుతో గమనించుచూ హృదయమందలి ప్రాణస్పందనను కూడా గమనించి, ఈ మూడునూ ఒకదానియందు మరొకటి లయమగునట్లు భావనచేసి ఊర్ధ్వముఖముగా భ్రూమధ్యమున నిలిపి తన ఇష్టదైవము లేక గురువు లేక వెలుగునందు ధ్యానము చేయవలెను. ఈ అభ్యాసము ఒకే చోటున ఒకే సమయమునకు క్రమబద్ధముగా అనునిత్యము చేయగలరు. ఈ సాధనలో మనస్సు, శ్వాస, ప్రాణస్పందన కలసి బుద్ధియందు లయమగును. అష్టాంగయోగమందు ఈ స్థితి, సాధన గమ్యమునకు చేర్పువుగానున్న స్థితి.

మౌనము : మౌనమనగా మనస్సు ఇంద్రియములను అంతర్ముఖము గావించి 'ఆత్మ' అనే వెలుగును అన్వేషించుట. వెలుగు, శబ్దముల పుట్టుక స్థానము నిశ్శబ్దము. దానిని మౌనము వహించిన మనస్సుచే వెతుకవలెను. ఈ అన్వేషణలో మనస్సు వెలుగుతోను, నాదముతోను నిరంతర సంబంధమేర్పరచు కొనును. అది కారణముగా మౌనమున నాదమును వినిపించుట, వెలుగు రూపములు కన్పించుట జరుగు చుండును. ఈ మార్గమున మనస్సు, బుద్ధి లోకము చేరగలదు. శ్వాస మార్గమున ఇంకనూ లోతులలో అన్వేషణ గావించుము. సూక్ష్మలోకములు కూడా ప్రవేశించి సమస్తమును అవగతమగును. శాంతిని, ప్రశాంతిని కూడా కగులజేయును. మౌనము, ధ్యానము పరస్పర సహకారములుగా ఉండి సాధకుడు గమ్యము చేరుటకు తోడ్పడును.

పూజ్యశ్రీ మాతాజీగారికి 75వ జన్మదిన శుభాకాంక్షలు. శ్రీ స్వామి ఆశీస్సులు, దైవానుగ్రహము సదా ప్రసరించుగాక! పరిపూర్ణ ఆయుష్షు (120 సంవత్సరములు) ఆరోగ్యము, ఐశ్వర్యము కలుగుగాక!

ఈ సందర్భమున ఆశ్రమ భక్తులకు, ఆశ్రమ శ్రేయోభిలాషులకు, ఆశ్రమ వాసులకు, ఆశ్రమ యాజమాన్య సభ్యులకు, కార్యకర్తలకు ఒక వినతి. ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకొరకై అపూర్వమైన ఈ ఆశ్రమాన్ని స్థాపించి, అర్హు లందరికీ ఆశ్రయమిచ్చి, సాధన పరంగా వసతులు, అవకాశము కల్పించిన పూజ్యశ్రీ ఓంకార స్వామి, శ్రీమాతాజీలకు కృతజ్ఞతగా జన్మదిన కానుకగా ఆశ్రమపురోభివృద్ధికి తమవంతు సేవనందించి, సహకరించి భక్తిశ్రద్ధలతో, వినయ విధేయతలతో సాధన చేసుకొనగలమని వాగ్దానము చేయుట మన కర్తవ్యము కదా!? అందరమూ జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయం.

మానవజన్మ దుర్లభము. ఆధ్యాత్మిక చింతన కలుగుట దైవానుగ్రహము. సాధనపరంగా ఇటువంటి ఆశ్రమ ఏర్పాటు లభించుట అదృష్టము. అందువలన మనందరి వాగ్దానమే జన్మదినకానుకగా సమర్పించు కొనుటకు సంసిద్ధులు కావలసినదిగా ప్రార్థన.

# ది. 13.10.2005న శ్రీ జ్ఞానేశ్వరీమాతాజీ జన్మదిన సందర్భముగా సమర్పించిన పంచరత్నములు

రచన : టి.చినభూలోకం, కుమారప్రియం

1) తే॥ జ్ఞాన ఈశ్వరి నీవెగా జ్ఞానమందు
సృష్టి యంతయు నీవుంటి సూక్ష్మముగను
సృష్టి కవ్వల నుందువు చోద్యముగను
నీవు కానిది లే దెందు నిఖిలమందు

2) తే॥ శాంతిఆశ్రమమందున చక్కగాను
అన్నపూర్ణమ్మవై ఉందు వనవరతము
భక్త జనులకు నెప్పుడు బాధలేక
గాంచుచుందువు నెప్పుడు గరుణతోడ

3) తే॥ మాత మాత యంచు మమతతో బిలువగా
ఆదుకొందువమ్మ అనవరతము
చింతవలదటంచు చిరునవ్వుతోడను
బుజ్జగింతువమ్మ బుధులు మెచ్చ

4) తే॥ నిన్నుగాచును మాతరో నీలకంఠు
డద్రిసుతయును గాచు నిన్ గరుణతోడ
వాణిగాచును మాతరో వందనంబు
బ్రహ్మ గాచును మాతరో భద్రముగను

5) తే॥ ముక్తి గోరెడి నరునకు ముదముతోడ
ఆదుకొందువు మాతరో ఆర్తితోడ
విష్ణు డోమును నిన్ను నో విమలచరిత
రమయు గాచును మాతరో రమ్యముగను

6) తే॥ ఛంద స్సెరుగనివాడను
అందంబుగ గవిత వ్రాయ నలవియె నాకున్?
ఛంద స్సెరిగిన బెద్దలు
అందంబుగ దిద్దు డనుచు నభ్యర్థింతున్
సర్వే జనా స్సుఖినో భవంతు
లోకా స్సమస్తా స్సుఖినో భవంతు

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః



సంగీత సాధనలో మాతాజీ



శ్రీ ఆత్మారామ్‌గారి కుటుంబ సభ్యులతో
శ్రీ ఓంకారస్వామి మరియు మాతాజీ





పూజ్య శ్రీ గురుదేవులు శ్రీ ఓంకార స్వామితో
పూజ్య మాతాజీ



సోదరి శాంతితో
మాతాజీ

# మనసులోని మాట

- పి. మాలతీదేవి, శాంతిఆశ్రమము.

శ్రీశ్రీశ్రీ పరమపూజ్య ఓంకార స్వాములవారి అత్యంత ప్రియతమ శిష్యురాలిగా, ప్రేమస్వరూపిణిగా, శాంతి స్వభావినిగా, భక్తియోగజ్ఞాన వైరాగ్య విషయములను ఆకళింపుచేసుకున్న పరిపూర్ణ స్త్రీగా, శాంతి ఆశ్రమ పీఠాధిపతురాలిగా సేవలందిస్తున్న మాతాజీ నాకు చిన్నప్పటినుండి తెలియడంవలన ఆమెను నేను చిన్నతనం నుండీ గమనిస్తున్నాను. ఆమె మొదటినుండి శాంతమూర్తిగానే ఉండేవారు. ఆమె ఆదినుండి నిరాడంబరజీవి. భేషజం అనేది లేదు. అహంకారానికి అతీతంగా అందరితో నవ్వుతూ మాట్లాడుతూ తన వద్దకు వచ్చిన వారి మంచి చెడ్డలను అడిగి తెలుసుకొని, వారికి అవసరమైన సహాయ సహకారాలను అందజేసెడివారు.

ఆమెలోని దయ, కరుణ, ప్రేమ తత్వాలు అందరికి ఆదర్శప్రాయం. ఆమె ఎన్నో ఆధ్యాత్మిక విషయాలను, బోధనలను పూజ్యశ్రీ ఓంకార స్వామివారి సేవలో నేర్చుకోవడంవలన వాటిని ఆచరించడం వలన ఆమె దినదిన ప్రవర్ధమానయై ఒక పరిపూర్ణ మూర్తిత్వం గల స్త్రీగా, శాంతికుసుమాలను సమాజానికి అందిస్తూ తమవంతు బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించుచున్నారు.

ఎంత సంపద ఉన్నా కొనలేనిది శాంతి. నేటి సమాజంలో అనుక్షణం అశాంతితో జీవిస్తున్న వారందరికి ఒక శాంతిధామంగా శాంతి ఆశ్రమం వెలుగొందుతుంది. శాంతిఆశ్రమంనకు వచ్చిన భక్తులందరూ ఆశ్రమంలో ఉన్నంత వరకు శాంతిని అనుభవించాలని మానసిక ఆందోళనలు లేకుండా శాంతిగా గడపాలని శ్రీ పూజ్య మాతాజీవారి ఆకాంక్ష. అందుకు అనుగుణంగా శాంతిఆశ్రమాన్ని తీర్చిదిద్దుతూ దినదినాభివృద్ధి చెందేలా ప్రణాళికా బద్ధంగా ఆశ్రమాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా దేశంలోనే అత్యంత ఉన్నతమైన శాంతి ప్రదేశంగా తీర్చిదిద్దుతున్న ఘనత శ్రీ పూజ్య మాతాజీవారిదే అనుటలో సందేహం లేదు.

ఎందరో అనాథ పిల్లలకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలను కలిగిస్తూ, వృద్ధులకు వృద్ధాశ్రమం, వచ్చిన భక్తులకు భోజన, వసతి ఏర్పాట్లు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, విద్యావైద్య సదుపాయాలు, ఇలా ఎన్నో కార్యక్రమాలను నిరంతరం శాంతిఆశ్రమం The Mission of Peace ద్వారా అందిస్తూ (Service of Man is Service of God) మానవసేవయే మాధవసేవ అనే భావముతో ఎంతో సేవ చేస్తున్న పూజ్య మాతాజీ ఎంతో అంకిత భావంతో తన పూర్తి సమయాన్ని సేవకే అంకితం చేస్తూ, పూజ్య ఓంకారస్వాములవారి అడుగు జాడలలో నడుస్తూ, అందరికీ ఆదర్శమూర్తిగా నిలిచినారు. మాతాజీ, ఓంకార స్వాములవారు అందించిన "శాంతి ప్రార్థన"ను భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపింపజేసిన ఘనత ఆమెదే.

అన్ని మతాలవారికి అనుగుణంగా ఉండే శాంతిప్రార్థనను నిరంతరం ప్రార్థన చేస్తూ, నిత్యం పూజ్య ఓంకారస్వాములవారి భావాలకు అనుగుణంగా భక్తి, జ్ఞాన, యోగములను అనుసరిస్తూ ఉన్న పూజ్య మాతాజీవారికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఇవ్వాలని, అమూల్యమైన సేవలను ఆమె సదా అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

# శాంతిదాయిని శ్రీశాంత్యాశ్రమం

- కె. బంగార్రాజు, కె. సత్యవతి, రూమ్ నెం. 9

ముగురమ్మల మూలపుటమ్మ అను ఆర్యోక్తిగా...

అమ్మా,

శ్రీ జ్ఞానేశ్వరీ మాతగారి 75వ జన్మదిన వేడుకలు మా కెంతో ఆనందదాయకము.

జ్ఞాన+ఈశ్వరి = జ్ఞానేశ్వరి అన్న పదం మాకు చాలా ఆనందదాయకము. ఆమె తాపత్రయములను తొలగించే తల్లి. చూపులచే, సంభాషణచే, మీ సాన్నిధ్యముతో, ఆధ్యాత్మిక, ఆధిదైవిక, అధిభౌతికలను చల్లార్చేతల్లి. అయస్కాంత సన్నిధిలో ఇనుము తనంతట తానే అంటుకొనుటకు వేగిరపడునట్లు అవ్యక్తమనే, ఆ ఓంకారనాథుడే యీ వ్యక్తరూపములో నిలచి, సర్వతాపములను నివారించుటకు మాతృరూపములో వెలసినట్లు మాకు అనిపిస్తుంది. సమస్త జీవులకు శాంతిని ప్రసాదిస్తున్న తల్లీ! మీకు మా అనంతకోటి నమస్కారములు. భూతకాలమే కాక వర్తమాన, భవిష్యత్తులలో కూడా, చిరకాలం, మీ చల్లని నీడలో శాంతిని కోరుచున్నాము.

---

# మాతాజీయొక్క మంగళహారతి

- శాంతిఆశ్రమభక్తులు, పిఠాపురం.

హారతివ్వరే, మాతాజీ సద్గురునికి ॥హార॥

పుట్టుగిట్టులను పట్టి ఇట్టే నెట్టి
గట్టి గురుని బట్టిన అష్టతనువులక్ష్మికి ॥హార॥

భావ భావములను నిర్భవ స్వభావ
అవిర్భావములు అసలే లేని శరీరికి ॥హార॥

దృక్ దృశ్య దర్శనము. వాగ్వ్యాపారత్రిపుటి
ఋగ్వేదాది అంకం మిగిలినదే మిథ్యన్న మాతకు ॥హార॥

నిత్య నిత్యములను నిర్ణయములేక
స్వచ్ఛముగా వెలిగేటి సత్యస్వరూపిణికి ॥హార॥

కార్యకారణములు అర్యవర్యులకొసగి
శంకలన్ని విడిచి సూర్యసుందరు కిచ్చే ॥హార॥

# నా కోరిక

- మెర్ల అచ్చాన్నమ్మ

ఓం శ్రీమాతృమూర్తి జ్ఞానేశ్వరి మాతగారి సౌజన్య సౌశీల్యముతో మన శాంతిఆశ్రమం స్వామిజీ ఆశయసిద్ధిలో చాలా వర్ధిల్లినది. సహజ తపోబ్రహ్మచారిణియై, ప్రేమస్వరూపిణియై, అందరి మన్ననలు అందుకొనుచు సాటిలేని శాంతిమాతయేతానై, "సమ స్సర్వేషు భూతేషు" అను భావముతో ఏ ఒక్కరితోను వైరము లేకుండా స్త్రీజాతికే వన్నెతెచ్చి, స్వాముల వారి తపోనిష్ఠకు సరితూగుచు, మచ్చలేని మాణిక్యమై, భారత హిందూమాతగా సమర్థవంతముగా, శాంతిఆశ్రమ ప్రతిష్ఠకు లోటులేకుండా తీర్చిదిద్దగల తల్లియైన ఈ మాతాజీ 75వ జన్మదిన మహోత్సవము ఎంతో వేడుకగా జరగాలని భవిష్యత్తులో కూడా వారిని భగవంతుడు చల్లగా చూడాలని కోరుచు జేజేలు చెప్పుకొనుచున్నాను.

# గురుసేవాభాగ్యం

- జె.విమల్, చిన్మయమిషన్, ప్రొద్దుటూరు.

పరమపూజ్యశ్రీ ఓంకారస్వామి దర్శనం 1980 ఫిబ్రవరి నెలలో మాతా శ్రీ శారదా ప్రియానందగారు నిర్వహించిన ఆంధ్ర సాధనాశిబిరమునందు జరిగినది. శిబిర ప్రారంభోత్సవము శ్రీ ఓంకారస్వామిగారిచే జరుపబడి, ఆహ్వానసంఘం ప్రధాన కార్యదర్శిగా వారికి స్వాగత వచనములు పలకడం జరిగింది. వారిని చూచినపుడు, వారు పూర్ణపురుషుడని చెప్పగనే తెలుస్తుంది! వారు ఎక్కువ మౌనంగా ఉండేవారు. అపుడే, మాతాజీ జ్ఞానేశ్వరీ అమ్మగారి దర్శనం కూడ. పూజ్య స్వామిజీ సేవలోనే ఆమె జీవితం అంకితమైనది. ఆశ్రమంలో అనేక ఉపదేశ వాక్యాలు వ్రాయబడ్డాయి. అందులో నన్ను ఎక్కువ ఆకర్షించినది. "I weep for those who do not weep for god" అన్న అద్భుత సూక్తి. వారి 'మౌనపు ఘడియలు' కూడా అపుడే చదివాను. అక్కడి ఆశ్రమంలో 24-2-1980 తేదీన పూజ్య గురుదేవులు శ్రీ స్వామి చిన్మయానంద రచించిన భగవద్గీత తెలుగు అనువాదములో వ్రాయడం జరిగినది. అది నా జీవితంలో మరుపురాని ఒక అద్భుత అనుభవము!

తర్వాత చాలమార్లు మే నెలలో కోటగిరికి వెళ్ళేవారము. మాతాజీ శ్రీ శారదాప్రియానందగారు ఒకటి, రెండు మార్లు వచ్చినారు. సాయంకాలం శ్రీ ఓంకారస్వామిగారు ఒక గదిలో కుర్చీలో కూర్చుని, శారదా! ఒక మంచి పాట పాడు అనేవారు. అమ్మగారి గొంతు (ఆనాడు) అద్భుతం! అమ్మగారు ఎలుగెత్తి పాడేవారు, వింటూ, వింటూ, శ్రీ ఓంకారస్వామిగారు సమాధిస్థితికి వెళ్ళేవారు. అమ్మ జ్ఞానేశ్వరి అక్కడే ఉండేవారు. ఆ సన్నివేశం, ఆ దృశ్యాలు తలుచుకుంటే, ఇప్పటికీ నా శరీరం గగుర్పాటు చెందుతుంది.

నేను, నా భార్య (కల్లూరు) శ్రీ కాసంశెట్టి రాధాక్రిష్ణయ్యగారు, శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు ప్రతి సంవత్సరం (1982-1990) కోటగిరి వెళ్ళేవారము. పూజ్యశ్రీ ఓంకారస్వామి గారి తుది దినములు కోటగిరి ఆశ్రమంలోనే జరిగిపోయినవి. మేమందరం అక్కడే ఉండేవారము. శ్రీ స్వామిజీ ఆరోగ్యం క్షీణించడం జరిగింది. అప్పట్లో, నేను ఒక ఉపనిషత్తు చదివాను. పేరు జ్ఞాపకం లేదు. "జీవించి ఉన్న పూర్ణపురుషులు దేహం ఉండగనే, భగవత్ తాదాత్మ్యం చెందుతారు" అని ఉంది. "అలాంటి సమయంలో ఆ దేహం 40 దినములకంటే ఎక్కువ

# పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీమాతాజీతో పరిచయం - ఒక దివ్యానుభవం

- శివప్రియ

శ్రీ వినమ్రానందగారు శ్రీ మాతాజీగారి అమృతోత్సవ సందర్భముగా నన్ను నా అనుభవాలను వ్రాయుమని ప్రోత్సహించారు. వారి ప్రోత్సాహం వలన శ్రీమాతాజీతో నేను పొందిన అనుభూతిని వ్రాస్తున్నాను.

12-07-2003లో మాతాజీని శాంతిఆశ్రమంలో దర్శించాను. నేను మధ్యాహ్నం 1.30 గంllలకు ఆశ్రమం చేరుకున్నాము. ఎండ చాలా తీవ్రంగా ఉంది. ఆ సమయంలో మాతాజీ ఉన్న ప్రదేశానికి వెళ్ళాలంటే చాలా దూరం నడవాలి. మాతాజీని కలవాటానికి ఒక అరగంట పైన ఎండలో నడిచి వెళ్ళాను. లగేజీతో వెళ్ళటంవలన చాలా శ్రమ అనిపించింది. వెళ్ళేసరికి మాతాజీ భోజనం చేస్తూ ఉన్నారు. కొంచంసేపు వచ్చేవరకు అక్కడే వరండాలో కూర్చున్నాము. అక్కడ ఆ వాతావరణం ఎంతో ప్రశాంతంగా అనిపించింది. కొద్దిసేపటికి మాతాజీ వచ్చారు. భుజంమీద చేయివేసి ఎండలో వచ్చారు. భోజనం చేశారా? విశ్రాంతి తీసుకోండి అని పలకరిస్తుంటే మాతాజీ చూపులోని ఆ ప్రేమ నాకు అద్భుతంగా అనిపించింది. చాలా ఆనందం, మాతాజీ ప్రేమలో ఉంది. నేను కష్టపడి ప్రయాణంచేసి, ఎండలో పడిన శ్రమ అంతా మరచిపోయాను. అంతగా మాతాజీ ప్రేమని చూపించారు. మాతాజీ ప్రేమ, ఆదరణని మరచి పోలేను. మనస్సులో మాతాజీకి సేవచేయాలి అనే తీవ్రకాంక్ష కలుగుతుంటుంది. మాతాజీ దగ్గర నేను '3' నెలల కాలములో నాకు వచ్చి నటువంటి అనుభూతి ఎపుడూ శాంతి, ఆనందంగా ఉండేది. రాత్రి సమయంలో మాతాజీ దగ్గరకూర్చున్నపుడు బాగా ప్రేమగా పలకరించేవారు. నన్ను సత్సంగములో 'స్తోత్రములు' 'ఓం' కార 'జపం' చెప్పమనేవారు. ఆస్తోత్రములయొక్క ప్రతిరూపం మాతాజీగా నాకు భావన కలిగేది.

మాతాజీ సన్నిధిలో ఉదయం, సాయంకాలం సత్సంగం జరుగుతుంది. ఆ 'ఓం' కార 'జపం' చేస్తున్నపుడు అమ్మ సన్నిధిలో చాలా 'శాంతి' అనుభూతి లభించేది. ఆ అనుభవం, ఆనందం, వర్ణించలేనంత దొరికింది.

ఒకసారి ఆశ్రమం సందర్శించటానికి చెన్నైనుండి కొందరు 'ఓంకార స్వామి' డివోటీస్ వచ్చారు. ఆరోజు సత్సంగంలో నేను 'మీనాక్షీ పంచరత్నస్తోత్రం' చదువుతున్నాను. ఆశ్రమం సందర్శించటాని చెన్నైనుండి వచ్చినవారిలో ఒక స్వామిజీ ఉన్నారు. అదేరోజు సత్సంగంలో మాతాజీ స్వామిని ఉపన్యసించమని చెప్పారు. స్వామి ఉపన్యాసంలో ఆయనయొక్క ఆరాధ్యదైవం 'మీనాక్షిదేవి' అవ్వటం వలన నేను చెప్పిన 'స్తోత్రం' గురించి మాట్లాడుతుంటే ఆనందాన్ని తెలియచేశారు. అపుడు మాతాజీ సత్సంగంలో ఉన్న నన్ను ఒకసారి చూచారు. ఆ

# 'నే నెరిగిన అమ్మ' గారు

- దుమ్మలపూడి సత్యనారాయణ, కాకినాడ

2005 ఆగష్టు శాంతిసంచికలో పూజ్యమాతాజీ జ్ఞానేశ్వరివారి రాబోవు జన్మదిన సంచికకు తెలిసిన వారు, సన్నిహితులు భావాలు తెలుపమన్నారు. అది చూశాక వ్రాయకుండా ఉండలేకున్నాను. కావున ఈ చిన్న పుష్పము శ్రీమాతాజీ గారి దివ్యచరణములవద్ద సమర్పిస్తున్నాను. నేను 1956లో హైస్కూలు విద్యార్థిగా శాంతిఆశ్రమమును మొదటిసారి దర్శించాను. నాటికి పూజ్య ఓంకార స్వాములతోపాటు దివికేగిన రాజుగారు, జగదీష్‌గారు, మాత శేషమ్మగారు, అంతా శ్రీ స్వామిజీ కొలువులో (నిండు పేరోలగములో) నున్నారు. ప్రేమైకమూర్తి శాంతక్క గలగలపారే సెలయేరులా ఉండేవారు. వారి కృషే మైత్రేయి ఆశ్రమము, మాతృఆశ్రమములోని పూదోటలు. ఆ పరిస్థితులలో మన మాతాజీగారు భోజనశాలముందున్న లాంతరు స్తంభము మెట్లమీద నిరాడంబరముగా ఉదయాన్నే దివి నుంచి భువికి దిగివచ్చిన దేవదూతలా ధవళవస్త్రధారిణియై కూర్చుండేవారు. వయస్సులో పెద్దవారైనను శేషమ్మగారు, జగదీష్‌గారు మొదలగువారు అన్ని సంగతులు, సలహాలు అడిగి ప్రోగ్రాము, వంటకములు, అతిథులు, అభ్యాగతులు వగైరా విషయములను నిర్ణయించేవారు.

ఉషః కాలముందే స్వామిజీని దర్శించి, అన్ని మాట్లాడి పనులుంటే గ్రామాంతరము వెళ్ళుట, గొల్లప్రోలు నిర్వాణానంద (కరణంగారు), శ్రీ సనకా రామారావు (కోపరేటివ్ రిజిస్ట్రారు) స్వామి రామానందతీర్థ (తెలంగాణా పి.సి.సి. ప్రెసిడెంట్) శ్రీ పి.వి.నరసింహారావు గురువుగారు వగైరాలంతా ఆశ్రమములో కాటేజీలలో స్థిరనివాసులై అన్ని విధాల ఆశ్రమాలలో ఆధ్యాత్మిక అభివృద్ధికి స్వామీజీ బాటలు వేస్తుంటే తోడుగా ఉండేవారు. మన ఆశ్రమాధ్యక్షులు 1967 జనవరి 21ని తెన్నేటి విశ్వనాథముగారి ఆధ్వర్యములో లోక్‌నాయక్ శ్రీ జయప్రకాశ్‌నారాయణగారు సతీసమేతముగా విచ్చేసి, నేడు కన్పించే రామతీర్థ వేదాంతకళాశాల భవనాలు ప్రారంభించుటలో శ్రీ మాతాజీవారి అదృశ్య హస్తము, శక్తి యుక్తులే మూలము. ఒకసారి సత్సంగములో పూజ్యస్వామిజీ జ్ఞానేశ్వరి గార్ని అమ్మాజియే ఆశ్రమము. దైవాన్ని ఆమె ద్వారా ఆశ్రమములో చుస్తున్నాను. మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి, సావిత్రమ్మ దంపుతలకు శాంతక్క కాలు, చెయ్యి, నోరు అయి, అన్ని విధాలా వార్ని ఆదరించేవారు. ఇలా ఉండగా శాంతక్క దివికేగారు మన మాతాజీలోని విద్యుత్తులాంటి జీవశక్తి ఆగిపోయింది. ఇదేమిదైవేచ్ఛ అని అందరము బాధపడ్తుంటే రాజమండ్రి శ్రీ అద్దేపల్లి వివేకానందగారు మాతాజీకి అన్ని విధాలా తల్లి లాగ ఓదార్చి, ఉండి, మరల ఫ్యూజులేసినట్లు చేసి, ఈ జీవశక్తిగల జ్ఞానేశ్వరి అమ్మగార్ని కర్మయోగిగా మలిచారు. నాటి నుంచి నేటివరకు ఈ సర్వజ్ఞమూర్తి వయో భారము మీద పడినను, రాగద్వేష, భవబంధాలకతీతముగా శ్రీ స్వామీజీ అప్పగించిన భారము పట్టుసడలక స్థిత ప్రజ్ఞురాలుగా నడుపుతూ వస్తున్నారు అనుట అతిశయోక్తి కాదు.

# ప్రేమస్వరూపిణి 'మాతాజీ'

రచన : గొర్రెపాటి మహాలక్ష్మమ్మ, ఘంటశాల.

మాతా జ్ఞానేశ్వరిగారు బాల్యములోనే ఓంకార గురుదేవుల శిష్యురాలై వారి అధీనములోనే పెరిగి పెద్దవారై భక్తితో ఆయన సేవలు చేయుచూ ఆశ్రమమును నడుపుచుండెడివారు.

ఆయన సమాధిచెందిన తరువాత శాంతిఆశ్రమమునకు అధిష్ఠాత్రియై చాలా అభివృద్ధిపరచినారు. వారు శాంతస్వభావులు, ప్రేమమూర్తి. ఎవరిని చూచినను మాతృప్రేమతో ఆమె హృదయం నిబిడీకృతమై అలరారుచుండును.

కృష్ణాజిల్లా ఘంటశాలనుండి ఓంకార స్వాములవారి జన్మదినోత్సవమునకు శాంతిఆశ్రమమునకు వెళ్ళగా, మమ్ములను ఎంతో గౌరవించి, మాతాజీ మాకు తగిన వసతి ఏర్పాటుచేసి, అగృహములోనికి మాకు కావలసిన ఆహారము మొదలైనవి సమకూర్చి గౌరవించినారు. అంతియేకాదు, మేము స్నానము చేయుటకు వేడినీళ్లను కూడా పంపించినారు. అప్పుడు ఓంకార స్వాములవారు జీవించియున్నారు. ఆయనవద్దకు మమ్మును పంపించి వారి ఆశీర్వచనములు అందజేశారు. తరువాత ఆయన జన్మదిన వేడుకలలో అభినందనసభ జరిగినది. అందులో మాట్లాడుటకు అవకాశము ఇప్పించారు. ఇట్లు మొదటిసారియే ఆమె ఎంతో గౌరవించారు.

ఇట్లే అందరినీ అప్యాయంగా చూస్తూ, ప్రేమస్వరూపిణియై ఈనాటికి 75ఏండ్ల జన్మదినో త్సవమునకు సావనీరు వేయుటకు భక్తులు సన్నద్ధమైనారు. సంతోషం.



ప్రేమస్వరూపిణి మాతాజీ

క్షోభపెట్టి, ఉద్రేక పరుస్తాయి. రాగద్వేషాలను తగ్గించుకునే పద్ధతి ఏమిటంటే - జీవితంలో ఎటువంటి పరిస్థితులు ఎదురైనాసరే, వాటన్నిటిని అంగీకరించి, ఒప్పుకోవటం నేర్చుకోవాలి. ఏదివచ్చినా, ఏదిపోతున్నా, అవన్నీ భగవదాజ్ఞవల్లే జరుగుతున్నాయి. దుఃఖ పూరితమైన, లేదా సంతోషకరమైన పరిస్థితులన్నీ నా మానసిక పరిపక్వత కోసమే, భగవంతుని అజ్ఞప్రకారం వస్తున్నాయని అంగీకరించటం తప్ప, వేరే మార్గంలేదు. భగవదాజ్ఞలకు పరిపూర్ణమైన విశ్వాసంతో శరణాగతులవటంవల్ల రాగద్వేషాలు తటస్థం (న్యూట్రలైజ్) అవుతాయి. దానివల్ల సమత్వాన్ని పోషించినట్లు అవుతుంది. దీన్ని అతిప్రయత్నంతో తెచ్చుకోవాలి. సమత్వ స్థితిలో ఉన్న ప్రశాంత మనస్సు మాత్రమే ధ్యానం చేయగలదు.

బి) వైరాగ్యం :- మీరు జీవితంలో దేనికి ఎక్కువ ప్రాధాన్యమును ఇస్తారో, అదే మీ మనస్సుని పూర్తిగా అక్రమించుకుంటుంది. ఆ విషయంపైనే లగ్నమై ఉంటుంది. సైంటిస్టుయొక్క మనస్సు తాను చేసే ప్రయోగంపై నిమగ్నమై ఉంటుంది. అలాగే మీరు జీవితంలో 'మోక్షానికి' 'ఈశ్వరప్రాప్తికి' ప్రాముఖ్యం ఇస్తే ప్రత్యేకంగా మోక్షాన్ని గుర్తుపెట్టుకోవటానికి ఎలాంటి ప్రయత్నం చేయక్కల్లేదు. మనస్సు అటోమేటిక్‌గా దానిపైకే వెళ్తుంది. 'నాకు మోక్షమే కావాలనే కోరిక అతి తీవ్రంగా ఉండటాన్ని వైరాగ్యం అంటారు. జీవితంలో అతిముఖ్యమైన పొందవలసిన లక్ష్యం ఏమిటనేది తేటతెల్లంగా తెలుసుకోవడమే వైరాగ్యం. అది కలిగిన వారు ధ్యానంలో కూర్చుంటే మనస్సుని బలవంతంగా ధ్యేయంవైపు త్రోయవలసిన పనిలేదు.

సి) అత్మ విశ్వాసం :- మీపై మీకు తక్కువ భావంతో, మిమ్మల్ని మీరు కించపరచుకోకండి. ఈ ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ - ఆధ్యాత్మికంగా అతి పెద్ద ప్రతిబంధకం. మోక్షం పొందటం నావల్ల ఏమౌతుంది? నేనేం పొందగలను? నావల్ల సాధ్యంకాదు అనకండి. ఆత్మవిశ్వాసం బలంగా ఉండాలి. భగవత్కృపవల్లే నే నీ లక్ష్యాన్ని సాధించగలను-సాధించాను అనుకోవటం ఆత్మవిశ్వాసం అవుతుంది.

సమత్వం, వైరాగ్యం, ఆత్మవిశ్వాసం అనే ఈ మూడు ముఖ్య అర్హతలుంటేనే ఎవరికైనా సరే ధ్యానం సాధ్యమవుతుంది.

*2. ధ్యానానికి ఏవిధంగా తయారుకావాలి ?*

*ఎ) భౌతికంగా (శారీరకంగా)*

*బి) ఆంతరంగికంగా (మానసికంగా)*

*ఎ) భౌతికంగా, బాహ్యంగా ఎలా తయారుకావాలి?*

4. *ధ్యాన (వస్తువు) ధ్యేయం ఏమిటి?*

మీరు ఎన్నుకున్న ఏ వస్తువు గురించైనా ధ్యానం చేయవచ్చు. ధ్యానం 2 రకాలు

*ఎ) సగుణ ఈశ్వర (ఉపాసనా) ధ్యానం (ద్వైత, అనాత్మధ్యానం)*

*బి) నిర్గుణ ఈశ్వర (నిదిధ్యాసనం) ధ్యానం (అద్వైత, ఆత్మధ్యానం)*

'సగుణం చేత్ ధ్యాతవ్యం, నిర్గుణం చేత్ జ్ఞాతవ్యం

సగుణ ఈశ్వరుడైతే ధ్యానించాలి. నిర్గుణ ఈశ్వరుడైతే (తన నిజస్వరూపాన్ని) కేవలం తెలుసుకోవాలి.

ఈ రెంటికి అర్హతలు, సంసిద్ధత, ధ్యానవిధానం, సమానమే (ఒకటే). కాని ధ్యానవస్తువులో మాత్రం తేడా, వ్యత్యాసం ఉంది.

ధ్యానవస్తువు నిర్గుణ ఈశ్వరునిపై అయితే 'విషయం' కాస్తా 'విషయి' గా అయిపోతుంది. విషయి, విషయాభేదం పోతుంది. అబ్జక్ట్, సబ్జక్ట్ అవుతుంది. నిర్గుణఈశ్వరధ్యానమే అసలైన ఆత్మధ్యానం. నిర్గుణ ఈశ్వర ఒక విషయవస్తువు కాదు గదా!

సగుణ ఈశ్వర ధ్యానంచేస్తే అది అనాత్మధ్యానం, ద్వైతధ్యానం, ఉపాసనాధ్యానం అవుతుంది. నిర్గుణఈశ్వర ధ్యానంచేస్తే అది ఆత్మధ్యానం, అద్వైత ధ్యానం, నిదిధ్యాసనం అవుతుంది. నిర్గుణఈశ్వరధ్యానం చేయాలంటే, మీకు ఆత్మను గురించి స్పష్టమైన అవగాహన, జ్ఞానం ఉండాలి. మీకు తెలియని విషయాన్ని గురించి ధ్యానం చేయలేరు. శ్రీమద్భగవద్గీతలో రెండునుండి ఐదు అధ్యాయాల్లో ఆత్మస్వరూప జ్ఞానాన్ని వివరించిన తరువాతే ఆరవ అధ్యాయంలో ఆత్మధ్యానం గురించి చెప్పారు. వీటిల్లో చర్చించిన ఆత్మ స్వరూపాన్ని అర్థంచేసుకున్నవారు మాత్రమే ఆత్మధ్యానం చేయగలరు. అందుకే శాస్త్రం - "ఆత్మావా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో (అనంతరం) నిదిధ్యాసితవ్యః" అన్నది మొదట నిదిధ్యాసనం చేసి, తరువాత శ్రవణ మననములు చేస్తానంటే, కుదరదు. శ్రోత్రియ బ్రహ్మనిష్ఠుడైన సద్గురువుద్వారా వేదాంతవిచారణ చేసిన తరువాతే ఆత్మధ్యానం కుదురుతుంది.

5. *ధ్యానంలో కలిగే ప్రతిబంధకాలు వాటి పరిహారోపాయాలు :-*

ధ్యానంలో కూర్చున్నప్పుడు కలిగే ప్రతిబంధకాలు

*1. నిద్రాకారణవర్జనం*

*2. విక్షేపం*

*3. అభ్యాసం*

1. నిద్రశేషం :- శరీరానికి సరిపోయేంత విశ్రాంతి ఇవ్వకపోవడంవల్ల నిద్ర ఇంకా బాకీ ఉండిపోయి ధ్యానంలో కూర్చుంటే నిద్రవస్తుంది. కాబట్టి శరీరవిశ్రాంతి అవసరం.



శ్రీ శివానందమూర్తిగారితో మాతాజీ



మారిషస్‌లోని డి.ఎల్.ఎస్. సభలో మాతాజీ
మరియు ఎలోసీ దివ్యప్రకాశ




శ్రీ స్వామి కృష్ణానందగిరి,
శ్రీ స్వామి పద్మనాభానంద,
శ్రీ విశ్వనాథగోపాలకృష్ణగార్లతో మాతాజీ

రాజమహేంద్రవరంలోని యోగదా సత్సంగ ధ్యానకేంద్రమునందు ప్రారంభోపన్యాసమును ఇచ్చుచున్న మాతాజీ



# మౌనము - ధ్యానము

- స్వామి హరగోపాలానంద

*మానవునికి నిత్యజీవితములో - శారీరిక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత,*
*ఆత్మ విశ్వాసము, ఏకాగ్రత ముఖ్యముగా అవశ్యకము.*

ప్రతిరోజు హాయిగా, ఆనందముగా జీవించాలి. మరుచటి రోజుకు ఈ నాలుగు విషయములు భావిజీవితానికి గట్టి పునాది కావాలి. (అప్పుడే మొత్తం జీవితానికి ఆనందం, అందం ఆరోగ్యము) - అవియే భగవంతునికై ధ్యానము చేయుటకు ప్రథమసోపానము మరియు అర్హత.

'ఆనందం' 'ఆరోగ్యం' 'ఆత్మ' (జీవాత్మ మరియు పరమాత్మాంశములు) అనేవి మానవునిలోనే ఉన్నవి. అదియే తన సహజ స్థితి. బుద్ధిని కమ్మిన పొరలు తొలగించుకొని, జీవితాన్ని అమృతమయం చేసుకునే యోగమే ధ్యానం.

శరీరానికి సౌకర్యంగా నున్న భంగిమలో కూర్చుని, కళ్ళు మూసుకుని, చేతులు రెండూ కలిపి, శ్వాసనిఃశ్వాసలను గమనించడమే. మామూలుగా జరుగుతున్న శ్వాస నిఃశ్వాసాల్ని గమనిస్తూ ఉంటే శ్వాస క్రమక్రమంగా చిన్నదవుతూ నాసికాగ్రంలోని అంటే భ్రూ మధ్యంలోకి తనంతట తానే చేరుకుంటుంది. అప్పుడు ఆలోచనలన్నీ తొలగిపోతూ ఉంటాయి. క్రమక్రమంగా ఆలోచనా రహిత స్థితి స్థిరమౌతుంది. ఆస్థితిలో కలిగే ఎన్నో శారీరక, నాడీ మండల ఆత్మానుభవాలను గమనించాలి. ప్రారంభంలో ధ్యానం చేసే సమయంలో గదిని చీకటిగా చేసుకోవటం ఉత్తమం.

దివ్యజ్ఞానసమాజఅధ్యక్షులైన డా॥ అరుండేలు గారు ధ్యానం సంప్రదాయపద్ధతిలో చేయలేకపోతున్నానని డా॥ అనిబిసెంటు గార్కి నివేదించగా ఆమె 'మీరు గ్రంథపఠనము చేయునప్పుడు, ప్రపంచధ్యాస లేకుందురని చెప్పినారు. ఏకాగ్రచిత్తము కలిగి ఉంటాయని చెప్పినారు. కనుక మీరు గ్రంథ పఠనమే ధ్యానము' అని సలహా ఇచ్చారు. ధ్యానంలో ముఖ్యమైన విషయాలు, శీలము, ఏకాగ్రచిత్తత, తాదాత్మ్యకత, కనుక ఈ ముడింటిని పొందచేయు పద్ధతినైనను ధ్యానం కొరకు అనుసరింపవచ్చును.

నియమానుసారంగా ధ్యానము దీర్ఘకాలము, నిరంతరము, అభ్యసించుటవలన, మనస్సు నిర్మలమును, నిశ్చలమును, సూక్ష్మమై చిత్తవృత్తులు క్రమబద్ధీకరింపబడును. దైవానుగ్రహ మున్న సమాధిని కూడా పొందవచ్చును.

ధ్యానాభ్యాసమువలన ఎ) చురుకుతనము బి) ధారణ సి) దేహారోగ్యము లభించును డి) మనస్సు శక్తివంతమగును ఇ) ఏకాగ్రత, సూక్ష్మగ్రాహ్యత పొందగలము. శాంతి, సౌఖ్యములు లభించును.

శీలసంపద పొందుటవలన ధర్మయుక్తమైన లౌకిక జీవితమును జీవించగలము. ధర్మయుక్తముగా అర్థమును, కామమును పొందిన మోక్షము సహజముగా లభించును.

కలియుగమునందు మానవులు అల్ప ఆయుష్షుగలవారై, సగటు మానవులు స్వల్పజ్ఞాపకశక్తి గలవారుగా నుందురని శ్రీచైతన్య స్వాములవారు నిరంతరము మీ యిష్టదైవనామమును స్మరించుట, ఫలితమునకై ఆశింపక 'ఆ నామమునే సదా స్మరించుట' యోగసమానము అని ప్రబోధించిరి.

ఇంద్రియములను జయించిన వానికి అవి సాధనములో సహకరించును. ఇంద్రియములేని వానికి అవి సహకరించవు. ఇంద్రియజిత్తుకు అంతఃకరణ వృత్తులు నిశ్చలముగా నుండును. అధికారి పురుషుడు ఏకాంతములో సాధనచేయాలి.

శ్లో॥ శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిర మాసన మాత్మనః ।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చైలాజిన కుశోత్తరమ్ ॥ (భ.గీ. 6అ. 11శ్లో)

పరిశుద్ధమైన ప్రదేశంలో దర్భాసనం, జింక చర్మం, దానిపై వస్త్రముగానీ, చిత్రాసనముగానీ పరచి, సుస్థిరముగా ఆసనమును కల్పించుకొనవలెను.

శ్లో॥ త త్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః ।
ఉపవి శ్యాసనేయుంజ్యాత్ యోగ మాత్మవిశుద్ధయే ॥ (భ. గీ 6-12)

ఆసనముపై కూర్చొని, చిత్తేంద్రియవ్యాపారమును వశమందుంచుకొని ఏకాగ్రచిత్తముతో అంతః కరణ శుద్ధికై ధ్యానయోగమును ప్రారంభించవలెను. తరువాత ఎలా కూర్చోవాలో చెబుతున్నారు.

శ్లో॥ సమం కాయ శిరోగ్రీవం ధారయ న్నచలం స్థిరః
సంప్రేక్ష్యనాసికాగ్రం స్వం దిశ శ్చానవలోకయన్॥ (భ.గీ. 6.13)

శిరస్సును, మెడను, శరీరమును నిటారుగ నిశ్చలముగ స్థిరముగ నుంచి, చూపును నలుదిక్కులపోనీయక ముక్కుకొనయందే ఉంచవలెను.

ధ్యానం చేయు యోగి ప్రసన్న చిత్తుడు కావలెను. భయరహితుడై బ్రహ్మచర్యవ్రతమును పాటించవలెను. వాయు ప్రసారము లేనిచోట నిశ్చలముగనుండు దీపమువలె ఇంద్రియములు, మనసు వశమైయున్న సాధకుడు ధ్యానమునందు నిశ్చలముగా నిర్వికారముగ నుండును. ధ్యానయోగసాధనచే నిగ్రహింపబడిన చిత్తము ఉపరతిని పొంది, పరమాత్మను ధ్యానం చేయుటద్వారా సచ్చిదానంద స్వరూపమును అనుభవించును. ఈ అనుభవము ఇంద్రియాతీతమైనది. పవిత్రమైన సూక్ష్మబుద్ధి ద్వారా మాత్రమే గ్రహింపదగినది. ఇటువంటి ధ్యానాన్ని విస[illegible]ి మనసుతో చేయాలి. యోగికి దీనికి మించిన సుఖము మరెచ్చటను లభించదు. అతనిని ఎటువంటి దుఃఖములు చలింపజేయలేవు. సంకల్పముల వలన కలిగిన కోరికల నన్నింటిని పరిత్యజించవలెను.

షట్చక్రాలలో దేనిపైనయినా ధారణచేసి, ధ్యానం చేయవచ్చును. శరీరంలో ఏ భాగంపైనగాని, పంచభూతాలలో ఏ ఒక్కదానిపైగానీ, దేవతపైగానీ, గురువుపై గాని ధారణ నిలిపి ధ్యానం చేయవచ్చు. శరీరంలో ధ్యానానికి స్థానాలు 1.శిరస్సు. 2.భ్రూమధ్యం. 3.ముక్కుకొన. 4.కంఠం. 5.హృదయం. 6.నాభి.

ధ్యానం సగుణం, నిర్గుణం అని రెండు విధాలు. నిరాకార రూప ధ్యానం చాల కష్టమైనదని శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో చెప్పారు.

ధ్యానం కొనసాగుతుంది. ఇది ఒక్క రోజులోనే జరగదు. నిరంతర సాధన, శ్రద్ధ, విశ్వాసం, పట్టుదలలతో జరిపితేగాని ధ్యానం పట్టుబడదు. ఇది వారం, పదిరోజుల్లో సాధ్యం కాదు. ఇది బజార్లో డబ్బుపెట్టి కొనేది కాదు. భగవంతుని అనుగ్రహం గురువుయొక్క ఆశీర్వాదంవల్ల కాని కలుగదు.

ధ్యానంలో మొదట చెమట్లు పట్టడం, శరీరం ఊగడం, వెంట్రుగలు నిక్కబొడుచుకుకోవడం, ఏదో జరుగుతుంది అన్న ఆందోళన, అంతా స్తబ్ధత అన్పించడం, భయం కలగడం జరుగుతుంది. అలాగే కొనసాగితే ఏదో తెలియని ధైర్యం, ఉత్సాహం, ఆనందం కలుగుతుంది. అనంతమైన ఆనందం తన శరీరాన్ని నింపుతున్నట్లు, ఆ ఆనందాన్ని భరించలేకపోవడంలాంటి అనుభూతి కలుగుతుంది. గాలిలో ఎగరాలనిపించడం, గాలిలో తన శరీరం బుడగలాగా ఎగురుతున్నట్లు అనుభూతి. అదృశ్యంగా ఎవరో తనను ఆహ్వానిస్తున్నట్లు, సప్తస్వరసంగీతం అనేకకంఠాలతో ఒకే కంఠంగా వినిపించడం, దివ్యకాంతి అంతటా వ్యాపించి ఉండడం లాంటి అనుభూతి. శరీరంగాని ఉంటే తనుచూస్తున్నట్టు, తను అనంతుడని, అవ్యక్తుడని అనుభూతి కలగడం జరుగుతుంది. ప్రతిరోజూ ఈ అనుభూతులు కలిగి ఘనీభవిస్తే ఇవే సిద్ధులుగా మారతాయి. సాధకుడు ఈ సిద్ధులకు ఆశపడరాదు. సాధన మానరాదు. బ్రహ్మానంద సాగరంలో ఈ సిద్ధులు నీటి బిందువులవంటివి. యోగి ఈ సిద్ధులను అతిక్రమించాలి. తన స్వస్వరూప స్థితియే (పరమాత్మ స్థితియే) గమ్యంగా భావించాలి. సిద్ధులకు కూడ జన్మఉన్నది. మరణం ఉన్నది. కాని స్వస్వరూప ఆత్మస్థితికి జరామరణాలు లేవు. సముద్రంలో ఉప్పురాయి కరిగినట్టు బ్రహ్మానందంలో కరిగిపోవడమే సమాధి.

ఓం తత్‌సత్.



ధ్యానంచేస్తున్న మాతాజీ

ఎలాగంటే - కంసాలి ఒక నగను తయారుచేసేటప్పుడు, ముందు లక్కను వేడిచేసి, దానిపైన తాను చేయదలచిన నగ యొక్క డిజైనును ముద్రిస్తాడు.లక్క చల్లారిన తరువాత లక్క శాశ్వతంగా ఉండిపోతుంది. అదే విధంగా, మన మనస్సులో ధ్యాన విషయాన్ని శాశ్వతంగా, స్థిరంగా ఉంచుకోవాలి.

మనసు చంచలమైనది కనుక, విషయం అప్పుడు కూడా వెంటనే కనపడదు. విషయం కనపడేవరకు విరమించకూడదు. నెమ్మదిగా ప్రయత్నించాలి. ఈత నేర్చుకొనేవాడు నీటిని రెండు చేతుల్తో సెట్టుకొంటూ ముందుకు ఏవిధంగా సాగుతాడో, మన మనసులోని వికారాలను నెమ్మదిగా నెట్టుకొంటూ, అసలు విషయంలోనికి నెమ్మదిగా ప్రవేశించాలి. విషయం కనపడే వరకు మాత్రం ధ్యానం విరమించకూడదు. నెమ్మదిగా ప్రయత్నిస్తూనే ఉండాలి. అది ఎంతసేపు నిలబడుతుం దనేది మనం చేసే సాధననుబట్టి ఉంటుంది. మహా ఎక్కువుగా ఆరు స్మృతులు మాత్రం ఉంటుంది.

విషయం మనకు అనుభవం కాగానే లేదా కనబడగానే హృదయం ఆనందంతో గంతులు వేస్తుంది. హృదయం తేలికగా అయిపోతుంది. ఆ అనుభవం, ఆ ఆనందం రోజంతా ఉండి-ఎవరికి చెప్పలేనంతగా హాయిగా అనుభూతితో, దేనినో గెలిచినట్లు విజయం సాధించినట్లు మనసు పరవశిస్తుంది.

ఈస్పీడు యుగంలో ఎంతో ఆనందం ఇచ్చేది ఆ ఒక్క నిముషమే. ఆరోగ్యాన్ని ఇచ్చేది కూడా ఇదే.

*ఓం శాంతిః శాంతిః శాంతిః*



ధ్యానదశలో మాతాజీ జ్ఞానేశ్వరి

*6. ముసలితనం త్వరగా రాదు* : మీరు రోజూ ధ్యానం చేస్తూ ఉంటే మీ దగ్గరకు ముసలితనం చేరదు. ధ్యానం అనేది మీ శరీరంలో, మనస్సు, వయస్సులో మార్పులు తగ్గిస్తుంది. ఉత్సాహం, శక్తి పెరుగుతుంది. అందువల్ల ముసలితనం అనే మార్పు మీలో కనిపించక ఎప్పుడూ 60సం॥ వాళ్ళు 20సం॥ వాళ్ళులాగా కనిపిస్తారు. కాబట్టి రోజూ ధ్యానం చేయటం మంచిది. ధ్యానంవలన ఏకాగ్రతశక్తి పెరుగుతుంది. పరిశీలనాశక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

ఇందువలన, ఈ ధ్యానంవలన మనలో ఒక విధమైన సహనం, శాంతి, సుఖం; ఆనందం, ప్రేమ, పెరిగి జీవితంలో ఒక మంచి మార్గానికి దారిఏర్పడుతుంది. దానితో మన జీవితం పూర్తిగా మారుతుంది. ధ్యానంవలన మనిషి సమర్థత అవగాహన, వ్యక్తివికాసం పెరిగి, ఒకరిపై ఆధారపడే తత్వం తగ్గిపోతుంది. స్వేచ్ఛగా ఆలోచించటం నేర్చుకుంటారు. ఇందువలన మనం అందరికి దగ్గరగా మసలటం నేర్చుకుంటాము. ప్రకృతిలో సమానంగా కలవటం అలవాటవుతుంది. ధ్యానంవలన శరీరం పూర్తి విశ్రాంతి తీసుకుంటుంది. ఇది గాఢమైన విశ్రాంతి, ఆ విశ్రాంతిలో మన శరీరం తనని తను మరచిపోతుంది. విశ్రాంతివలన అలసటలేకుండా పనిచేసుకోగలుగుతాము. 6-8 గంటలు నిద్రకంటే 20 నిమిషాలు ధ్యానం చేస్తే ఎక్కువ విశ్రాంతిని పొందుతాము. ధ్యానం చేయుట వలన ధైర్యం. పెరిగి పరిస్థితులు తేలికగా అనుకూలంగా తయారవుతాయి.

విద్యార్థులు ప్రతిరోజూ ధ్యానం చేస్తే గతంలో తక్కినవారికంటె ఎక్కువ మార్కులు వస్తాయి. ఇన్ని ఫలితాలు ఉండబట్టే కంటి జబ్బులు త్వరగా దరిచేరవు.

ధ్యాన సమానా ఆనంద నహీ రే.

ధ్యానమునందలి మెలుకువలను, దాని ప్రయోజనము గమినించి, సాధకు లందరు సుఖశాంతులను పొందుదురుగాక!

తమ బిడ్డలను భగవంతుని వైపు నడిపించు తల్లితండ్రులే నిజమైన తల్లిదండ్రులు.

దైవము అలలు లేని మహా సముద్రము.

- శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి

పరమశివేంద్ర సరస్వతి స్వాముల వారి వద్దకు ఒకసారి కొందరు పండితులు వచ్చి ఆయన శిష్యుడైన సదాశివుడు వాచాలు డవుతున్నాడని ఫిర్యాదు చేశారు. కేవలం మాట్లాడకపోవడం మౌనం కాదు. కానీ ఇది శక్తిని కొంత ఆదాచేస్తుంది కాబట్టి ఆరోగ్యకరం. పతంజలి మహర్షి 'చిత్తవృత్తి నిరోధమే యోగం' అంటాడు. అంటే మనసుయొక్క వ్యాపారాలని నియంత్రించగల్గడం. ఈ ప్రయత్నం మనసుని మౌనంగా ఉంచడంలో ముడిపడి ఉంది.

అర్థనిమీలిత నేత్రాలతో ఉన్న స్వామిఓంకార్‌ని సమీపంలో నుండి చూచిన ఎవరైనా, వసిష్ఠముని వర్ణించిన సుషుప్తమౌనంలో ఉన్న జీవన్ముక్త తాపసికి సజీవ ఉదాహరణగా గ్రహించగలరు. ఆ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొన్న మాతాజీని ఆ స్థితిలో దర్శించే భాగ్యం (ముఖ్యంగా స్వామీజీ ప్రసాదించిన లోకశాంతి ప్రార్థన జరిగేటపుడు) అనేక మంది పొందిన అనుభవం. వా రిరువురిని మార్గదర్శులుగా తీసుకుని ఆ అనిర్వచనీయమైన ఆత్మతత్త్వసిద్ధికి ప్రయత్నిద్దాం...



మౌనదీక్షలో మాతాజీ జ్ఞానేశ్వరి

# భక్తి-స్వరూపము

*సదాశివ సమారంభాం, శంకరాచార్య మధ్యమామ్ ।*
*అస్మ దాచార్య పర్యంతాం, వందే గురుపరంపరామ్ ॥*

- ఎవి.ఆర్.జె. సత్యనారాయణ, హెడ్మాష్టర్, ఎం.సి.హెచ్.స్కూలు,
ప్రకాశరావుపేట, విశాఖపట్నం

మాతాజీ జ్ఞానేశ్వరిగారి అమృతోత్సవ సందర్భంగా నా భక్తిపూర్వక కానుక ఇది...

'మోక్షసాధనసామ గ్ర్యాం భక్తి రేవ గరీయసీ' అని ఆర్యోక్తి.

మోక్షమును పొందు అనేకానేక మార్గములలో అత్యుత్తమమైనది భక్తి మార్గము అని సారాంశము. ఐహిక, ఆముష్మికఫలముల నాశించి కర్మాచరణములమధ్య కందుకమువలె ఇటు అటు తిరుగుతూ జీవుడు అనేక ఉపాధుల నాశ్రయించక, సంచితాది ఫలముల నొందకుండా, పరమాత్మతో సాయుజ్యం పొందటమే మోక్షం లేదా కైవల్యము.

'జ్ఞానాదేవ తు కైవల్యమ్' - అనిశాస్త్రం నొక్కివక్కాణిస్తోంది. కాని ఆత్మజ్ఞానాన్ని లేక ఆత్మసాక్షాత్కారాన్ని పొందటానికి అనేక సోపానముల నధిగమించాలి. దానికి భక్తియే ప్రకృష్టమైన సాధనము.

'భక్తి' అంటే ఏమిటి'? దాని స్వరూప, స్వభావము లెవ్వి?

భక్తియొక్క లక్షణము లేవి? 'భక్తి' మనలను ఎట్లుకాపాడుతుంది?

ఇత్యాది ప్రశ్నలను సాకల్యంగా పరిశీలిద్దాం. 'భక్తి' కి ఈయబడిన అనేక నిర్వచనములలో నారద మహర్షుల నిర్వచనం శ్రేష్ఠతమంగా కన్పడుతోంది.

'పూజ్యేషు అనురాగో భక్తిః. సా త్వస్మిన్ పరమప్రేమరూపా. సా చ అమృత స్వరూపా చ' - నారద భక్తి సూత్రములు

పూజనీయమైన వస్తువులయందు అనురాగమే భక్తి. అది ప్రేమస్వరూపము మరియు అమృత స్వరూపము అని తాత్పర్యము.

'ప్రేమ' - అనగా నేమి? ఈ స్వరూపాన్ని అర్థం చేసుకోవటం ఎలా? - ప్రేమ తత్త్వాన్ని కృష్ణావతారంలో భగవానుడు గోపికల ద్వారా మనకు విశదపరచినాడు. స్వచ్ఛమైన ప్రేమ ప్రతిఫలాన్ని కోరుకోదు. శఠకోపమునీంద్రాదులు తమ్ము నాయికగానూ, శ్రీ మన్నారాయణుని నాయకుని గానూ భావించి, ప్రేమించి, తాదాత్మ్యమును, తద్వారా కైవల్యాన్ని పొందగలిగారు.

ప్రేమయొక్క తాదాత్మ్య స్వరూపాన్నే భక్తిగా నారద మహర్షి వర్ణించారు. అయితే భక్తుడు తనకు నచ్చిన రూపంలో భగవానుణ్ణి ప్రేమించడం ద్వారా జన్మాంతర సంస్కారా న్ననుసరించి అది రామభక్తిగా, కృష్ణభక్తిగా, శివభక్తిగా, విష్ణుభక్తిగా పరిణమిస్తుంది. ఈ సందర్భంలో గమనార్హమైన విషయ మేమన తనకు నచ్చిన రూపంపైన కల అవ్యాజప్రేమవలన ఇతర రూపాలపై భేదం కానీ, విషయదృష్టి కాని పొడసూపకూడదు. ఈ విషయమై విష్ణుపురాణంలో శ్రీమన్నారాయణుడే స్వయంగా చెప్పిన మాటలు...

*రుద్రాక్షై ర్భసితేన దేవ వపుషో రక్షాం భవద్భావనా*
*పర్యఙ్కే వినివేశ్య భక్తిజననీ భక్తార్భకం రక్షతి ॥*

మహాదేవా!

తల్లి ప్రేమవల్ల ఆనందబాష్పములు జాలువారి బిడ్డను చేరదీసి, రోమాంచితం కలుగునట్లుగా భక్తిరసం భక్తుణ్ణి ఆనందాబుధిలో నోలలాడింపచేస్తుంది. తల్లి బిడ్డకు దుప్పటికప్పి ఈగలు, దోమలు, చలి, వేడి బాధించకుండా కాపాడునట్లుగానే, భక్తిజనని భక్తుణ్ణి నిర్మల భావమనే ఆచ్ఛాదనతో సంరక్షిస్తూ ఉంటుంది. ఏవిధంగా మాతృమూర్తి పాత్రతో పాలుగుడిపి బిడ్డయొక్క ఆకలిని పోగొడుతుందో భక్తి జనని భగవచ్చరితామృతపానంతో అనగా ఉపనిషద్వాక్యామృతపానంతో, మనోగతమైన వికారములను పోగొడుతుంది. భక్తి, భక్తునిచే రుద్రాక్షధారణం గావింపచేసి, భస్మధారణం చేయించి, అంగరక్ష గావిస్తుంది. జనని బిడ్డను మంచమునపరుండబెట్టి కాపాడునట్లు భక్తిజనని, భక్తుని ఈశ్వరధారణాపర్యంకమున ప్రవేశింపచేసి, సేదదీర్చి, పాలిస్తుంది.

ఆహా! ఎంతటి రక్షణ కల్గిస్తున్నదీ భక్తి? తాత్పర్య మేమన భక్తరక్షకము, భక్తిగాక వేరొకటి లేదని రూఢి యగుచున్నది. కావున నామనస్సు అవిచ్ఛిన్నంగా నిర్విరామంగా, నిరాతంకముగా సర్వకాల సర్వావస్థలయందు, దేశ, కాల, మాన పాత్రభేదములందును ఈశ్వర పాదారవింద ధ్యానమగ్నమైయుండునట్లను గ్రహింపుమా, యని ప్రాధేయపడుచున్నాం.

భక్తిలక్షణాన్నీ, భక్తిస్వరూపాన్నీ, భక్తి రక్షించే విధానాల్నీ పరిశీలించినమీదట భక్తి వైచిత్ర్యాన్ని స్థాలీపులాక న్యాయంగా పరిశీలించి, ముగిద్దాం. శివభక్తి వైచిత్ర్యాన్ని శంకరభగవత్పాదులు శివానందలహరిలో...

*మార్గావర్తితపాదుకా పశుపతే రంగస్య కూర్చాయతే*
*గండూషాంబునిషేచనం పురరిపో ర్దివ్యాభి షేకాయతే*
*కించిద్భక్షితమాంసశేషకబళం నవ్యోపహారాయతే*
*భక్తిః కిం న కరోతి! అహో! వనచరో భక్తావతంసాయతే!*

ఈ శ్లోకంలో నిష్కల్మషమగు భక్తి కల్గిన కిరాతుడైన తిన్నడు భక్తాగ్రేసరుడుగా కీర్తింపబడటానికి కారణం భక్తిమాత్రమేనని, భక్తికి అసాధ్య మేమియులేదనియు, అద్దాని వైచిత్ర్యాన్ని నిరూపించు కథ ఇది. ఎంతో నడచిన కాలిచెప్పులను మహేశ్వర లింగంపై భూమధ్యం వద్ద ఉంచి, తన కన్ను పెకలించే ప్రయత్నం చేసిన తిన్ననికి పాప మేమాత్రమూ అంటలేదు సరికదా, దానిని కనుబొమలమధ్య కూర్చగా గ్రహించాడు మహేశ్వరుడు. పుక్కిలించిన నీటితో శివలింగాన్ని కడిగితే, దానిని అమృతాభిషేకంగా గ్రహించి, తనకు నివేదనగావించిన, సగమే, కొఱికి చవిచూచిన ఉచ్ఛిష్టమాంస శకలాన్ని ఆప్యాయంగా ఉపాహారంగా స్వీకరించాడా త్రినేత్రుడు. ఆహా! భక్తియొక్క వైచిత్ర్యాని కిది పరాకాష్ఠ. అందుకే 'భక్తిప్రియో మాధవః' అని నానుడి. ఇలా చెప్పకుంటూ పోతే... భక్తితో భగవంతుణ్ణి వశ్యంకావించుకొనిన అనేకమంది భాగవతులను గూర్చి ముచ్చటించుకోవాలి. ఒక అంబరీషుడు, ఒక గుహుడు, ఒక శబరి ఇత్యాదిగా...

భక్తికి మించిన మోక్షసాధన మెందును లేదని ఎల్లరు భక్తిమార్గావలంబులై, రక్షింపబడాలని ఆకాంక్ష.

*'సర్వే జనాః స్సుఖినో భవంతు'*



ఆశ్రమమంలో నాగేంద్రుని పూజను నిర్వహిస్తున్న మాతాజీ





రామానంద తీర్థగారితో మాతాజీ



ఓంకార స్వామివారి 111వ జన్మదినవేడుకలలో ఒక దృశ్యం



స్వామీజీ జన్మదినవేడుకలలో అన్నపూర్ణక్షేత్రంలో మాతాజీ

# మౌనము

- హుస్సేన్‌షా (సప్తమ పీఠాధిపతి)
శ్రీ విశ్వవిజ్ఞానవిద్యాఆధ్యాత్మికపీఠము, పిఠాపురం.

*శ్రీ శాంతి ఆశ్రమ పీఠాధిపతి పూజ్య మాతాజీ జ్ఞానేశ్వరికి శుభాకాంక్షలతో అందించిన వ్యాసమిది*

ప్రపంచమందు యోగియనబడు బాహ్యవేషధారులలో మౌనమను మూగతనము తరుచుగా చూస్తున్నాము. ఇది సృష్టిలో నుండే మానవులను మోసముచేయుటకు చాలా నుపయోగకారిగయుండును. ఇట్టి మౌనము చూచి ప్రజలు స్తోత్రముచేయుట గాంచినప్పుడు యెంతయు గర్హించవలసి యున్నది.

సృష్టికి అది మానవత్వము మూగగనే యున్నది. అది బుద్ధియొక్క వికాసము సంజ్ఞగా మార్చినది. ఆ సంజ్ఞను ఆకలిగ యున్నప్పుడు తన అయిదు వ్రేళ్ళను నోటిదగ్గఱపెట్టి తన యెడమచేతితో పొట్టను చూపిననతడు అన్నార్తుడని తెలుసుకొనగలము. ఆ చేయి దొప్పగ పెదవులకు అనించినప్పుడు దాహార్తుడని తెలియచున్నది. ఇటువంటి సంజ్ఞారూపములో ఆరంభమైన ఒక గీతను వక్రింపజేసి వర్ణములుగ దిద్ది ఆ వర్ణములకూర్చి పదములుగ మార్చి ఆ పదములు వాక్యములుగ మారినప్పుడు సంజ్ఞారూపమైన మూగతనము పోయి, ధ్వనితో కూడిన యిచ్ఛారూపములను నెరవేర్చుకొని, వాఙ్మయముగా మారి, ప్రబలి భాండాగారము నిండి, వాటియొక్క పరిణామము ఆధ్యాత్మిక రూపంలో ఈశ్వర రసస్వరూపనిర్ధారణను చేయగల శక్తి గడించినది.

మానవునిలో పంచేంద్రియములవలన గలుగు చలనము, ఆత్మను అనుగమించి హాయినికలుగజేయు చున్నది. అందు సుఖము, దుఃఖము, శోకము, ఆనందము కలుగజేయుచున్నది. వీటన్నింటికి ప్రాతిపదికమైన కంఠధ్వని. దానిని మాయింపజేయుటకు మౌనమను పేరుపెట్టి జీవికి భరింపరాని హింసపెట్టుచు ఆత్మను నాశనము చేయుచున్నారు. కావున యీ మౌనమను మూగతనము కంఠధ్వని రూపములో ధ్వనించకపోయిన ప్రజ్ఞారూపంలో తనకు కావలసిన విషయములు విషయేచ్ఛలు అది ఉత్కృష్టములో నికృష్టములో నెరవేర్చుకొనగల సాధ్యముగనున్న మాట నిజము.

ఈ మౌనధారులు ఈ ప్రజ్ఞారూపము కూడా మాని, కేవలము మౌనధారులైతే సంతోషము. అట్లుకాక యిదే మౌనమని నిశ్చయించి గ్రహణజ్ఞానేంద్రియములలో నొకటైన నోరు, కంఠధ్వని మాయింపచేసినట్లు తనకండ్లు, వాటిశక్తియైన చూపు (దృష్టి) మాయింపచేయుటకూడా ఒక మాహత్మ్యముగ వెలిబుచ్చు మౌనితనకండ్లకు గంతలు గట్టిన మౌనమందు తన ఆత్మ ఎంత క్షోభపడుచున్నదో దృష్టిమృగ్యమైనప్పుడు తనకు కలుగు యిక్కట్లుతో పోల్చి ఆచరించి ప్రతివాని ఆత్మకు ఆత్మక్షోభ తెలియగలదు.

ఇట్టి స్థితికి వచ్చి విమర్శించిన వాగవయవమును బంధించి కంఠధ్వనిని మృగ్యముగ జేయువాని ఆత్మయెంత క్షోభించునో తెలియగలదు.

# మౌనం

రచన - శ్రీపురాణపండ "శ్రీచిత్ర" సాహిత్యభారతి

స్వామిని వినమ్రానంద సరస్వతి (శ్రీ శాంతిఆశ్రమమం) వారి కరపత్రం అందుకున్నాను. పరమానందభరితుడ నయ్యాను. శుభముహూర్తాన శ్రీ ఓంకార స్వాములు స్థాపించిన శాంతిఆశ్రమ వ్యవస్థాపకురాలు, సరస, సహృదయ, సహకారప్రియ, సహన, సద్గుణ, సహనశీలియగు మాతాజీ జన్మదినోత్సవ కరపత్రం చూడగానే వాణీ - వినాయకులు భాషా భావం అందిచారు. కరమునందలి లేఖిని అక్షరాల నిచ్చి సహకరించింది. మాతాజీ 75వ అమృతోత్సవ శుభసమయాన ఈ అక్షరచిరుకానుకను అందిస్తున్నాను. ఈ నా భాషా సిరి, భావసంపద జ్ఞానేశ్వరీ మాతాకు అంకితం.

మౌనం - ధ్యానం - మానవ సేవలు!
అందరి - కవి - తమ కర్తవ్యాలు !
ఆరోగ్యానికి - ఆయుర్వృద్ధికి !
శ్రేయోదాయక శుభస్కరాలు !

మౌనం పండితలక్షణమని
మౌనేన కలహం నాస్తియని
ఎందరో చెప్పగ వింటుంటాము
అందరి నోటా వింటుంటాము

తుష్టిని పుష్టిని కలుగ జేయును !
తేజో ఓజస్సుల నందజేయును!
స్వల్ప వ్యవధిలో అనల్పమగు -
తృప్తి సంతృప్తిని దరికి చేర్చును !

మితభాషులకే అమిత గౌరవం
మిత భాషులకే మిత్రబృందం
సంఘమందున సమాజమందున
లభించి తీరును నమ్మండి

సమత, మమత, మానవతలు -
మౌనం - ధ్యానం - మానవ సేవలు
పురుషార్థాల కవి మించినవి !
పుణ్యపురుషుల కవి ఎంతో మంచివి!

వాచాలురవాక్కుకు విలువ ఉండదు
ఆచారహీనులకు ఆదరణ ఉండదు
మితభాషు లెప్పుడూ దేవతాసములు
జగతిలో వా రెపుడు మహాఘనులు

వస్తుంది. పరిప్రశ్న చేత సందేహ నివృత్తి గూడ. నివృత్తి స్థిరం కావడానికి ధ్యానం కావాలి. అందుకే "ప్రత్యయైకతానతా ధ్యానమ్" యోగసూత్రం చెప్పింది. లక్ష్యభూత సంస్కారానికి లేదా చింతనకి తద్భిన్న సంస్కారం లేదా, చింతన రాకుండా చూచుకుంటూ లక్ష్యంలో నిలిచేది లేదా స్థిరపడేది చేసే క్రియే ధ్యాన మనబడును. "ధ్యానే నాత్మనిపశ్యంతి" "శ్రద్ధా భక్తి ధ్యానయోగా దవేహి" అనే శ్రుతిస్మృతి వాక్యాలు పై విషయాన్నే ధృవీకరిస్తాయి. జీవుడు లక్ష్యేతర ప్రపంచ సంస్కారాలు వాటిని సాధించేది ఎన్నో ప్రయత్నాలు అవగాహనలు సేకరిస్తాడు. కాని వాటిలో ఏ కొద్దిపైనా పరమార్థసాధనకి సాధించినపుడు ఈ మానవజన్మకు సార్ధకత వస్తుంది. ఈ ధ్యానమే పరిపక్వదశకు వచ్చినపుడు మౌనంగా మారుతుంది. వాఙ్మౌనం మౌనమే అయినా అది మనోమౌనానికి ఒక సాధన మాత్ర అంగము. సాధ్యము మనోమౌనం. మానసిక సర్వసంకల్పసంస్కారశూన్యత్వం మనోమౌనము. దానికి వాఙ్మౌనం అంగము మాత్రం. దానిలో వాక్కు పని చేయకపోయినా సంకల్ప ప్రభావముంటుంది. తిరిగి బాహ్యప్రపంచం లేకపోయినా ఆంతరిక ప్రపంచం నిర్విరాముగా నడుస్తూనే ఉంటుంది. అలాంటపుడు ధ్యానంచే కలిగే మౌనానికి అవరోధం వస్తుంది. భగవంతుడు "మౌనం చైవాస్మి గుహ్యానాం" అని చెప్పిన మాట మనోమౌనానికి చెప్పిందికాని వాగ్మౌనానికి సంబంధించింది కాదు. అందుకే "నిశ్శబ్దో బ్రహ్మ ఉచ్యతే" అను ఆర్షవాణి ఇక్కడ సార్థక మవుతుంది. ఎందుకు?"యతో వాచో నివర్తంతే" అను శ్రుతివాక్యం ఆ తత్వాన్ని వాగాదిఇంద్రియాలు గ్రహించలేవు, పొందలేవని నిక్కచ్చిగా చెపుతుంది. అంచేత సంస్కారరాహిత్యమైన పరిశుద్ధ మనస్సు తదాకారాకారావృత్తి ద్వారా ఆవరణభంగాన్ని సాధించినపుడు తత్వస్ఫురణ లేదా అవగాహన నిశ్చితమగును. అందుకని సేవచే ధ్యానం దానిచే శుద్ధ మౌనం. ఈ మూడు ఒకటి ఇంకో దానికి సాధనము లేదా పూరక మవుతాయి. ఏ ఒక్కదానిచేతనూ సాధకుడు లక్ష్యాన్ని చేరుకోలేడు. లేదా ఒకటి లేక తరువాతది సిద్ధించనే సిద్ధించదు.

ప్రియాత్మీయులారా!

పైన వివరించుకున్న ప్రక్రియకు కేవలం మానవోపాధి ఒక్కటి మాత్రమే పవిత్ర ఉపకరణ లేదా సాధనయని మనం గుర్తించక తప్పదు. అందుకే జీవుడు ఈ నావను ఈ పని ముట్టును "మహతా పుణ్య పణ్యేన క్రీతేయం" అను వాక్యానుసారం తాను జన్మాంతరాల్లో సంగ్రహించిన పుణ్యంచేత కొని తెచ్చుకున్నప్పుడు దేనికి ఎలా ఎంత వాడుకుని సార్థకం చేసుకోవాలో గ్రహించాలి. అలా కానపుడు ఈ పవిత్ర వస్తువును బూడిదలో వేసిన హవిస్సులాగా కేవల ప్రాపంచిక భోగాలకే భోగసాధనకే వినియోగిస్తే తిరిగి ఇలాంటి దానిని పొందగలమా? మానవజన్మ రావడం, శ్రోత్రియ బ్రహ్మనిష్ఠుడగు సద్గురువు లభించడం వారినుండి తత్వాన్ని గ్రహించి లక్ష్యాన్ని సాధించడమనేది ఎంత పుణ్య విశేషమో మనం వాస్తవికంగా విచారించగలగాలి. అలా విచారించినపుడే ఈ ఉపాధిని మనం పొందినందుకు సార్థకత.

పవిత్రభావం కలిగి చిరస్థిర నిలకడతో గురుసేవే పరమలక్ష్యంగా భావించి ఈ మానవోపాధిని సార్థకం చేసుకుంటూ ఉన్న ప్రస్తుత "శాంతిఆశ్రమాధిపతులు" ఆదరణీయ శ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీవారు ధన్యులు. సేవ, బ్రహ్మచర్యం, బ్రహ్మచింతన విశ్వశాంతి యనే అంశాలు కేవలం ఉపన్యాసాలల్లో వల్లించడం చాలా మందికి

# "విశ్వశాంతికి వ్యక్తి శాంతియే అవసరం"

- బ్రహ్మచారి భాసచైతన్య

మాతాజీ వినమ్రానందగారికి, మీ సూచన మేరకు అమృతోత్సవ సంచికకు పంపిన ఈ వ్యాసమును స్వీకరింపగలరు.

ఈనాడు సమాజములో ప్రతి ఒక్కరూ స్టేజ్ పైకి ఎక్కిన వెంటనే "లోకంలో శాంతి కావాలి.. శాంతి కావాలి" అని అరుస్తూ ఉంటారు. కాని ఆ శాంతి అంటే ఏమిటి? శాంతి అనేది ఏవిధంగా వస్తుంది? అనేది చూపరు.

ఒకరి చేతిలో లాఠీ కర్ర, ఒకరి చేతిలో రాజకీయ దండం, ఒకరి చేతిలో చట్టం, ఒకరి చేతిలో బాంబులు మొదలైనవి ఉంచుకొని శాంతి శాంతి అంటే వస్తుందా? రాదు సరికదా? ఇటువంటి వారు చంద్రమండలానికి వెళ్ళి వచ్చినా శాంతి అనే సుఖమును పొందలేరు.

శాంతికి మూలమైన సత్త్వ రజస్తమో గుణములను అణగద్రొక్కినప్పుడే మనఃశాంతి లభిస్తుంది. ఈ మూడు గుణములపైన విరక్తి, ఉపేక్ష, అనాసక్తి అనే మూడింటిని పెంచుకోవడానికి మనం ప్రయత్నం చేయాలి. అప్పుడు మనలోపల ఉన్నటువంటి ఆలోచనా సరళి కూడా మారి మనకు శాంతి లభిస్తుంది. కాబట్టి మొట్టమొదటగా మన మనస్సును శుద్ధి చేసుకోవాలి. ఏవిధమైన దుష్ట భావాలు రాకుండా చేసుకోవాలి. ఉదా:- మనం ఉన్న గదిలోనికి పాముగాని, తేలుగాని ఏదైనా విషజంతువు వెళ్ళిందని ఎవరైనా చెపితే ఆగదిలో మనం ప్రశాంతంగా నిద్రపోగలమా? పోలేము. వాటిని పట్టి బయటికైనా పంపించాలి, లేదా వాటిని కొట్టి ప్రాణమైనా తీయాలి. లేకపోతే మనం నిద్రపోలేం. ఆ గదిలోనికి వెళ్ళాలన్నా భయంగా ఉంటుంది. అదే విధంగా మన లోపల ఉన్న కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే "విష పురుగు"లను దూరం చేసుకొనుటకు ప్రయత్నం చేయాలి శాంతిని పొందాలంటే.

ఇక్కడ భయం అనేది ఎందుకు వచ్చిందంటే నాకు ఆ పాముగాని, తేలుగాని కరిస్తే కష్టం వస్తోంది కదా? అని, ఈ శరీరముపై ఉన్న "రాగం" వల్ల భయం వచ్చింది. "ద్వే భయం భవేత్" అన్నారు. రెండు ఉంటేనే భయం. లేకపోతే అక్కడ భయమే లేదు. రాగం కల్గినవానికే భయం. ఇది రాగముగా ప్రారంభమై, క్రమక్రమేణా రోగముగా మారుతుంది. కాబట్టి ప్రారంభములోనే దాన్ని అణచివేయలి. "మొక్కై వంగనిది మ్రానై వంగునా"? మొక్కగా ఉన్నప్పుడే దానిని మనకు అనుకూలమైనదిగా వంచుకోవాలి. అది పెరిగి పెద్ద వృక్షమైన తరువాత దానిని వంచటానికి వీలు కాదు. అందువలన మన మనస్సును మన అదుపులో ఉంచుకోవటానికి ప్రయత్నం చెయ్యాలి. "తినగ తినగ వేము తీయగనుండు" అనే విధంగా కొంత కాలానికి మన మనస్సు మన అధీనమైతే అప్పుడు శాంతి లభిస్తుంది.

ఒక గృహ యజమాని శాంతి స్వరూపుడైతే, ఆ గృహము శాంతిమయ మౌతుంది. ఒక గృహము శాంతితో కూడినప్పుడు గ్రామములో కూడా శాంతిని ప్రవేశపెట్టవచ్చు. ఒక గ్రామం శాంతితో ఉన్నప్పుడు మిగిలిన

# సేవ

- బ్రహ్మచారి వంశీచైతన్య,
శ్రీ చైతన్య యోగాశ్రమము, చిత్తూరు.

పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతగారి అమృతోత్సవ సంచికకు అందించుచున్న నా సేవను స్వీకరింతురు గాక!

నేటి సమాజంలో ప్రతి ఒక్కరము ఈ సేవ అనే పదాన్ని అనేక మంది అనేక చోట్ల అంటూ ఉంటుంటే వింటూనే ఉన్నాము. అయితే చాలా కొద్ది మంది సేవ అనే నిగూఢమైన భావాన్ని వారి వారి జీవితాలలో నిరూపించి, ఆదర్శంగా నిలిచారు. ఇంతటి పవిత్రమైన కార్యం వీరి వల్ల జరిగింనదంటే అది కేవలం వారిలో ఆ భగవంతుడి శక్తిపట్ల ఉన్న శరణాగతియే కారణం. అలా కాకుండా చాలా మంది సేవ అంటే ఏదేదో చేసేసి చేతులు దులుపుకోవడ మనుకుంటారు. ఇలా చేతులు దులుపుకోవడంలో చేతులు తడుపుకోవడమే అటువంటివారి లక్ష్యం. కొంతమంది చేసే సేవ, వారుపొందే బిరుదులు సన్మానాల మీద ఆధారపడి ఉంటుంది. అవి లేకపోతే వారు పూచికపుల్ల కూడా తీయడానికి ముందుకు రారు. ఇందుకు కారణం ఒక్కటే వారిలో స్వచ్ఛమైన హృదయం లేకపోవడం. మరియు భగవంతుని యందు అర్పణ బుద్ధి లేకపోవడం. ఇలాంటి వారిని శాస్త్రం కూడా హెచ్చరిస్తుంది. "అసూర్యా నామ తే లోకాః యే అవిద్యా ముపాసతే" జ్ఞానవిహీనమైన కర్మలు లేక సేవలు ఎవరైతే ఆచరిస్తారో అటువంటి వారు అంధకారబంధురమైన వెలుగు లేని చీకటి లోకాలను పొందుతారు. అలాగే జ్ఞానం లేని కర్మ లేక సేవ, చేసే వాళ్ళు ఎటువంటివారో భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఇలా అంటాడు ..

*దూరేణ హ్యవరం కర్మ, బుద్ధియోగా ద్ధనంజయ! ।*
*బుద్ధౌ శరణ మన్విచ్ఛ, కృపణాః ఫలహేతవః॥*

ధనంజయా! సమత్వ బుద్ధియోగం కంటే కామ్య కర్మ చాలా అల్పమైనది. కాబట్టి ఆ సమబుద్ధిని ఆశ్రయించు. కర్మఫలానికి కారకు లయ్యేవారు పిసినిగొట్టులు.

ఎందుకని ఇక్కడ కృష్ణుడు ఇలా అన్నాడు అనే విషయాన్ని పరిశీలిస్తే, విషయం తేటతెల్లమవుతుంది. లోకంలో కర్మ చేసినప్పుడు ఏదో ఒక ఫలితం రాకుండా ఉండదు. ఆ ఫలితం ధనం రూపంలో కావచ్చు లేకపోతే కీర్తి రూపంలో కావచ్చు. ఏదైనప్పటికీ ఇవన్నీ భౌతకమైనవే. అంతే కాకుండా చాలా అల్పమైనవి కూడా. అయితే కర్మ దేనికి చేయాలి? అసలు మానవుడు పుట్టిందే కర్మలాచరించి జన్మజన్మలకి కారణమైన వాసనలని క్షయం చేసుకుని జన్మరాహిత్యాన్ని అంటే మోక్షం పొందటానికి. ఈ విషయాన్ని తెలుసుకోవడమే ఇక్కడ బుద్ధియోగం అనే పదానికి అర్థం. దీనినే సమ్యక్ జ్ఞానం అంటారు. ఇటువంటి జ్ఞానంతో కర్మలాచరించడం ప్రారంభించినప్పుడు మానవుడు అంతరంగంలోనే ఉన్నతమైన శాంతిని శాశ్వతమైన సుఖాన్ని పొందగలడు. మరి ఇంతటి ఉన్నతమైన దాన్ని వదిలి అల్పమైన భౌతికఫలాన్ని కోరుకునేవారు పిసినిగొట్టులే (కృపణాః) అని

కాదు చదివేసి వదిలేయటానికి. ఇటువంటి వారితో మనల్ని పోల్చుకుని మనం ఎంతవరకు మన జీవితంలో వీటిని పాటిస్తున్నామో చూచి ప్రతి ఒక్కరూ మారాలి. ఎందుకంటే బలవంతంగా ఎవరినీ మార్చలేము. అందుకే హిందూధర్మం ఇటువంటి మహాత్ముల గాథలు శాస్త్ర విషయాలు ఎవరికి వారు స్వబుద్ధితో విచారణ చేసి తెలుసుకోవాల్సిందేనని గట్టిగా చెప్పింది. ఎందుకని ఇలా చెప్పిందంటే మనిషి తన బుద్ధి విశ్వసించి నిర్ణయించిన దానినే ఆచరిస్తాడు కాబట్టి. హృదయంలో నిష్కల్మషమైన భగవత్ప్రేమతో బుద్ధి ప్రేరేపింపబడి స్వచ్ఛమైన మనసుతో ఇతరుల అవసరాలను గుర్తిస్తూ శరీరంతో కష్టపడి పనిచేయడమే నిజమైన సేవ. ఇందులో ఏ ఒక్కటిలేకపోయినా అది కేవలం శ్రమయే అవుతుంది. దానివల్ల అతను అలసిపోతాడు. ఇతరులకు ప్రయోజనం ఉండదు. అలుపెరగనిది నిజమైన సేవ. సేవలో తనని తాను మరచిపోతాడు ఇతరులలో తనని చూసుకుంటాడు. కేవలం తన అహంకారాన్ని తృప్తిపరచుకోవాలని కనక ప్రయత్నం చేస్తే అది పచ్చి స్వార్థమే. ఇందులో అహంకారపు ఛాయలు ఏమాత్రం పొడచూపినా చేసిన కర్మని సేవ అని చెప్పకోవడం ఎండిపోయిన వృక్షం వంటిదే. వృక్షం ఏపుగా పెరిగి పచ్చగా విస్తారంగా కొమ్మలు పరచుకోవాలంటే వ్రేళ్ళు భూమిలోపలే ఉండి చెట్టులోని ప్రతి కొమ్మకూ, ప్రతి చిటారి కొమ్మకు ప్రతి చిగురుటాకు వరకూ సారాన్ని పంపాలి. నేనే చెట్టు మొత్తానికి ఆధారం అన్ని బయటకు కనిపించాలని వ్యక్తిత్వం సారంలేనిదిగా, నిష్ప్రయోజనంగా తయారవుతుంది. కాబట్టి సేవచేసే ప్రతివారు గుర్తుంచుకోవలసినది నిరహంకార భావన. నిస్వార్థ చింతన. సేవ ప్రతి వ్యక్తి జీవితంలో వ్యష్టినుండి సమిష్టికి ఎదగడానికి ఒక చక్కనైన సాధన. జీవితాంతం సేవలందించడానికి బ్రతకాలికాని సేవలందుకోటానికి ఏమాత్రం కాదు.



జంతుసేవలో శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి, మాతాజీలు.

రీతిలో కర్మలు చెయ్యాలంటే, నిష్కామ కర్మాచరణయే ఏకైక మార్గము. అనగా నిస్స్వార్థసేవ ద్వారానే చిత్తశుద్ధి కలిగి, క్రొత్త కర్మబంధా లేర్పడకుండ ఉండి, సంపూర్ణ వాసనాక్షయము ద్వారా మోక్షము సిద్ధిస్తుంది.

అయితే ఈ సేవ ఎలాగ చెయ్యాలి? ప్రపంచంలో ఎటు చూచినా ఇంకొకరి సహాయం అవసరం ఉన్న ఎందరో వ్యక్తులూ, ఎన్నో జీవరాశులూ కనిపిస్తూనే ఉంటారు. సేవ అనేక విధాలుగా చెయ్యవచ్చు. తలిదండ్రులకు, గురువులకు, పిల్లలకు, దేవతలకు, దేవమందిరాలకు, భక్తులకు, బాధితులకు, అనాధులకు, రోగులకు, నిరుపేదలకు, ఆర్తులకు, దళితులకు, ఇంకా ఇంకా అనేకవర్గాలవారికి సేవలు చేయవచ్చును. అన్న, వస్త్ర, విత్త, వసతి, విద్యా, జ్ఞానాది, దానాలూ, వైద్యసేవ, శారీరికసేవలాంటి సేవలూ, ఎన్నెన్నో చేయవచ్చును. సమాజంనుంచి మనం అనేకమైన ప్రయోజనాలను పొందుతున్నాం. బదులుగా మనం సమాజానికి ఏమి చేస్తున్నాము? సేవ ద్వారానే ఆ ఋణాన్ని తీర్చుకోవాలి. మనకు లభించిన శరీరము, బుద్ధి, మేధాశక్తి, ధనము, అధికారము, ఇతర సంపదలన్నీ దైవమునుండి, ప్రపంచమునుండి, సమాజంనుండి వచ్చినవే. అందుచేత వాటిలో కొంత భాగమునైనా సమాజానికి, ప్రపంచానికి, దైవానికీ సమర్పించడం మన ధర్మం. ఇది సేవ ద్వారానే సాధ్య మవుతుంది.

స్వార్థపరత్వము, భావకాలుష్యము, ప్రబలియుంటున్న నేటి ప్రపంచంలో, పవిత్రమైన సేవాకార్యము కూడా ఒక రాజకీయ వ్యాపారంగానే పరిణమించే ప్రమాద మున్నది. ప్రతిఫలంకోసము, స్వప్రయోజనాలకోసము, పలుకుబడి, ప్రచారాలకోసము, గ్రాంటులు, విరాళాల దుర్వినియోగంకోసము, రాజకీయలబ్ధికోసము, ఇప్పుడు "సేవ" ఒక సులభమైన అవకాశమై యున్నది.

నిజమైన సేవచేయడానికి అత్యంత సేవాభావ ముండాలి. సేవ ఇంకెవ్వరికో చేస్తున్నట్లు భావించరాదు. సేవద్వారా, తనయొక్క ఆధ్యాత్మికఉన్నతిగురించే చేస్తున్నట్లు భావించాలి. "ఈసేవ నేను చేస్తున్నాను" అని గాని, "నాకు పుణ్యం వస్తుంది" అని గాని తలంచరాదు. తనలోని ఆత్మ, ఇతరులలోని ఆత్మ ఒక్కటే గనుక ఎవరికి సేవచేసినా తనకు తాను సేవచేసుకున్నట్లే అని భావించాలి. సాక్షాత్తు సర్వాంతర్యామి అయిన ఆభగవంతుడే సేవితుల రూపంలో వచ్చి, సేవచేయించుకుంటున్నాడని, తనకు సేవచేసే భాగ్యం లభించిందనీ ఆనందించాలి. అప్పుడది, దైవసమర్పిత సేవ అవుతుంది. అంతా ఏకాత్మయే అని తెలుస్తుంది. స్వపరభేదము నశిస్తుంది. అహంకార దమనం సులభ మవుతుంది.

కర్మయోగం ద్వారా వాసనాక్షయ మవుతుంది. మానవసేవయే మాధవసేవయని, సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు అని సేవచేయడం ద్వారా భగవదర్పణ అయిందని విశ్వసించడం భక్తి యోగసాధన అవుతుంది. సర్వమూ వాసుదేవమయమే అనే, నాలోని ఆత్మ, సర్వభూతాంతరాత్మ ఒక్కటే అనీ గ్రహించడంద్వారా జ్ఞానయోగసాధన అవుతుంది.

ఈ విధంగా, నిస్స్వార్థ నిష్కామ సేవద్వారా, ఆధ్యాత్మిక పురోగతి కలిగి, మోక్షసిద్ధికి సాధన మవుతుంది.

*హరిః ఓం తత్సత్.*

సత్యంను తెలుసుకోవడం, సత్యమునే పలకడం అనుకున్నంత సులభకార్యం కాదు. భగవత్ సేవాక్రమంలో సత్యమును అనుసరించడం ఒక ప్రధాన భాగం. అది కూడా దైవార్పణమే. భగవదర్పణ కోసం చేసే ప్రతీ పనీ త్రికరణముల ద్వారా ఒక మహాయజ్ఞమే.

సత్యం, ధర్మం కవలపిల్లలవంటివి. ధర్మం ప్రధానంగా రెండు రకాలు. ఒకటి నైతిక ధర్మం, రెండవది సామాజిక ధర్మం. ప్రతీవారు ఈ రెండింటిని పాటించాలి. మనోవాక్కాయ కర్మలందు ధర్మమును పాటిస్తూ ప్రవర్తించడం ఒక మహాయజ్ఞంవంటిది. అంతే కాదు అది కత్తిమీద సాము వంటిది.

ప్రస్తుతకాలంలో, వృత్తి ధర్మాల సంగతి అటుంచితే, కనీసం మానవ ధర్మం కూడ కనుమరుగైపోతోంది. మనిషి కనీస అవసరాలు స్వార్థ ప్రయోజనాలకోసం కుంటిసాకులు, గుడ్డిసాకులు చెప్పుచూ, అధర్మాలనే ధర్మాలుగ చలామణి చేసేందుకు మాత్రమే అహర్నిశలు పాటుపడుచున్నాడు. ధన సంపాదన, కుటుంబపోషణ, కన్నబిడ్డల పెంపకం, సక్రమవిధి నిర్వహణ, సాటి మనిషిని మనిషిగా చూడటం, ఇతరులు స్వేచ్ఛ, హక్కులకు భంగం వాటిల్లకుండ నడచుకొనటం - ఇవి, మనిషి జన్మ ఎత్తిన ప్రతివారు పాటించవలసిన కనీస ధర్మాలు.

పైన చెప్పినట్లు - "స్వధర్మే నిధనం శ్రేయః, పరధర్మో భయావహః" అన్న ఆర్యోక్తి ననుసరించి - ఎవరి ధర్మమును వారు పాటించాలి. సత్యపాలన ఎంత కష్టంతో కూడినదో, ధర్మపాలన, ధర్మవర్తనలు కూడా అంతే శ్రమతో కూడినవి.

ధర్మవర్తనలోని అంతర్భాగమే సత్యం, సత్యమును పాటించడంలో అనుసరించవలసిన ప్రధాన పద్ధతే ధర్మవర్తన. ఆ విధంగా సత్య ధర్మములు కవలపిల్లలే కాదు అవి పరస్పరఆశ్రయాలు కూడా.

ఇంక మూడవ యజ్ఞం "మౌనం". "మౌనేన కలహో నాస్తి" అన్నారు పెద్దలు. మునుల దగ్గర నుండి సామాన్యుల వరకు మౌనమును "వ్రతం"గా పాటించడం మనకు తెలిసినదే. మౌనం బహుళార్థ సాధకమేగాక కొరుకుడు పడని మొండి సమస్యలు కొన్నింటిని పరిష్కరించగల గొప్ప, దివ్య ఔషధం కూడ. సత్యాన్వేషణకు మౌనం ఉత్తమసాధనం. ఏకాగ్రత, విచక్షణావకాశం, బుద్ధికుశలతల సాధనకు, ధర్మమార్గానుసరణకు "మౌనం" మహత్తర సాధనం. సత్య, ధర్మాలకు మౌనం చక్కని వేదిక. అనుసరించే మార్గం ఏదైనా యజ్ఞభావనతో (భగవదర్పిత భావన) చెయ్యడం ముఖ్యం.

అందువల్లనే గౌతమబుద్ధుడు, రామకృష్ణపరమహంస, రమణమహర్షి, అరవిందుడు, గాంధీమహాత్ముడు, వినోబాభావే వంటి మహనీయులు సత్యం, ధర్మం, మౌన మార్గాలను తాము అనుసరించి, సాధించిన సత్ఫలితాలను తమ తర్వాతి తరాల వారికి సాటిలేని "కానుకలు"గా ఇచ్చేరు. అవి నేటికి విశ్వమానవాళికి మార్గదర్శకాలుగాను, వారు ఆదర్శమూర్తులుగాను నిలిచిపోయేరు.

మన పూజ్య మాతాజీగారు ఈ కోవకు చెందిన వారే అనడంలో ఎట్టి సందేహము లేదు.

వాని కంటికి ఆపరేషన్ చేయించి చూపు తెప్పించింది. ఇది ఆ సంస్థ అతనికి చేసిన సేవ. దృష్టి వచ్చిన తరువాత ఆ బిచ్చగాడు ఒక బట్టలషాపు ముందు పడుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో కొందరు దొంగలు తాళమును పగులగొట్టి దొంగతనానికి ఉపక్రమించారు. వెంటనే యాచకుడు మేల్కొని కేకలు వేశాడు. దానిని విన్న దొంగలు "పోరా గుడ్డి వెధవా" అని తిట్టి లోపనున్న బట్టలను, డబ్బును మూటలు కట్టుతున్నారు. ఈలోగా బిచ్చగాడు ఆషాపు యజమాని ఇంటికి వెళ్ళి విషయం చెప్పి చాలమందితో షాపు వద్దకు వచ్చాడు. వారందరు కలిసి దొంగలను బంధించి, పోలీసులకు అప్పజెప్పారు.

ఈ దొంగకు (బిచ్చగాడికి) ఆపరేషన్ సేవ అందించడానికి కావలసిన సొమ్మును ఈషాపు యజమానే లోగడ ఇచ్చినాడు. ఈనాడు షాపులోని బట్టలు, ధనము దొంగలబారిన పడకుండ రక్షించింది ఆ సేవయే. ఇది సేవాఫలము. షాపు యజమాని తానుచేసిన సేవకు ప్రతిఫలాన్ని ఆశించలేదు. ఐనా ఆసేవ వ్యర్థం కాలేదు కదా! వాని ధనాన్ని రక్షించింది కదా!

సేవలో నిమగ్నమైతే ఆకలి దప్పికలు ఉండవు. ఆరోగ్యవంతుడుగా ఆనందమైన జీవితాన్ని అతడు గడపగల్గుతాడు. ఆ సేవచేసినవాని జీవితం నిత్యకళ్యాణం పచ్చతోరణంగా సుఖమయ మవుతుంది. సేవ చేసేవానికి ఈర్ష్యా ద్వేషములు ఉండవు. శత్రుభయం ఉండదు. అతడు అందరిని సమానదృష్టిలో ప్రేమించగలుగుతాడు. అట్టివానికి ఆత్మవిశ్వాసము నిండుగా ఉండును.

1. శ్రీరామచంద్రునికి హనుమంతుడు చేసిన సేవ రామాయణములో సువర్ణాక్షరాలతో లిఖించబడిది కదా! నిజమైన సేవకుడు దాసహనుమాన్ వలె మిక్కిలి కీర్తి ప్రతిష్ఠలను పొందుతాడు.
2. మహాత్మాగాంధీ హరిజనోద్ధరణ అంటూ, అంటరానితనాన్ని నిర్మూలన చేసి సమాజ సేవకుడుగా ప్రసిద్ధి పొందాడు. అందువలనే అతడు మహాత్ముడైనాడు.
3. ఫ్లొరెన్స్ నైటింగేల్ యుద్ధంలో గాయపడిన వారికి సేవచేసి ఎంతో ఆనందించింది.
4. మదర్ థెరిసా చేసిన సేవ ప్రపంచప్రఖ్యాతిని పొందినది కదా!
5. అలాగే పూజ్య ఓంకార స్వామివారు అంగవైకల్యముతో నడువలేని "నిర్మల" అనే బాలికకు తన తుంటి ఎముకను దానంగా ఇచ్చి, జీవితాంతము తాను కుంటిగా నడచిన నిస్వార్థజీవిగా పేరుపొందారు. తన సేవను అందుకొని అందముగా నడచుచున్న ఆ బాలికను చూసి ఎంతో ఆనందించేవాడు.

ఈ విధంగా సేవాపరాయణుల సేవ ఆచంద్రార్కముగా, చిరస్థాయిగా ఉండును అని ఆర్యోక్తి. అట్టి నిఃస్వార్థమైన, ఆనంద ప్రపూర్ణమైన నిఃస్వార్థసేవ శ్రీ శాంతిఆశ్రమపు ప్రస్తుత పీఠాధిష్ఠాత్రి అయిన పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతగారికి అమృతోత్సవ జన్మదినమును వైభవముగా తలబెట్టినారని తెలిసి ఆమెకు జన్మదినము ఉపహారముగా నేను ఈ సేవాహారమును వినయముతో సమర్పించి, వారి ఆశీస్సులను కోరుచున్నాను.

# శ్రీ శాంత్యాశ్రమ సంగ్రహచరిత్ర

21-1-1895 పరమపూజ్య శ్రీ ఓంకారస్వామివారి జన్మదినము.

1907 పూజ్యశ్రీ స్వామీజీవారి సోదరి స్వర్గస్థురాలైరి (ఆ సోదరియే జ్ఞానేశ్వరీ మాతగా పునర్జన్మ ధరించి వచ్చినదని స్వామీజీవారు అనెడివారు).

1911 స్వామీజీవారు మొదటిసారి అమెరికా వెళ్ళి తిరిగి వచ్చుట, సుమారు 6నెలల తర్వాత ఋషీకేశ్‌లోని స్వర్గాశ్రమంలో నివసించుట.

1917 శ్రీ శాంతిఆశ్రమప్రధానకేంద్రమును తోటపల్లిలో స్థాపించుట.

1920 స్వర్గాశ్రమపీఠాధిపతి పంపిన విద్యార్థులతో నేటి శాంతిపాఠశాలకు బీజము పడినది.

1922 తోటపల్లిలోని శాంత్యాశ్రమ ప్రధానకేంద్రమునందు పాతప్రార్థనామందిరమును ప్రారంభించుట.

1923 అమెరికాకు రెండవసారి పర్యటనము. ఫిలడెల్ఫియాలో మరియా శాంతిఆశ్రమశాఖను స్థాపించుట.

1926 స్వామీజీ ఇండియాకు తిరిగివచ్చుట

1927 తెలుగులో "శాంతి" పత్రికను, ఇంగ్లీష్‌లో "PEACE" అను పత్రికలను స్థాపించుట.

1928 1) మూడవసారి అమెరికా పర్యటన, న్యూయార్క్‌లో అక్టోబర్ 26న పీస్‌ఫౌండేషనుసంస్థను స్థాపించుట.

2) బోస్టన్ మొదలగు ఇతర మహానగరములలో పర్యటించుట 'పీస్' ఆంగ్లపత్రికను ప్రారంభించుట.

1930 కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెలిస్ మహానగరంలో పీస్‌సెంటర్‌ను స్థాపించి ఆధ్యాత్మిక ప్రవచనములను నిర్వహించుట.

13-10-1931 మాతాజీ జ్ఞానేశ్వరివారి జన్మదినము మరియు అమెరికానుండి స్వామీజీ తిరిగి వచ్చుట.

1933 ఋషీకేశ్‌నుండి శ్రీ శివానంద స్వామివారు తోటపల్లిలోని శ్రీశాంతిఆశ్రమమునకు వచ్చి ఆశ్రమ కార్యక్రమములలో పాల్గొనుట.

1934 శాంతిమాతాజీ (జ్ఞానేశ్వరి మాతాజీ సోదరి) జన్మ.

1935 తుని పట్టణంలో శాంతిఆశ్రమశాఖను స్థాపించుట.

1936 విశాఖపట్నంలో శాంతిఆశ్రమశాఖను స్థాపించుట.

1964 తోటపల్లి ఆశ్రమమునందు మైత్రేయి ఆశ్రమమును ప్రారంభించుట.

23-3-1966 కాకినాడలోని అశోక్‌నగర్‌నందు శాంతిఆశ్రమశాఖను ప్రారంభించుట.

1966 సెప్టెంబరులో కోటగిరిశాంతిఆశ్రమశాఖయందలి నూతన ప్రార్థనామందిరమును అప్పటి తమిళనాడు గవర్నరు అయిన శ్రీ వి.వి.గిరి గారు ప్రారంభించుట.

1967 శ్రీ శాంతిఆశ్రమస్వర్ణోత్సవసందర్భముగా (Golden Jubilee) శ్రీ శాంతిఆశ్రమ ప్రధాన కేంద్రపు ఆవరణలో శ్రీ రామతీర్థ పీస్ ఇన్‌స్టిట్యూట్‌ను లోకనాయక్ శ్రీ జయప్రకాష్ నారాయణ గారు ప్రారంభించుట.

20-6-1968 1) హిమాలయ ప్రాంతంలోని (ఉత్తరాంచల్) ప్రధాననగరమైన "టెహ్రీ" పట్టణమునకు సమీపమున, గంగాతీరమందున్న శ్రీస్వామిరామతీర్థకుటీరము ఉన్న ప్రదేశములో నిర్మించబడిన "శ్రీరామతీర్థ మెమోరియల్ లైట్ పిల్లర్"ను ఆవిష్కరించుటకై, ప్రధానఅతిథిగా ఓంకార స్వామీజీ ఆహ్వానింపబడుట.

2) 40 రోజుల పాటు ఆశ్రమ భక్తులతో కలసి "టెహ్రీ" ప్రాంతము వరకు చిట్టచివరిసారిగా తీర్థయాత్రకు బయలుదేరుట.

1974 1) విశాఖపట్టణంలో శాంత్యాశ్రమశాఖయందు పాఠశాలను స్థాపించుట.

2) విశాఖపట్నంలో శాంత్యాశ్రమశాఖయందు బధిరుల (మూగ) పాఠశాలను (Deaf and Dumb School) ప్రారంభించుట.

3) కోటగిరిలోని శ్రీ శాంత్యాశ్రమశాఖయందు విశ్వశాంతి మెట్రిక్యులేషన్ స్కూల్‌ను (Vishwa Shanthi Metriculation School) ప్రారంభించుట.

4) రాజస్థాన్ రాష్ట్రంలోని బుంది నగరంలో పీస్‌సెంటర్‌ను ప్రారంభించుట.

5) హిందీభాషలో "శాంతి మ్యాగజీన్"ను ప్రారంభించుట.

21-1-1977 శ్రీ శాంతిఆశ్రమపు షష్టిపూర్తి (Dimond Jubliee) సందర్భముగా ఆశ్రమములోని శాంతిఆశ్రమ ప్రాథమికపాఠశాల, అన్నపూర్ణ భోజనశాలల మధ్య ఓంకార స్తూపమును స్థాపించుట.

1981 1) తోటపల్లి ఆశ్రమమునందు ఉన్నత పాఠశాలను ప్రారంభించుట.

2) శివానందఅతిథిగృహమునకు శంఖుస్థాపన చేయుట.

14-2-1981 3) పిఠాపురములో శాంతిఆశ్రమశాఖను ప్రారంభించుట.

10-6-1982 పూజ్యశ్రీ ఓంకారస్వామీజీ వారు సిద్ధిపొందుట.

# माताजी के साथ मेरा अनुभव

**- पुष्पलता गुप्ता**

मेरी करूणांमई, प्रेममई माता ज्ञानेश्वरी जी आपके चरणों मे बारम्बार प्रणाम

भगवान हमेशा स्वयं प्रकट होते हैं। ऐसे आप मेरे जीवन में आपकी कृपा से स्वयं मिली।

एक बार तारा, अनिरुद्ध, राधा आनन्द, अर्चना और रमणा आनन्दआश्रम से ऊटी जा रहे थे। तब पू.स्वामी सच्चिदानन्दजी ने बच्चों से कहा - आपलोग ऊटी जारहे है, वहाँ से तीस किलोमीटर पर कोटगिरी में ओंकार आश्रम है। वहाँ पूज्य माता ज्ञानेश्वरी जी रहतीं हैं। उनसे जरूर मिलना।

दयालू गुरू ने ही माताजी से मिलने का रास्ता बताया। बच्चे प्रेममयी माताजी से मिले (जाकर) उसकेबाद जब माताजी हैदराबाद एक भक्त के धर पर आई तब रतनलालजी और मैं पू. माताजी से मिले। दिव्य माताजी ने हमको दिव्य प्रेम में बाँध लिया। माताजी का प्रेम कली से फूल और फूल से दिव्य फल के रूप में विकसित हुआ। फूल की सुन्दरता और उसकी खुश्बू व फल के ताकत पर भी है। रस का कोई क्या वर्णन कर सकता है? इसका तो सिर्फ अनुभव कुछ हद तक कर सकते हैं। माँ का प्रेम और हर कार्य वर्णनातीत होता है। माँ बच्चे को प्रेम से देखती है। और बच्चा माँ को प्रेम से देखता है। वह आपस में कुछ बात नहीं करते हैं लेकिन सिर्फ महसूस करते हैं। प्रेम की कोई भाषा नहीं होती है। सिर्फ प्रेम प्रेम है। उसके लिए कोई शब्द नहीं है। माताजी अपना असीम दिव्य प्रेम हम सब पर बरसा रहीं हैं। माँ से कुछ माँगना नहीं पड़ता वह सबकुछ स्वयं ही देतीं हैं। मैं ऐसी आनन्दमई माँ के बारे में क्या लिख सकती हूँ। ये योडे शब्द आपकी ही कृपा से दिव्य प्रेम के दो फूल आपके दिव्य चरणों में अर्पित करती हूँ। आपकी कृपा ही सब कुछ है बाकी और कुछ नहीं।



# Message

**The Divine Life Society**
Sivanandanagar, Rishikesh
– **Swami Nirliptananda**, Vice-president

OM NAMO NARAYANAYA
Param Pujya Sri Swami Omkarji Ki Jai!

It gives me great happiness and joy to hear that the joyous and happy platinum Jubilee Birthday Celebrations of Most Revered and Beloved Mother Sri Jnaneswari Mataji, the foremost disciple of H.H. Swami Omkarji Maharaj, are going to be held on the 13th October, 2005. It is also very befitting and appropriate that a commemorative Souvenir is planned to be brought out on this auspicious, rare occasion.

Param Pujya Sri Swami Omkarji Maharaj was a very great Saint of the 20th Century who had dedicated his entire life to God and to the welfare of the entire humanity. He was a God-realised Saint and was a source of great inspiration and guidance to countless people. His writings and teachings are charged with the highest spiritual force and have served to awaken humanity from the slumber of ignorance and take them along the noble path of service to humanity and God-ward journey. Spreading the message of Universal Peace was the topmost aim of Swamiji Maharaj and he did everything possible to bring about an environment of Peace in the entire world, fostering brotherhood among human beings and instilling the sense of Unity of all Religions. Swamiji had set up Sri Shanti Ashram, The Mission of Peace. He had also established many other Peace Centres all over the world, like the Peace Centres in New York and Los Angeles in America, Kotagiri in India, etc. to serve as instruments of spreading the message of Peace and Love among all. Obviously, Sri Shanti Ashram is the hub of all the activity and the idealism with which it has been established is very clear from the front gate of the ashram itself, from which it "extends a hearty welcome to all the children of God, of all colours, castes, classes, religions and nations in the East and the West, to visit or stay permanently, in order to Realise the Goal of precious human birth – the Indwelling Light, Brahman, the One Changeless Reality." Swamiji Maharaj served the humanity through Sri Shanti Ashram and the work started by him is being continued sincerely and vigorously eversince.

There has been an excellent understanding and close relationship between Sri Shanti Ashram and Sivananda Ashram (The Divine Life Society) established by Param Pujya Sri Swami Sivanandaji Maharaj at Rishikesh, all along. About Swami Sivanandaji Maharaj, Param Pujya Swami Omkarji Maharaj writes: "Swamiji and I have never been two, but one, in our aspirations, for nearly 40 years. How we loved each other! How Swamiji loved me cannot be expressed or described in these cold and finite words!......" Sri Swami Sivanandaji Maharaj had visited the Shanti Ashram, Thotapalli Hills, in 1933 and stayed for some days which was to the great joy and benefit to all the Ashramites and the people around. Similarly, Param Pujya Sri Swami Omakraji Maharaj had visited

consciouness. These are pieces of valuable treasure and are of immense benefit to all spiritual seekers. This also shows what values Mataji has kept high before her as the Goal and Objective and how she has been leading her life all through. If one obseves carefully, all these noble qualities are glaringly reflected in the day-to-day life of Mataji and they indicate that Mataji herself is a Saint of a very high order. It is thus the Grace of God and the great good fortune of all the devotees to have Param Pujya Jnaneswari Mataji as the Head of the Mission, following in the footsteps of H.H. Sri Swami Omkarji Maharaj and carrying forward the grand noble work of God.

Celebrating the Platinum Jubilee Birthday of Param Pujya Mataji is a very lofty and auspicious occasion and is an indication of the Grace of God. This is a blessed opportunity for all the devotees to pay their homage and reverence to Mataji and express their blessed good fortune of having her to lead the Mission and of keeping her as the ideal example to emulate.

On this auspicious occasion, I convey my hearty felicitations to Param Pujya Mataji for having completed the precious 75 years of her life in a noble and sublime way of dedication to the Guru and to the Grand Work of God. My very best wishes for a very happy Platinum Jubilee Birthday of Mataji. May the Blessings of the Almighty Lord and Param Pujya Sri Omkarji Maharaj be ever upon Most Revered Jnaneswari Mataji and grant her excellent health, long life, and also fruitful life of spiritual fulfilment. May she live for many many years steering the noble Mission of her Worshipful Guru in the form of The Mission of Peace, in a very grand and dynamic manner, inspiring countless devotees and followers. I also express my very best wishes to all the devotees of Sri Shanti Ashram and The Mission of Peace upon this joys occasion and may they all have abundant blessings of God and H.H. Sri Swami Omkarji Maharaj, enjoying peace, prosperity, participation in the noble work of the Mission and achieving rapid progress in the Spiritual Path and all Blessedness.

Peace be unto all

*Om Om Om*

The world is our home.
All people in it are our sisters and brothers,
to help them and serve them is our religion.

— *Swami Omkar*

# Platinum Jubilee

## The Divine Life Society

Sivanandanagar, Rishikesh

– **Swami Padmanabhananda**

We celebrate our birthdays. Similarly, we celebrate the holy birthday of God, like Sri Rama and Sri Krishna. Sri Valmiki in the Ramayana says:

यदन्नः पुरुषो भवति त दन्ना स्तस्य देवताः ॥ ***V.R. II 103-30***

What we do to ourselves, we do to Gods also. Saints are not different from the Lord. Worship of Saints, devotees and mahatmas is verily worship of the Supreme Lord.

Bhagavan Sri Krishna exhorts in the Srimad Bhagavatam that Saints are moving temples.

न ह्यम्मयानि तीर्थानि न देवा मृच्छिलामयाः ।
ते पुनन्त्युरुकालेन दर्शनादेव साधवः ॥ ***(Sri Bhagavatam X 48-31)***

After prolonged worship, the holy rivers and the deities purify seekers who worship them. But saints, who are most holy and pious, purify seekers by their very presence.

Blessed are those who are participating in the Platinum Jubilee Birthday function of Pujya Sri Jnaneswari Mataji.

May the Supreme Lord Bless Jnaneswari Mataji with good health and long life so that she can continue to guide all sincere seekers.

*Om Peace! Om Peace!! Om Peace!!!*

God is the embodiment of truth charity and love

The time serpant is always waiting
to catch the people of selfishness and lethargy

*— Swami Omkar*

# Message

**Yogada Satsanga Society of India**
**Yogada Satsang Sakha Math**
Ranchi, Jharkhand

– ***Swami Smarananda Giri***
Joint General Secretary

Dear Divine Atmans,

How delighted we are in God and Gurudeva that you are celebrating the 75th birthday of Pujya Jnaneswari Mataji.

Sri Mataji has been a beacon light for the followers of H.H. Swami Omkar garu. She has worked tirelessly over the years to take this 'Mission of Peace' towards fulfillment in the Divine. Her pious life and the spirit of selflessness have uplifted all who have had the blessing to know her.

We pray to the Lord for her health and long life and that the Lord give her the strength to ever more perfectly play the divinely ordained role for which she has come on earth.

Sri Sri Paramahansa Yoganandaji has said, "O creator of all! In the garden of Thy dreams let me be a radiant flower. Or may I be a tiny star, held on the timeless thread of Thy love as a twinkling bead in the vast necklace of Thy heavens. Or give me the highest honour: the humblest place within Thy heart. There I would behold the creation of the noblest vision of life."

We wish you all the best in the publication of your Souvenir celebrating the 75th birthday of Pujya Jnaneswari Mataji. Each of us looks forward in joyous anticipation to be a part of the celebrations in spirit.

Ever in divine friendship

Broad is the way that leads to Hell,
narrow is the way that leads to Heaven.

— *Swami Omkar*


వాత్సల్యమూర్తి మాతాజీ


స్థితప్రజ్ఞ - మాతాజీ


స్వామీజీ జన్మదిన వేడుకల్లో స్వాములకు వస్త్రములను సమర్పిస్తున్న మాతాజీ


ఆశ్రమంలో జరుగుచున్న అన్నదాన దృశ్యం

# Happy Birthday from Canada!




***Joni, the dancing girl,***
***Squamish Valley***

Beloved and Respected Mataji,

On this auspicious day, 75 years ago , was born a precious jewel, a noble soul on planet earth, who was a source of endless joy to her parents.

Since then, Mataji, so many have benefited from your selfless, dedicated service.

You are an embodiment of simplicity and humility.

We consider ourselves so fortunate that you celebrated your $74^{th}$ birthday with us in Vancouver. We will always cherish the memories close to our hearts. The meeting between yourself and Sadhu Vaswaniji at our temple was a touching, divine experience to the entire congregation of Shree Mahalakshmi temple.

On this very special day, we offer our collective prayers to the Divine Mother to bless you with long life, filled with health and wealth so that humanity may benefit and learn from your example.

With respects and pranams at Thy Holy Feet

***Prameya Chaitanya and family***
***Shree Mahalakshmi Temple, Vancouver***

"Some people have special blessings and you, Mataji, are one of them. ...a wonderful inspiration to all those whose lives you touch, mine included. So I thank you for that. How often I think of you! I pray that our dear Lord continues to bless you with his Love and Peace and much good health. May you have a wonderful birthday!"

***Auntie Ines from Sudbury***

What can I say about this lady? Even though I had expected a fragile person recovering from an accident, she amazed me with her strength and good nature.

Whereas I was exhausted, she continued to walk the fields around the Fort at Niagara Falls - up hill and down without a murmur. She absorbed the scenery, the Falls, everything! And as her notes of the journey showed, she loved every minute of her adventure. I enjoyed it through her eyes.

I will never forget sitting on the steps of a shop in Niagara-on-the-Lake and watching her truly enjoy an ice cream cone.

Happy Birthday, Mataji! We enjoyed you immensely, and enjoyed reading about Canada as seen through your eyes!

***Aunt Nemi - Sudbury***

*Sri Mataji,*

Best Wishes to you, Mataji, on your 75th Birthday. May good health, peace, and joy be with you for many, many more years! Om! Om! Om!

You are like a ray of light in a dark room. We have been blessed meeting you and having you honour us with a visit to our home. Yes, a very special gift!

***Franca and Curt Ribatto***

I met Mataji in India and in Canada. My memories of her are as a person of humility, compassion, simplicity, love, and acceptance of anything thrown her way - all qualities of a great person! My pranams to you, Mataji, on your 75th birthday!

***Asha Hira***

Mataji, I am so happy that you had a chance to visit Canada, and also that we got to meet you while you were in Vancouver. I'm still enjoying the pickles that you made, which Eloise gave to me after you left because she knew how much I loved them. Have a very happy 75th birthday celebration and a wonderful year!

***Lara Smith***

After hearing about Mataji from Eloise Divya Prakasha for some time, we first met Mataji outside the Queen Elizabeth Theatre in Vancouver as we were waiting to enter to hear *pravachan* from Dadi Janki, the current head of the Brahma Kumaris. It was my honour and pleasure to sit beside Mataji and Divya Prakasha during the programme that evening. A few days later at the Shri Mahalakshmi Temple, I witnessed the meeting of Mataji with her long time friend Dada J.P. Vaswani. Since her visit to Vancouver was relatively brief, I was very happy to have had the opportunity to meet Mataji.

"It was truly memorable meeting you in Vancouver. Happy 75th birthday! Looking forward to your next visit."

***Dr. Derryck Smith***

**Namaste and a very Happy Birthday to dear Mataji!**

Thank you for filling the planet with your beautiful light and sweetness. I hope that Divine Grace continues to illuminate and inspire your heart, mind and soul and to keep your body in good health for many years to come. Best wishes for abounding blessings of love and joy and comfortable air travel on this plane! I was so blessed to assist you when you were boarding the Air Canada flight for your departure from Canada.

***love***
***Ginnie, Vancouver***

**Happy 75th Birthday, Mataji!**

Fondest memories of our short meeting on Mayne Island when you came to bless my new, pink home. There is now a feeling of calmness, and I thank you.

***Om sarvesham svastir bhavatu,***
***Sarvesham shantir bhavatu,***
***Sarvesham Purnam bhavatu,***
***Sarvesham Mangalam bhavatu.***

*Om shanti, shanti, shanti.*

***Janet***

## Message

"SWATI"

***The Largest Circulated Telugu Weekly And Monthly***

I am delighted to hear that you are celebrating the 75th Birthday of Poojya Jnaneswari Mataji, Spiritual Head of Sri Shanti Ashram.

In this context, all the members of my family and I wish to extend our warm regards and wish this great event a grand success.

With Warm Regards,
**Vemuri Balaram**

# How Can I Express?

**– *Eloise Divya Prakasha***

*How can I express in these finite words the concept of someone as ethereal as our Beloved Mataji...someone who is pure love, pure compassion, and pure trust.*

*For weeks I have not known how to approach this, how to consolidate all the events, how to express in words all the feelings, how to communicate something about someone who is so very remarkable!*

*But in honour of our Beloved Jnaneswari Mataji, I will try.*

Today is *Guru Purnima* of the year 2005 - the year in which our beloved mother, friend, child and sister will celebrate her 75th birthday on this planet, earth. And with the energy of this sacred full moon, *Guru Purnima*, I will begin.

I think of Mataji sitting under the full moon after evening satsang...sitting under the arbor of sweet smelling white flowers in front of Nirvana Mandir and at the Holy Feet of Lord Vinayaka. And there above her is the full moon shining through, warming her heart, and in turn, warming our hearts. It is clear beyond doubt that Mataji lives in such an enlightened form.

On *Guru Purnima*, we celebrate the full moon of the *Guru*, a person who brings another into contact with God, or with the true Self. We would agree that while sitting in the comfort of Mataji's 'Light Circle', we are connected with God. While hearing Mataji sing a *bhajan*, we are, indeed, connected to God. When Mataji sits quietly and calmly in silence in the midst of turmoil, we know that she is connecting to a higher being, and therefore, being in her 'Light Circle', so too, are we connected. When she wakes in the morning and we hear her first sounds of Om, we connect to our own Divine Self. Yes, Jnaneswari Mataji is a connection to the Divine!

Her greatest teachings are through example. Seldom does she lecture through her voice, but always does she teach through her being, her presence. When she lives in equanimity, when she shows kindness to all, when she gives to others according to their needs, when she shows love - at times even through her tears, when she shares in the load wherever she is, when she never expects to be cared for, when she has dissolved any personal wishes so they appear as none, when she offers her daily prayers for the well-being of others, when she remains non-assuming and humble in all circumstances, Mataji shows the qualities of one who lives in the Divine, who is Divine Presence.

